R No 1170

Local Records

Restored in 1945-46 from a Mackenzie Ms
No 15. 4. 33 by Sri V. Venkataramanayya
Telugu Pandit.

శిద్ధవటం తాలూకు అహాషాంపాయి కట్టులో వుండే గ్రామముల యొక్క కైఫియ్యతులు.

శిద్ధవట్టం తాల్లూకా ప్రభువుల వీడు అనే గ్రామం కైఫియ్యతులో ౧౪ సైదులో వికారిసంవత్సరంలో శుభకృతు సంవత్సరం వరకు బహాదరు అమలు వికారిసంవత్సరంలోనే బహాదరు కలాపనలు వల్ల సన్నదు వగయిరా దస్తావేజులు కాలిపోయినది శుభకృతు సం॥ లో శ్రీముఖసంవత్సరం వరకు సులతాను అమలు జరిగినది

తిరువెంగళాపురం కైఫియ్యతులో కడపనవాబులు అబ్దుల్ నబీఖాను సన ౧౧ ౧౧ వారు కొంతజాగీర్దారు జప్తిచేసి జీవాలు యిచ్చినట్టు

యితారాజుపల్లె కైఫియతులో ౧౩ సైదులో

వికారి సం॥లో బహాదరు టిప్పుసుల్తాను కవాం మీసలలోనున్న సింగరి అగ్రహారం నడుస్తూ వుండెను

వీరపల్లి కోనసముద్రం యాగ్రామాదులకైఫియతులు జాంగీరు యిచ్చిన వివరములు

వంటిమిట్ట. యీగ్రామములో శ్రీరాముల విగ్రహాలు బతరా బవాజీకి అగుబడి ఆ స్థళం ప్రసిద్ధపరిచినది.

మంగమ్మపేటకైఫియతులో ౧౭ పైడులో వికారి సం॥లో శుభకృతు సం॥ వరకు బహాదరు యేలినాడు. సాధారణ సం॥ టిప్పుసుల్తాను దౌలతు చేసినాడు.

2 పెన్నపేరూరుయిలాకే శిద్ధవటం ౧౯ పైడులో వికారి సంవత్సరం వరకు అతీఖాం యేలుబడిలో జరిగినది. అంతటు బహాదరు శీమ ఆక్రమించుకున్నది యు సాధారణ సంవత్సరం వరకు బహాదరు టిప్పుసుల్తాను యేలుబడి..

నూర్జలూరు కైఫియతులో ౫ పైడులో వికారి సంవత్సరం వరకు హాతీంఖాను యేలుబడి. తరువాత బహాదరు టిప్పుసుల్తాను —

నేమళ్లదిన్నె గ్రామం కైఫియతులో ౧౯ పైడులో శార్వరి సంవత్సరం మొదలుకొని సాధారణ సంవత్సరం వరకు బహాదరు టిప్పుసుల్తాను యేలినారు.

కొత్తూరు గ్రామ కైఫియతు - ౧౬ — సైదులు వికారి
సంవత్సరం వరకు హాకీం ఖాన్ ఏలినాడు. అనంతరం బహాదరు శేకు
కట్టుకున్నతర్వాత బహాదరు తట్టునుంచి వచ్చిన పట్నం జూగన్న వ్యవహా
రం చేసినది. శార్వరి ప్లవ సం॥ వరకు - శుభకృతు సంవత్సరంలో టి
ప్పు సుల్తాను తట్టునుంచి యిలమాం బేగ వ్యవహారం చేసినాడు.

శిద్ధవటం తాలూకు ఫ్రంటు గ్రామములు

౧ కైఫియతు మోజే వంటిమిట్ట తాలూకు కే శిద్ధవటం
౧ కైఫియతు మ॥ మంగంపేట
౧ కైఫియతు మ॥ గంగపేరూరు
౧ కైఫియతు మ॥ పెన్నపేరూరు

వైషియమత ప్రభువుల విడు.

శ్రీ మేరోర్దక్షిణాదిగ్భాగే అభినవ జంబూద్వీపము న దక్షిణావారాశి సామీప్యమున కర్ణాటదేశమందలి శ్రీశైలమహాక్షేత్రమంధు దక్షిణాపైపు ద్వారంబైన శిద్ధవటక్షేత్రమునకు వయూడు ఆమడ వుత్తరం యీశాన్య విదిశగాన సగిలి యేటికి తీర తూర్పుభాగమందు ప్రభువు విడు అనే గ్రామము కలదు. పూర్వమందు జనమేజయుని వల్ల ప్రతిష్ఠితంబైన నదీతీరమందు శ్రీ చన్నకేశవ దేవాలయము కలదు.

యీప్రకారం కొన్ని దినములు జరిగిన తరాత్ తబూళ్ళరాయలు వారు దివ్యమహాక్షేత్రములు సేవించేకొర్కై శిద్ధవటం మహాక్షేత్రమునకు చతురంగబలసమేతుండై వచ్చి అకడనుంచి యీప్రదేశమందలి సంచరిస్తూ పూర్వం వున్న జనమేజయుని వల్ల ప్రతిష్ఠితంబైన చన్నకేశవస్వామియొక్క దేవాలయము చూచి ఆ దేవాలయము శిథిలపడి వుండగా జీర్ణోద్ధారం చేయించి ఆ దేవాలయమునకు తూర్పున జంబుకేశవస్వామియిందుకు దక్షిణం గోపాలస్వామి మరిన్ని ఆ దేవాలయమునకు వుత్తరం వీరభద్ర దేవాలయము యిందుకు పడమర మల్లేశ్వర దేవాలయము యీప్రకారం కొన్ని దేవాలయములున్ను ప్రతిష్ఠ చేయించి అందుకునైవేద్య దీపారాధన

వుత్సవాలు మొదలైనవాటికి గ్రామము సర్వమాన్యంగా నిర్ణయించి యీ ప్రభులవిడు అనే గ్రామం బ్రాహ్మలుకు సర్వమాన్యం అగ్రహారం ధారాదత్తము చేసెను

యీ గ్రామానుకు ప్రభువులవిడు అనే నామము కలగడానుకు కారణం యేమంటే ఒడ్డెరాజులు అనే వారు యీ స్థలంలో నగళ్ళు కట్టుకొని వుండిరి గనుక ప్రభువులవిడు అనే నామము జనులు వాడుకోబడ్డారు. యిందునుదాఖలా యీ గ్రామానుకు వుత్తరం ఒకపరువు దూరమున బద్వేలు తాలూకు పందివిడు అనే చేబిరాను గ్రామంలో పాడు శివాలయం వద్ద ఒక హళే కన్నడలో పాంత హళే కన్నడ శాసనములో బిరుదావళి మాత్రం వున్నది యీ శాసనానుకు దిగువ హళే కన్నడ శాసనము అక్షరాలు శిథిలమై నవాటి సంవత్సరాలు శిథిలమై అమావాస్య(ఘ) ణాన కాలమందు. స్వస్తిసమస్త ప్రశస్తసహితుండైన . యిక్కడ అక్షరాలు శిథిలమై దిగువవుండేది. నల్లసిద్ధిరాజు పృథివీరాజ్యము చేయుచుండగాను బ్రహ్మనాయకునిరాజ్యమునందు శ్రీ వాడ్డి ప్రభువులు . మిళ్లరెడ్డి పరు, విరిరెడ్డి యెల్లనారపరెడ్డి యిష్టగోష్టినుండి తమ తల్లిదండ్రాదులకు పుణ్యంగాను ప్రసిద్ధినాథదేవనకు సర్వమాన్యముగాను ౧౨ వీసాలు యిచ్చినారు

యీ నల్లసిద్ధిరాజు చోళరాజులవంశకుడు యిందునుదాఖలా యీ సిద్ధవటం తాలూకు లో కోటపాటికైఫియతు.

శాసనాలలో శకం ౧౦౫౧ అని దాఖలా వున్నది యీ వాడ్డిరాజులు యీ ప్రభువుల విడు అనే గ్రామములో వుండిరి గనుక గ్రామానుకు ప్రభువుల విడు అనే నామము కలిగెను. యీ వాడ్డిరాజులకు ప్రభు బ్రహ్మశ్రీ నాయకుడు ఆ వాడ్డిరాజు పేరు ప్రభువుల బ్రహ్మారెడ్డి

యీ ప్రభువుల విడు గ్రామములో వాకె తన్న దశాసనం శిథిలమై అందులో కొలుకుంట్ల (శ్రీ) మాధవేస్వామి శ్వేర దేవస్థానములకు పడుసుమ రెడ్డి కాని కామిరెడ్డి పుణ్యములుగా సమర్పించువారు అని వున్నది. శకసంఖ్య మాత్రం చిరుదా వళ్ళన్ని అక్షరాలు శిథిలమై వున్నది.

యీ వాడ్డిరాజుల దినములలో స్వామికి కంచు రథం చేయించి వుండెను. అని జనులు వాడుకుంటున్నారు.

ఆ కాలమందు యీ చుట్టు పట్ల చేర్పైన గ్రామముల వివరం

౧ ప్రభువుల విడుకి వుత్తరం ఒకే పరువు దూరమున బద్దవోలు తాలూకా పంది విడు గ్రామం

౧ యీ గ్రామానుకు వుత్తరం రెండు పరువులు బద్దవోలు తాలూకా కోడూరు.

౧ ప్రభువుల విడుకి ఆగ్నేయం అరపరువు బద్దవోలు తాలూకా తంగేడు పల్లె అక్కడ శాసనాలు అగపడలేదు. గాని దేవస్థానం వున్నది.

౧ ఇందుకు నైరుతి అరపరువు సదరి తాలూకా సగిలి వేటికి పడమర దిక్కున వంచ అక్కడ శాసనాలు అగపడలేదు.

౧ యిందుకు దక్షిణం ఒకపరువు దూరమున బద్దవోలు తాలూకు వసంపుల అనే గ్రామం

4 యిదిగాక యింకా కొన్ని గ్రామములు పలిచినవి వుండెను అప్పుడు యీ ప్రభుల విడు గ్రామం గొప్ప పట్టణంగా రాజులు వుంటూ వుండిరి పైన వ్రాసిన శాసనం గుడి ప్రక్కలో యీ రాజుల యొక్క ముఖ్య సామంతులు వుండేవారు. యీ బద్దిరాజుల యొక్క వంశీయుడు బద్దిరాజు ప్రభుత్వం చేస్తూవున్న తట్టు శ్రీమన్మహామండలేశ్వర కాకతీయ ప్రతాపరుద్ర దేవమహారాజు అనుమకొండ మండల ఓరుగంటి పట్టణామందును సుఖసంకథా వినోదంబున పృథివీ సామ్రాజ్యము చేయుచుండగా నా యీ బద్దిరాజుల తో యుద్ధం చేసి బద్దిరాజులను హతం చేసి ప్రతాపరుద్ర దేవమహారాజులు విజయలక్ష్మి పొందెను. యిందుకు దాఖలా యేమంటే సగిలి పాయికట్లు అట్లూరు అనే గ్రామములో శాసనం శకం (A D.1268) ౧౧౯౦ అనే విభవ సంవత్సర ఫాల్గుణ శు ౧౩ గురువారం నాడు స్వస్తి సమధిగత పంచమహాశబ్ద మహామండలేశ్వర విమలకీర్తి శ్వర అనుమకొండ పురవరాధీశ్వర మహేశ్వర మూరురాయ జగద్దళ ప్రతిపక్షరాయ వంశ నిర్మూల రాయస్థాపనాచార్య మేరు మండక దేశీయబలి మెత్తు గండక దన ప్రచండ బద్దిరాయ దిస్థాపన వైరి యునవర కీర్తి

యీ శాసనంలో బద్దిరాయ దిస్థాపన వైరి అని వ్రాసి వున్నది. గనుక ప్రతాపరుద్ర నిర్రాజ రితం లో యీ ప్రభువుల విడు

సర్వమాన్య(?) వల్ల ప్రెడ్డిరాయలు వాంతం అయినారు. ప్రతాపరుద్రుని రాజరికంలో యీ ప్రభువులవిడు సర్వమాన్య అగ్రహారం నడుస్తూ వుండెను. యీ బెడ్డెరాజుల దినాలలో యీ గ్రామానికి యీశాన్యం ఒక పరువు దూరమున ఒక చెరువు తవ్వించి అక్కడ వారి యేనుగలు కట్టుతూ వుండేవారు. అక్కడ దిన్నెలు వుండేది. అందుకు జనులు యేనుగలు కట్టేమ ర్రివాగుల దిన్నె అనివాడుకుంటున్నారు. ఆ చెట్లుకు యేనుగలు కట్టేవారు ఆ పాటి చేసినప్పు చెట్లు పడి పోయినది. యీవలవేసిన చెట్లు వున్నవి.

యీ చెరువుకు పశ్చిమం యునుగ వకుంటకు వుత్తరం పాలిమేరసందున శిథిలమై వుండే శిలాశాసనంలో సౌమ్య సంవత్సర కార్తీక శుద్ధ సోమవారం స్వస్తిశ్రీ విరు అరియ కన్నమ మహాదేవరాయ వొడయలు పృధివీ రాజ్యం సేయుచుండగాను యిక్కడ అక్షరాలు శిథిలమైవున్నవి. గనుక తెలియలేదు. వాలిశిన అరికన్నమ మహాదేవరాయ వొడయలు కొన్ని దినములు ప్రభుత్వం చేసినారు.

తరువాత కొన్ని దినములకు విజయనగరం శింహాసనాధీశ్వరుండైన వీరశ్రీ బుక్కరాయ మహారాయల కొమారుడు హరిహరరాయల కొమారుడు ప్రౌఢదేవరాయలున్ను బాల్యములో అగ్రహారంయు ధారాపూర్వకంగా నడిపించినారు.

తరువాత స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శక వరుషంబులు (A.D. 1537) ౧౪౫౯ అగునేటి హేవిళంబి సంవత్సర కార్తీక శుద్ధ

గురువారంనాడు శ్రీమద్రాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతా
ప అచ్యుతదేవమహారాయలు విజయనగరమందు వజ్ర సింహాస
6 నారూఢులై పృథివీ సకలసామ్రాజ్యము చేయుచుండగాను శ్రీమ
తు ప్రభువుల వీటి అసితాశేష విద్వత్ బ్రాహ్మజనులున్ను రెడ్లున్ను బా
కలవాండ్లున్ను మాన్యం యిచ్చినట్లుగా వ్రాసి వున్నది యీ అచ్యుతరాయ
లరాజరికంలోనున్న యీ ప్రభువులవిడు అగ్రహారము బ్రాహ్మ
లకు సర్వమాన్యంగా నడుస్తూ వుండెను. యీ ప్రకారం యీ గ్రామం
లో శాసనం వున్నది

తరువాత శాలివాహన శకవరుషంబులు. A D 1546 ౧౪౬౮ పరాభవ
సంవత్సరమందు శ్రీమద్రాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీ వీరప్రతా
ప శ్రీ సదాశివదేవమహారాయ త్తై యన్న వారి అనతిని అళియ రామ
రాజయ్యవారి ముద్దుల నందెల తిమ్మరాజుగారి నాయంకరముగ
చెల్లుతూ వుండగాను దేవస్థానాలకు బ్రాహ్మలకు సర్వమాన్యం అ
గ్రహారం నడుస్తూ వుండగా మంగలవాండ్ల పన్ను లేకుండా శాసనం వే
యించినారు

యీ నందెల తిమ్మరాజయ్యగారి దినములలోనున్న గ్రా
మం బ్రాహ్మలకు సర్వమాన్యం అగ్రహారం నడుస్తూ వుండెను

తరువాత మల్లెకొమార అనంతరాజుగారు యీ గ్రామాన్కి
ఆగ్నేయం రెండు పరువుల దూరమున భద్రిపల్లె అనే గ్రామం వుండగా
ఆ గ్రామానకు యీశాన్యం ఒక గొప్ప చెరువు కట్టించి ఆ భద్రిపల్లెలో

దేవస్థానం మొదలైనవి కల్పించి అక్కడ నిలిచి కసుబా స్థళం చేసియే
లుతూవుండెను గనుక ఆ బద్రిపల్లె అనే గ్రామానకు బద్దెవోలు అనే
నామము కలిగి యీ ప్రభువుల విడు యింకా యీ ప్రాంతములలో
7 వుండే గ్రామములు బద్దెవోలులో చెల్లుతూవుండెను అప్పుడు బ
ద్దెవోలు తాలూకు సిద్ధవటం తాలూకు ఉదయగిరి దుర్గంలో చెల్లి
తూవుండేది

యీ మల్లు అనంతరాజు గారు యీ ప్రభువుల విడు అ
గ్రహారం యధాప్రకారంగా నడిపించి యీ గ్రామానకు యీశాన్యం
బత్తటి నర్సపరువు దూరమున దప్పిలమ్మ కొండకు పశ్చిమం ప్రభు
వుల వీటి చెరువుకు వుత్తరం అక్కడ అరణ్యం నరికించి యీ ప్రభువుల
విలుపాలంలోనే పల్లె కల్పించి అందుకు కొండమరెడ్డి పల్లె అనే గ్రా నా
మము వుంచి ఆ పల్లె వెంకటాచార్యులు అనే ఆ బాచార్యులకు ౧౨ పండే
ను వరహాలూ శ్రోత్రియంగా యిచ్చెను

యిది గాక ప్రభువుల విడు గ్రామానకు నైరుతి భాగంబ
కపరువు దూరమున బుదవీడు అనే గ్రామం కల్పించి చక్రవర్తుల
నృసింహాచార్యులవారికి పదివరహాలు పండేను మోడి తెరేను
శ్రోత్రియం యిచ్చెను

యీ రెండు శ్రోత్రియ గ్రామాలున్ను ప్రభువుల వీటి
లో మజరాలుగా వుండెను అప్పుడు ప్రభువుల విడు అగ్రహారమున్ను
యధాప్రకారంగా నడిపిస్తూ వచ్చేది యీ గ్రామానికి తూర్పున అర

పరుష్షున వీరి అల్లుడు కొమాళ్ళు తిప్పరాజు తన పేరుపల్లె కట్టించె
ను అతని నాయంకరానుకు నడుస్తూ వుండెను.

తరువాత తిరువెంగళరాజుగారి ప్రభుత్వంలో నున్న
యధాప్రకారంగా నడిచెను

తరువాత దేశము తురకల దొరతనం అయి మిరజుమలా అ
నేతురక శిద్ధవటానుకు వచ్చి అక్కడ మట్లి తిరువెంగళరాజుగారి
వద్దకట్టుబడిన గడి పాలకారానుకు యీ మిరజుమలా అనేవాడు ఆ
8 పాలకారానుకు బత్తెరి కొమ్ములు యేర్పరచి అగ్రహారం జప్తి చేసి ఆ కోట
నాయకులు కున్న రాళ్ళపని చేసేవారికిన్ని ముతసదీలకున్న బాటాదా
ర్లకున్న యీ బద్దవోలు తాలూకాలలో పన్నెండు గ్రామాలు వింగడించి
శిద్ధవటం కిల్లావాండ్లకు యిచ్చిన వివరములు జాగీరు

౧ ప్రభువులవిడు కామాటీలును కోలు తిమ్మనాయనికి
యిచ్చిరి అప్పుడు యీ గ్రామంలో వుండే మజరాలు బద్దవోలు తాలూ
కాలో దాఖలు అయిన వివరం మజరాలు.

౧ తిప్పరాజుపల్లె ౧ కొండమకెరెపల్లె అగ్రహారం ౧ బుదవాడ
యీ మూడు మజరాలు బద్దవోలులో దాఖలు అయినది వెరెజే
ప్రభువులవిడు గ్రామం జాగీరు

౧ తిరువెంగళాపురం దశెపల్లె వెంకటుపతి సంజీవపంతులు
కొమ్మినరశింగరావు సబనిసు నరసింగరాయలుకు జాగీరు

౧ వెల్లత్తిరాజుపల్లె జంత్రీలువు బాజివెంకటుపతికి జాగీరు

౧ కాలువపల్లె బాబాకారీలు సంగతరాసు బుడిబాజి వెంకట
రాముడికి జాగీరు

౧ కోనసముద్రం ౧ గొడుగునూరు ౧ వుట్టపల్లె ౧ కొంగలవీడు
౧ యిమడాపురం ౧ కేశంపల్లె ౧ వీరపల్లె ౧ వెంకటుశెట్టిపల్లె ౧
యీయెనిమిది గ్రామాదులు కోటనాయకులు కోటనాయకుల
యిమ్మాంమ్మనాయడు చేతులపూజిన యిమ్మాం మనాయడు కోట
గిరివెంకటాద్రినాయడు ఆరెతిమ్మన్నము శిలవెంకటురామినాయ
నుడు వీరలు.

౯ ౧౯ యీ ప్రకారం వారు వారు యీ గ్రామాదులు జాగీరు అను
భవించుకొని సరకారువారి వాజుకుం ప్రకారం శిద్ధవటం కిల్లావోజ
రుగా సరకారు పనిలో వుండిరి

తరువాత అరకాటినవాబు చేదారు తట్టునుంచి రాజాకేసర
శింగు యితడి కొమారుడు ఫత్తేశింగు వీరు శిద్ధవటంకోట ఖిల్లాదారు
లై వచ్చి వారి అధికారంలో పైనవ్రాసిన ప్రకారం పండెండు గ్రామాదు
లు శిద్ధవటంకాలువు వారి వద్దను జాగీరుగా నడుస్తూ వుండేదిగను
క యీ పండెండు గ్రామాలు కోటగ్రామాలు అనిన్ని తురతమా
టులో అమాషాంనాయకులు నడిచేదిగనుక అమాషాం పాయి
కట్లు అనిన్ని తేఖలో వ్రాశేవారు

తరువాత కడపనవాబు అబ్దుల్ నబీఖాను యితని కొమారుడు అబ
దుల్ మహమ్మదుఖాను యితనికె బడె మియ్యాన్ అనిన్ని గద్దినవాబు

అనిన్ని పేరు యితని ప్రభుత్వంలోనున్న జాగీర్లు పైన వ్రాసిన ప్రకారంగా రివారికే నడుస్తూవుండెను యితని తమ్ముడు అబుదుల్ కహామీద ఖానయితనికే హామమ్మద్ మియ్యా అనిన్ని పేరు యితని ప్రభుత్వంలో పైన వ్రాసిన జాగీరు జప్తుచేసి వారి వారికి జీతం యిస్తూ వచ్చెను

తయి మెబ్బా మియ్యా కొన్ని దినములు ప్రభుత్వం చేసెను

తయి ముసుదశాను ప్రభుత్వం చేసిన తయి . . .

పెంబా మియ్యా కొన్ని దినములు చేసెను.

తయి ముసుద భానుని కొమారుడు హాలీం ఖానుడు చేసెను

విళంబి ఆఖరు వరకు

తయి బావాదరు టిప్పు సుల్తాను ప్రభుత్వం వికారి తాగాయితు సౌమ్య సంవ వరకు ౧౧ యేండ్లు

తయి మెకలాయి ప్రభుత్వం సాధారణ సంవ తాగాయితు శిద్ధార్థి సంవ వరకు యేండ్లు ౧౦

తయి కుంపిణీ వారి ప్రభుత్వం రౌద్రి సంవ తాగాయితు ప్రమోదూత సంవ వరకు ౧౧ యేండ్లు జారీగా నడుస్తూ వున్నది

యీ ప్రభువుల విదు అనే గొప్ప పట్టణం వుండగా నిమ్మారి యేండ్లుకు ముందు నిప్పు రాళ్ళవాన కురిసి జనులు నాశాన్ని పొందిరి అప్పుడు దేవునికి చేయించిన కంచు రధము గాలిమములో జంబుకేశవ దేవాలయానికి వుత్తరంగా కోనేరు వుండగా అందులో వేసి దేవుని కొణ్ణి పామూనున్న అందులో వేసి నారసింహ గాలిముంలో కరమల పాచడు.

అనేవాడు ౬౦ యేండ్లవాడు చెప్పినది యితని తండ్రి వుండగాను ఆకో నేరులో కంచురథం శిఖరమాత్రం అగపడుతూ వుండెను అనే చెప్పి నాడు యీకోనేరు త్రవ్వించడానకు నూరువరహాలు వడ్డివాండ్ల తుయిబ్బి త్రవ్వించిచూస్తే అందులో యేమివున్నదో అది పరిశో ధించవచ్చునను

యీగ్రామం నిప్పువరుషం కురిసిన తర్వా పాడుపడెను

యిప్పుడు ప్రభువులవీడు అనే గ్రామంలో అయిదు కాపువాండ్ల యిండ్లుమాత్రం వున్నవి. దేవాలయాలు పాడుబడి కొన్ని లింగాలు శైలులో విష్ణువిగ్రహాలు వీరభద్రుడు వినాయకులు ఆంజనేయులు దుర్గ గజలక్ష్మి భైరవుడు యీప్రకారం విగ్రహాలు చిన్నమ్మ చేలలో వున్నది యింకా కొన్ని రాళ్లపైన వీరుల ప్రతిమలు వున్నవి

11.AA యీప్రభువుల చుట్టూ వేచిన గ్రామములు బద్దవోలుతా లోను

౧ పందివివిడు చేబిరాను

౨ కోడూరు ఖసి

౩ తంగేడుపల్లెను గ్రామంగా వున్నది

౪ దిరుసవంచను గ్రామం

యివిను గ్రామాలుగా దేవాలయాలు పాడుపడి వున్నది. కోడూరు గ్రామంలో నున్న దిరుసవంచ గ్రామంలో నున్న దేవునికి స్వల్పంగా పూజలు నడుస్తూ వున్నది. కోడూరిలో శాసనాలు వుండును

గాని మేము ఆగ్రామం చూడలేదు. పందివిడు అనే షెబిరాకు గ్రామంలో శిద్ధిరాజు శాసనం అందులోనే బొడ్డిరాయులపేరు మాత్రం వుండెగాని శకసం॥ శిథిలమై వున్నది. కడమ తంగెడుపల్లె దిరుసవంచ యీరెండు గ్రామములల్లో శాసనాలు లేవు.

యీ ప్రభువుల వీటిలో చెల్లె మజరాలు

^ కసుబా ప్రభువుల విడు యిందుకు పాత ప్రభుల విడు అనే నామం

^ యిందుకు తూర్పు అరపరువు నూరుయేండ్లకుమును ప్రగంజి గుంటు శిద్ధారెడ్డి అనే పాకనాటి కాపు కట్టించెను. యిందుకు కొత్త ప్రభువుల విడు అని పేరు.

^ యిందుకు వాయువ్యం పరువు దూరమున సగివి యేటికి తూర్పున నేలటూరి శిద్ధ అనేకాపు మయూంఖాం అబ్దుల్ నబీఖాను దినములలో ఆ కాపు తనపేరులో శిద్ధగారిపల్లె కట్టించెను.

^ యిందుకు దక్షిణం కుంబర బన్న అనేవాడు తనపేరులో కుంబరవానిపల్లె హాముమియ్యా ప్రభుత్వంలో కట్టించెను.

12 ^ యిందుకు దక్షిణం లంగం దిన్నె గంగిరెడ్డి అనేకాపు తనపేరు గంగిరెడ్డిపల్లె మసుద ఖాసుని దినములలో కట్టించెను.

^ యిందుకు నైరుతి పరువు దూరమున సగెరి యేటికి పడమర వేమనటూల యాగెలుపుల జోగిరెడ్డి వీరు యిద్దరు అన్నదమ్ములు వారా ములు వుండగా వాటిని నరికించి హామ్ము మియ్యా దొరతనంలో తు

మ్శొలపల్లె అనే పేరుగలిగెను.

యిందుకు యీ శాసనం పాత ప్రభులవీడుకు ఉత్తరం సామీప్యంగా వెంకటాపురం శోత్రియం అగ్రహారం

యిందుకు సరకారు లెక్కల్లో పాత ప్రభువులవీడు కస్బా గంగిరెడ్డిగారిపల్లెలో దాఖలాం అయినది కొత్త ప్రభువులవీడు బస్తీ అయినదిగనుక యిదే కసుబా అంటున్నారు

యీపైన వ్రాసిన వెంకటాపురం శోత్రియం యొక్కపై యతుపూర్వం ప్రభువులవీడు అనే గ్రామం నడుస్తూ వుండే మధ్యే చెలపడివుండగా విజయనగర సింహాసనాధీశ్వరుండైన వీరప్రౌఢ దేవరాయలవారు మళ్లా గ్రామం జీర్ణోద్ధారం చేసి బ్రాహ్మణులకు సర్వమాన్యంగా వారి వంశీకుల వరకున్ను మళ్లు వారి ప్రభుత్వంలోనున్ను నడిచెను

13 తరువాత మురకల దారతనంలో యీప్రభువులవీడు అగ్రహారం జప్తీ అయివుండగాను మయానా అబ్దుల్ నబీ ఖానునిదినములలో గ్రామం జప్తీ అయినలగాయతు అగ్రహారికులలో లింగంభట్లు అనే బ్రాహ్మణుడు కాసుగో వో దేశపాండె వ్రసరిదేశముఖులకర్ణికర్లకు ఔకడప ఆరికాలువగైరా భాస్కరపంతు నాయబులవారి వద్దికి పోయి వీరి వృత్తాంతము తెలియపరచగా కాసుగో భాస్కరపంతులు అబ్దుల్ నబీఖానుసు చేకడపావారిలో నాయబు చెప్పి సదరహు పాత ప్రభువులవీటి పొలములో ప్రభువులవీటికి వుత్తరభాగమందు

రెండు ఆసామీలు అనే యిద్దరు బాలవ్యాల వివరము. వుంకా ౧ లింగం భట్లు పాలపర్తి హాస్యంభట్లు ౧ యీయిద్దరికి భూమి నిర్ణయం షోత్రియం భూమి వివరము.

కాదారంభము ఖు ౧౬౦ మడి ఖుం ౧ ౩౬ యిందుకు జోడిసరకారుకు షోత్రియము యిచ్చే నిర్ణయము పంచాలను అంటే అపరంజి వరహా ౧ ౬౧౫ పదిహేనురూకలు బాప్పునా వరహా ౧ ప్రకారం అష్టవంటి వరహాలు. ౬౦౬ ప్రకారం షోత్రియము నిర్ణయము చేసియిచ్చిరి గనుక ఆ బాలవ్యాలు సదరహు భూమిలో గ్రామం కట్టించి ఆ బాపరా పంతులవారి యింటిపేరు వెల్లూరు వెంకటేశ్వరుని పేర వెంకటాపురం అని అగ్రహారం పేరు పెట్టి బావులు త్రవ్వించి గుంటు కట్టించి షోత్రియం ప్రకారం అయివేజు చెల్లించి గ్రామం అనుభవిస్తూ వుండిరి

అబ్దుల్ నబీ ఖాను దొరతనం లాగాయతు యితని వంశీకుడైన హాకీం ఖాన్ ప్రభుత్వం విళంబి సంవత్సరం వరకు జారీ. అ
14 గ్రహారం యేకసా జారీ గా నడిచినది

దర అమలు బాహాదరు వికారిసంవత్సరం లాగాయతి (యితని వంశీకుడైన) శుభకృతునామ సంవత్సరం ~~[illegible]~~ వరకు సాబకు ప్రకారం ప్రతి సంవత్సరం పంచాలను ౬౦ ప్రకారం నడిచినది యీ వికారిసంవత్సరం లోనే బాహాదరు కలాపనం వల్ల కదంసన్నదులు వగైరా కావిపోయెను

౨౧౬౦ దరఅములు సులతాను శోభకృతు సంవత్సరం లాగాయతి సౌమ్యసంవత్సరం వరకు

౨౩౬౧౧౦ శోభకృతునామ సంవత్సరం యిమాం బేగ అములుదారుడు.గౌతమం వారి మాశీఘత్తున నడిపించినారు.

౬౭౫౦ క్రోధి సంవత్సరం హోతంనామా చేరీజు దరాయి యిస్తూవుండి జాస్తివేసినది అయిన ౯౦౬౦ జాస్తి ౨౦౬౦ ౘ వంకి చక్రాలు ౧౨౦

యీప్రకారం మొకరరు అయివుండగా అయివేజు సరకారు కురెడ్డికరణాలు మాశీఘత్తున వేతసాయిచ్చినారు.

యిస్తత చేలులా గాయతి సౌమ్యసంవత్సరం వరకు యేతసానడిచినది దరఅములు మొగలాయిలో సౌమ్యసంవత్సరంవరకుపంచాలను మోడి వరహాలు ౫౦౬౦ యీప్రకారం నడిచినది

తరువాత అసదల్లీఖాను విరోధికృతు సంవత్సరం లాగాయతి ఆనందసంవత్సరం వరకు సాబతు నడిచినది

సౌమ్యసంవత్సరం ౧కి మిట్టలు ౫౦ ప్రకారం మిట్ట ౧౫౧౬౩॥ ప్రకారం యిదిగాక ప్రమాదీచ సంవత్సరంలోన జరాబ్తా అనిజాంప్తీతీసుకున్నారటు సదరవారు అయివేజు యియ్యలేదు అనియినారు. దారుడు చెప్పుతున్నాడు.

15. యీ అగ్రహారీకులను పారంలో యెనిమి దిదినములు లోరెడ్డ్డ్లుకరణాలు పారాలోవుంచడే రూకలు యియ్యలేదు

అమానతు

---- దరఅములు మహామ్మదుశా హోలు తాలూకు అశ్వారోహరిం

వృగారు సాబసు ప్రకారం గారి మంవారి మూరేష్ణ పత్తిన సాబసు ప్రకారం
మిట్టులుకం౧౦ ప్రకారం నడిచినది

యుస్తుక చేలు నళసంవత్సరం వరకు

దరఅములు అనవెల్లి ఖాన్ పింగళసంవత్సరం తాగాయతు కా
ళయుక్తి సంవత్సరం వరకు సాబసు ప్రకారం నడిచినది

కాళయుక్తి సంవత్సరం వరకు జంగంరెడ్డి దివాను అనవెల్లి
ఖాన్ సవార్లకు తన ఖాం చేసి వుండగా గారు యమం దాచుకొని అగ్రహారీ
కుని యిల్లుసహా గా దాచినారు

దరఅములు చందూలాల శిద్ధార్థి సంవత్సరం మిట్టులుకం
ప్రకారం నడిచినది అగ్రహారీకుని మూరిపత్తురూకలు దర అములు
కుంపిణి రౌద్రి సంవత్సరం తాగాయతు

రౌద్రి సంవత్సరం సు దస్తా ప్రకారము ౧౦౪౯ రవాలతోలునవి
లు అణాలని జాస్తిగాక

౧౦౪౦ దుర్మతి సంవత్సరం ౧౦౪ దుందుభి సంవత్సరము

౧౦౧౯౨ రుధిరోద్గారి ౧౦౪౦ రక్తాక్షినామసంవత్సరము

క్రోధననామ సంవత్సరం తాగాయతు ప్రమోదూతనామ
సంవత్సరం వరకు తరంకట్టి అయిన తరం పేరకు సరకారుమదిల అ
ణాలు అగ్రహారీకులకు ఆరు అణాలు వంతున నడుచుస్తూ వున్నది

అగ్రహారీకులకు తగులుబడి

16 —ం గ్రామం కట్టించినందుకు
౧౪౦ బావులు రెండింటికి
తగులుబడిలు
యీ ప్రకారం ఖర్చు అయినది
యీ ప్రకారం వ్రాయించినవారు శైలె ఆత్రేయం
౧ వంకా గురుమూర్తి
౧ కరణం సుబ్బయ్య

17

కైఫియ్యతు తిరువెంగళాపురం

పూర్వమందు శ్రీమన్మహా మండలేశ్వర కృష్ణదేవరాయలుగారు విజయనగరమందు రత్నసింహాసనారూఢులై పృథివీ సామ్రాజ్యము చేయుచుండగాను యీ గ్రామానకు పూర్వోత్తరం తంగెడుపల్లె అనే గ్రామం పాలించినం వుండగా ఆ గ్రామమునకు కొన్ని మజరాలు వుండెను. అప్పుడు రాయలవారి వద్ద గొడుగు పెట్టే గొడుగు పాలుడు అనేవాడు అగ్రహారం సర్వమాన్యంగా బ్రాహ్మలకు ధారాదత్తము చేసెను గనుక అప్పుడు తిరువెంగళాపురం అనే నామము వహించెను. యిందుకు దాఖలా యీ గ్రామ వూరానకు తూర్పు మడి చెరువుకట్టు వద్దరా తిప్పైన గొడుగు

గుమోలు నిరూపము ప్రతిమంతోర్లి వున్నది

తరువాత్ల అనంతరాజు తిరువెంగళరాజుగారి ప్రభుత్వం లో బిల్లకల్లుకు అగ్రహారం నడుస్తూ వుండెను యీ తిరువెంగళాపురం ప్రబలమైన తరువాత ఆలతనగేడు పల్లెచే బిరాను ఆయెను

తరువాత యీ దేశము మ్లేచ్ఛాక్రాంతమైన తరువాత అగ్రహారం జప్తి ఆయెను   పూర్వం యీ గ్రామం బద్వేలు తాలూకాలో చెల్లుతూ వుండేది తరువాత ప్రభుత్వం సిద్ధవటం కిల్లాకు యిచ్చిరి గనుక ఆ కిల్లా వారు కిల్లాలో తేఖవాలసే ముతసదీలు దరోపల్లి వెంకలుపతి సంజీవపంతు కొమ్మరాజు నరశింగరావు సబనీసు నరసింగరావు వీరికి జాగీరుగా యిచ్చిరి తరువాత రాజా కేసరజంగు పత్తెసింగవారు సిద్ధవటం కోటకు కిల్లేదారులై వచ్చి వారి అధికారంలో జాగీరుము తసదీలకు నడుస్తూ వుండెను తరువాత కడప నవాబు అబుదల్లన
18 బీఖాను ని సంతతి అబుదుల్లవో మీంద ఖానుని ప్రభుత్వం ముతసదీలకు నడిచే జాగీరు జప్తిచేసి వారి జీతాలు యిస్తూ వచ్చెను

కడప అమలు వారి ప్రభుత్వులకై పీయతు దాఖలు

యీ తిరువెంగళాపురాన వుండే మజరాల వివరం

౧ కసుబా తిరువెంగళాపురం

౨ యీ గ్రామానికి పశ్చిమం పాపిరాప్నం అబుదల్లన బీఖానుని

ది .. లో బిజ ~~వేమవాల~~ వేముల అనే పరమటి సీమనుంచి పాపరె

డ్డి పాకనాటి కాపు తన పేరుతో పాపరెడ్డిపల్లె కట్టించెను అక్కడ అ రలమ్మ దేవాలయం.

౧ యిందుకు ఉత్తరం సామీప్యం పూర్వం ముట్లు అనంతరాజు గారి ప్రభుత్వాం వెల్లాలపాట్టి అనే గొల్లవాడు తన పేరుతో పాట్టిగారిపల్లె కట్టించెను.

౧ యిందుకు దక్షిణం సామీపం భానుని ప్రభుత్వాంలో బిజవేముల లింగారెడ్డి తన పేరుతో లింగారెడ్డిపల్లె కట్టించెను

౩

యీగ్రామం మడికి బద్దవారాలు చెరువు నీళ్లు వచ్చేది సుదామ రుమామాలు కలవు. అందువల్ల వరి పంట అవుతున్నది

యీప్రకారం గ్రామకరణం కసువరాజు సుబ్బయ.

యీగ్రామానుకు యీశాన్యం యతిరాజుపల్లె యొక్క క్షేత్ర యముతు దిగువ వాలెసి వున్నది

9 యతిరాజుపల్లె

కైఫియతు మౌజే యతిరాజుపల్లె

పూర్వమందు శ్రీమన్మహామండలేశ్వర ముట్లుకా మూర అనంతరాజు దేవచోళ మహారాజులుగారు యీగ్రామానుకు ఆగ్నేయముగా నమకందను బెతపరుపు దూరమున భద్రపల్లె అనే గ్రామం వుండ

గాయీరాజుగారుయీదేశంయేలుతూవుండి ఆగ్రామానకువచ్చి ఆగ్రా
మానకు పూర్వభాగమందు పెదిగొండ అనే పర్వతమందు ఆమడదూ
రమునుంచివచ్చే తోగిలయేరు అనేనామంగలిగిన యేరు ఒకటిరెండు
పరుగుల మీదనుంచివచ్చే ఆముదాలయేరు అనేనామంకలిగినటు
వంటి యేరు ఒకటిపరుగున్నరమీదనుంచివచ్చే సుంద్లవాగు అనేపేరు
గలిగినటువంటి వాగున్ను ఒకటియీ మూడు యేర్లు మద్దిమానుమ
డుగు దగ్గర కలిసి ఒకట్టై అకడికి పశ్చిమం మూడు పరుగులదూ
రమందు వుండే నగితేరు అనే నదిలో సంగమం అయ్యేదిచూచి యీప్ర
దేశమందు చెరువుకట్టిస్తే గొప్పచెరువు అయ్యేననియోచించి అక
డ చెరువు కట్టించిన శకసంవత్సరం

యీదివాను ఆకల్లురు దక్షిణం ప్రసన్న వెంకటేశ్వరస్వాము
దేవాలయముకట్టించి అనంతరాజపురం అనే గ్రామంకట్టించి తమ
తల్లియైన లక్ష్మమ్మ పేర అగ్రహారంకట్టించి బ్రాహ్మలకుసర్వాగ్ర
హారంగా ధారాగ్రహీతం చేసినిచ్చిరి అటుతరువాత దినదినప్ర
వర్ధమానమై రాజులుయేలుతూవుండిరి గనుకబద్దవారలు అనేపే
రుగలిగెను అటుతరువాతను ఆరాజుఅల్లుడు. భద్రిపల్లె ॥ కామా
క్షయమ ఆరాజు తిమ్మరాజు గండమరాజు అనేవారుయీముగ్గురు
వుండగా వారికి అమరంగా కొంతభూమి. అమరనాయంకరావకుయి
య్యగావారుమున్నూరు ఆచెరువుకట్టుకిందనే గండంరాజు అనేఆయన
20 తనపేర పల్లెకట్టించెను ఆపల్లెమందు గండంరాజుపల్లె అనేనామధేయంకలి

గెను ఆపల్లెను పశ్చిమం తిమ్మరాజు అనే రాజు తన పేర ఒకపల్లె కట్టించెను
గనుక ఆ పల్లెకు తిమ్మరాజుపల్లె అనే నామధేయం కలిగెను ఆపల్లెకు ప
శ్చిమం యతిరాజుపల్లె అనే రాజు తన పేర పల్లెకట్టించి కొన్నిదినము
లు మట్లవారి ప్రభుత్వం తిరువెంగళనాథరాజువారి కమామీసువ
రకు అమరనాయంకరానకు నడిచెను. తన పేర గ్రామం కట్టించినందున
యతిరాజుపల్లె అని నామధేయం కలిగెను యీయతిరాజు దగ్గరవుండే
చెరువుకాడు బాలనాయకుడు అనే వాడు యీ గ్రామానకు వుత్త
రం బద్దవోలు చెరువునకట్ట లగండి అల్లినవచ్చే వరువను తూంబుకట్టు
వేయించినందున బాలర్లతూంబు అనే పేరు కలిగెను యీ గ్రామానకు దక్షి
ణం తిప్పమీద యీ గ్రామం కట్టేటప్పుడు చేరిన గొల్లవాండ్లు వేల్పు
లవాండ్లు యెరగొర్లవాండ్లు యీ యిద్దరికి యిలువేల్పు అయిన
గంగాదేవమ్మ అనే దేవతను యీ తిప్పమీద కొంచం దేవాలయంగా
మిద్దెగట్టించి ప్రతిసంవత్సరం సేవ చేస్తూ వున్నారు గనుక ఆతిప్పపేరు
గంగాదేవమ్మతిప్ప అని వాడుకొనేవారు తరువాత కొన్నిదినము
లకు మ్లేచ్ఛాక్రాంతమై మీరజుమలా అనే మరకేదిఖాను వచ్చి
సిద్ధవటం చేరి పూర్వసిద్ధవటంలో సిద్ధేశ్వరుడనే దేవాలయానకు
మట్లతిరువెంగళనాథరాజువారివల్లను కట్టించబడిన ప్రాకారా
నకు కోటకొమ్ములు యేర్పరచి యీ బద్దవోలు సీమలో చెల్లెగ్రామా
దులలో పండెండు గ్రామములు తెంగడించి ఆకోటలో వున్న నాయ
కులకున్ను బాంజాకార్లకున్ను బజంత్రీవాండ్లకున్ను ము[illegible]కున్ను

కామాటీలకున్న) జాగీరుగా యిచ్చిన వివరము.

21 1 యనతారాజుపల్లె బజం (శ్రీ)వృబాజీ వెంకటపతికి వగైరాలకు

1 కాల్వపల్లె బాణాకారి సంగతరాసబు జీ బాజీ వెంకటాలముడు.

1 తిరుమెంగళాపురం దర్వోపల్లె వెంకటపతి సంజీవరావు కొమ్మి రాజు నరసింగరావు సబి నీసున నరసింగరాయుడికి వారికి జాగీరు.

ప్రభువుల వీడు కామాటీలు యిసుకోలుతివస్సాంనా యుడు కు ఇకి జాగీరు.

కోనసముద్రము గొడుగునూరు పట్టుయపల్లె కొంగలవీడు యిమడాపురం కేశవంపల్లె వీరపల్లె వెంకటసెట్టిపల్లె వగైరాయీ యెనిమిది గ్రామాలు కోటనాయకులకు యిమాంనాయకుడు చేతులు పూంచిన యిమాంనాయకుడు. కోటసి రివెంకటాద్రినాయకుడు ఆరెతివమ్మన వముస ది వెంకటరామినాయకుడు వీరలకు జాగీరునడిచినది.

12

జీవము లాగ్రామాదులు

యీ ప్రకారం వారు వారు యీ గ్రామాదులు అనుభవించుకొని సరకారువారి హుకుం ప్రకారం ఖిల్లాలు హోజరుగా వుండిరి తరువాత ఆరాటి సుబేదారు తట్టు నుంచి రాజా కేసరి సింగు పత్తే

సింగవారు శిద్ధవటం కోలును ఖిల్లాదారుడై వచ్చి వారి అధికారము
లో పైన వ్రాసిన ప్రకారం పండ్రెండు గాల మాదులు వారి వారికి జాగీరు
నడుస్తూ వుండెను అప్పుడు యీ పన్నెండు గాలి మాలు శిద్ధవటం కో
టుపని వాండ్లకు జాగీరుగా నడుస్తూ వుండేది. గనుక కోటుగాల మాలు
2 అన్నిన్ని కొన్ని గాల మాలు లు కోటు నాయకే ప్రవాండ్లను పాపా వాండ్ల
కు నడుస్తూ వుండె గనుక ఆ పాంపాయకట్లు అనిన్ని రెండు నామధేయాం
లు కలవు. తరువాత బారతనము గనుక యీ పన్నెండు గాల మాలు
తెకలకు పాయాంపాయకట్లు అనే అనివాలెసేవారు.

తరువాత కడప నవాబు అబ్దులనబీ ఖాను మయానా
వారి ప్రభుత్వములో యీ జాగీరు పైన వ్రాసిన ప్రకారం నడుస్తూ
వుండెను

తరువాత ఆయన కొమారుడు అబ్దుల్ మహమ్మదు
ఖాను యితనికే బడే మియ్యాన్ గద్దీనవాబు అనిన్ని పేరు యీతని
ప్రభుత్వములోనున్న జాగీరులు పైన వ్రాసిన ప్రకారం వారి వారికే
నడుస్తూ వుండెను

యీతని తమ్ముడు అబ్దుల్ ఖవాం మీరాంద ఖాన్ యి
తనికే హావ్యలీ మియ్యా అనిన్ని పేరు యితని ప్రభుత్వములో పైన వ్రా
సిన జాగీరులు జప్తి చేసెను.

తరువాత యీతని అన్న మోంబ మియ్యా ప్రభుత్వ
ములో యీ యలవరాజుపల్లె గ్రామం కరణం రూపరాజు శింగర

వృతన పేర అగ్రహారంబు వ్రాయలుకు పదివృత్తులు చేసి అవధానం
క్రిష్ణంభట్లు మొదలయినవారికి కాడారంభంచేసెను ఖ౧ మడి ఖం౧
మడికాలుచేసెను ౯౧౪ వృభయం పాలం ఖ౧ .. కిమెల్లప్రియం
యెనిమిది వరహాలు నిషురుష చేసి వారికి ధారాగ్రహీతంగా
యిచ్చి వుండిరి. గనుక వారికి నడుస్తూ వుండెను. ఆపల్లెకు సింగరి అగ్ర
హారం అనే పేరు గలిగెను.

తరువాతైన వెలసిన అబ్దుల్‌వహాబుదుఖాను కొమా
రుడు అబ్దుల్ మసీదుఖాం ప్రభుత్వంలోనున్న ఆ శింగరి అగ్ర
హారం జారీగా నడుస్తూ వుండెను

23 తరు యితని కొమారుడు అలీంఖాను ప్రభుత్వంలో
అత్తరు మొదలైన పరిమళద్రవ్యాదులు వీరికి యిచ్చేటటువంటి
అత్తరు జాంబరు సాహేబు అనేవారికి జాగీరుగా యియ్యగా యతని
రాజుపల్లె గలివం ఖరసంవత్సరం తాగాయతి దుర్ముఖి సంవత్స
రం వరకు ఆరు సంవత్సరములు జాహాగీరు నడిచి తరువాత జప్తి ఆ
యెను శింగరి అగ్రహారం యీకమామీసు ఆఖరు విళంబి సంవ
త్సరం వరకు నడిచెను

తరువాత బాహాదరు కమామీసు టిప్పుసుల్తాం
కమామీసులలోను సింగరి అగ్రహారం నడుస్తూ వుండెను. తరు
వాత మొగలాయి కమామీసు సాధారణ తాగాయతి పరిధావి
సంవత్సరం వరకు సింగరి అగ్రహారం నడిచెను. యీవల అగ్రహారం

మొన శనికరువు ప్రమాదీచ సంవత్సరంలో అగ్రహారానకుయ
జమానుడైన అప్పదాసం క్రిష్ణంభొట్లు కాలంచేసెగనుక కడమ
అగ్రహారీకులు కరువువని భావుతేక దేశాంతరం అన్నయాత్ర
పోయిరిగనుక ఆ యగ్రహారం సరకారులో జప్తి ఆయెను.
మవుజేయతాలాజుపల్లె ఆనందసంవత్సరము గాబనగాని
పల్లెలు అసదల్లీఖానుడు తదపను ప్రభుత్వం చేస్తూవుండ
గా అతనివద్దదివాను గిరీ చేస్తూవుండే కాటులసంట్లు
24 జంగంరెడ్డి దండగలు పట్టినందున గ్రామంపాడు అయివుండెను తరువా
కాళయుక్తి సంవత్సరంలో మవుంజేయతారాజుపల్లె బస్తీ ఆయెను.
రౌద్రి సంవత్సరం తాగాయత కుంఫిణీప్రభుత్వంలో జారీగాన
డుస్తూవున్నది

యీమవుతారాజుపల్లెలో చెల్లే మజరాలు వివరము

మవుంజే గ్రామానకు తూరుపు మోచే యిఖ్యా ప్రభుత్వంలో
బండారునాయుడు అనేరయితు తనయిల్లు కట్టుకొని వున్నాడుగను
క ఆ దుమ్మునాయనిగారి పల్లె అనే పేరుగలిగెను యీపల్లెమవుంజే
గ్రామంలోకి అంతర్భూతం అయినది మవుంజే గ్రామానకు దక్షి
ణంగా దేవవల్లితప్పు కొదను మొగలాయి కమామీసులో వి
రోధికృతునామసంవత్సరం బద్దవాలు తాలూకా సోమ త్రి॰ యంగాండ్ల
తిమ్మయపల్లెనుంచి రయితులు వచ్చిపల్లె కట్టిరి గనుక ఆపల్లెకు
కొత్తపల్లె అనే పేరువచ్చెను మవుంజే గ్రామానకు ఉత్తరం గ్రామాన

ము అంతర్ధ్యానంగా తగిలిపోయిన కట్లులో మాండుపూరు గ్రామంలో
చెల్లెమ జరా మియ్యన్నాయకుణిపల్లెనుంచి నంపిణీప్రభుత్వంలో
దుర్మతిసంవత్సరం దుంపల ఒబయ అనేరయితు తనయిల్లుకట్టు
కొనివున్నాడు గనుక ఆపల్లె పేరు దుంపలవాండ్లపల్లె అనిపేరుగలి
గినది మద్పూజే గ్రామం జన్మను తోలి యిండ్లలోకి నీళ్లు పారుతూ
వుండెగనుక యీగ్రామానకు నైరుతి మూలగా విభవసంవత్సర
వైశాఖమాసంలో పూరుతునగ కట్టినారు వెలుగోయ తిరాజు
పల్లెగ్రామానకు బుద్ధివోలు చెరువు నీళ్ల ఆసరావల్లను దాయదు
ముడి అవుతున్నది నుంటు నీళ్లతగ్గ ముగ్గలపాలుతూవున్నది

యీప్రకారం వాలయించుకది గ్రామకరణం కోవూంతు అ
వున్న ఒకేడు అంకెరాయణి అప్పయ ఒకేడు. రామపంరాజు గాలిశ
షు ఒకేడు

యీయతిరాజుపల్లె గ్రామానకు యీశాన్యం ఒక
పరువుదూరమున వేవికొండకు పశ్చిమం బుద్ధవోలు చెరువులోత
ట్టువుత్తరంగా మండెకాలువపల్లె అనే గ్రామం మొకటి కైఫియతు

పూర్వమందు శ్రీమన్మహామండలేశ్వర మ
హాకొమార అనంతరాజు దేవచోళమహారాజులుగారు యీగ్రా
మానకు దక్షిణం రెండు పరువుల దూరమున భద్రపల్లె అనే గ్రామా

నానువచ్చి ఆగ్రామానకు పూర్వ భాగమందు. వెలికొండ అనే పర్వత
మందు ఆమడ దూరమున వుత్పత్తి అయి వచ్చేటి తొగెలయేరు అ
నే నామం గలిగిన యేరు ఒకటి రెండు పరువులకు మీద వచ్చె ఆ
ములదాల యేరు అనే నామం కలిగిన యేరు ఒకటి పరువున్నర మీ
ద వచ్చె గుండ్లవాగు అనే నామం కలిగిన వాగు ఒకటి యీ మూడు యేరులు
న్ని మద్దిమానుమడుగు దగ్గర కలసి ఒకటి అయి అక్కడికి పశ్చి
మం మూడు పరుగుల దూరమున సగిలియేరు అనే నదిలో సంగమం అ
య్యేది చూచి యీ స్థలమందు చెరువు కట్టించితే గొప్ప చెరువు అ
య్యేనని అని యోచించి యీ చెరువుకు వచ్చే వరువ యేరులు యి
క్కడనుంచి వుత్పత్తి అయి వచ్చునో చూడవలెను అని చతురంగబ
లసమేతుడై ఆ పర్వతానకు పోయి ఆ ప్రాంతముల యేరులు వచ్చే
లక్షణం చూచి వస్తూ కాలువపల్లె గ్రామానకు వుత్తరం యీశాన్యం
విదిక్కున పూర్వం జనమేజయుని వల్ల ప్రతిష్ఠితం బైన చన్నకేశవస్వా
మి దేవాలయమున్ను చన్నకృష్ణాపురం అనే నామధేయం కలిగిన అగ్ర
హారమున్ను వుండగా చూచి యీ మహాస్థలమందు వసతిగా వున్నద
ని యీ రాజుగారు అక్కడ ఆ దివసం నిలిచి యీ పర్వతమందు వుండే
గోవిందమ్మ గుండాలనుంచి వుత్పత్తి అయిన ఆములదాల యేరు అనే నా
మధేయం కలిగిన యేరు వస్తూ వుండగా యీ యేటికి కత్తువ కట్టించి
కాలువలో మళ్లించి పల్లెకట్టిస్తే కొంత భూమి కాలువ ఆధారంగా
యేర్పడును. అని యోచించి ఆ రాయలమడుగునకు కత్తువ కె

ట్టించికాలువత వ్వించియీకత్తువను అరపరువు దూరమునదక్షి
ణంగాపల్లెకట్టించి రియీకాలువ ఆరంభం చోట పల్లెకట్టినందునకా
లువపల్లె అనేపేరు గలిగెను యీకాలువనుంచి నీళ్లునిలిచిపొలంపారే
కొరకు యీపల్లెను తూర్పుగా కుంటఒకటి వుత్తరంగా కుంటఒకటి
యీరెండు కుంటలు కట్టించి గ్రామం నిర్మాణం చేసిరి తరువాత యీగ్రా
మానకు ఆగ్నేయభాగమందు మంగినేని వెంకటు అనేరయితు యిల్లుక
ట్టుకొనివున్నందున ఆపల్లె మంగినేనివారిపల్లె అని అందురు ఆపల్లె
కు వుత్తరం మంగినేని వెంకటయిలవేల్పు అయిన పోతేరమ్మ అనే
దేవతకు కొంచంగా దేవాలయం కట్టించి ఆదేవతకు యెల్లప్పుడు
గావులు సేవలు చేస్తూవుందురు. తరువాత కొన్ని దినములకు దే
శం మ్లేచ్ఛాక్రాంతం కాగా మల్కంలాం అనే తురక ఢిల్లీనుంచి వచ్చి సిద్ధవ
టం చేరి పూర్వం సిద్ధవటంలో సిద్ధేశ్వరుని దేవాలయానకు మట్ల
తిరువెంగళనాథరాజు దేవచోళమహారాజు గారివల్లను కట్టించ
27 బడినప్రాకారానకు కోటకొమ్మలు యేర్పరచి బద్దెపోలుసీమలలో
చెల్లెగ్రామాదులలో పండెందు గ్రామములు తెంగడించి ఆకోట
లో వున్ననాయకులకున్ను బాజాదార్లకున్ను భజంత్రీవాండ్లకున్ను
ముసల్దీలకున్ను కామాటీలకున్ను జాగీరుగా యిచ్చిన వివరము
యతిరాజుపల్లె భజంత్రీవు బాజీ వెంకటులు పటిపెద్దగెరాలకు
తిరువెంగళాపురం ముసద్దీ తిరువీపల్లె వెంకటపతి సంజీవరావు
కామ్మారాజు నరసింగరావు సబినీసు నరసింగరాయుడి వారికి జాగీరు

౧ ప్రభువుల విడుయిను కోలు తిమ్మానాయనికి కుకాంమాటి జాగీరు
౨ కోనసముద్రం గొడుగు నూరుపల్లియపల్లె కొంగలవీడు యిము
తాపురం కేశంపల్లె వీరపల్లె వెంకటసెట్టిపల్లె వగ్గారం యెనిమిది గలమా
దులు కోలునాయనకు యీ యిమాంనాయకుడు చేతులు పూంచినయి
మాంనాయకుడు కోటగిరి వెంకటాద్రినాయకుడు అరతిమ్మన్నము
సిరివెంకటరామనాయకుడు వీరలకు జాగీరు నడిచినది.
౩ కాయువపల్లె బాణాకారి సంగతరాముబ్బుడు బాజీవెంక
టరమునికి

౨

జిల్లా యీ పన్నెండు గ్రామాదులు ప్రకారం వారు వారు అనుభవించుకొని సరకారు వారికి హుకుం ప్రకారం జిల్లాలో వహజరుగా వుండి

౮

తరువాత అరకాటు సుబేదారుని వల్లునుంచి రాజా కేసరిసింగ శిధవటంలో కోటకు ఖిల్లేదారుడు అయివచ్చి వారి అధికారంలో పైన వ్రాసిన ప్రకారము పండెండు గ్రామాదులు వారి వారికి జాగీరు నడుస్తూ వుండెను. అప్పుడు యీ పండెండు గ్రామాదులు షా ~~తివాటికి~~ శిధవటం కోటపనివాండ్లకు జాగీరుగా నడుస్తూ వుండెను. గనుక కోటగ్రామాదులు అనిన్ని కొన్ని గ్రామాదులు కోటనాయకులకు హోషామి వాండ్లకు నడుస్తూ వుండె గనుక హాషాం పాయకట్టు అనిన్ని రెండు నామధేయాలు కలవై. యిరకదార తనంగను కేయాపండె

పండెండుగారి మాదులు కర్పుకు మాయాంపాయకట్టు అని తెకలలో
వాలస్తున్నారు. (శ్రీ) మద్యజనాది షట్కర్మనిరతులయిన వేదమూ
ర్తులను గంజికుంట సర్వేశ్వర సోమయాజులుగారు రాజాకేసరసింగ
ఆ(శ్ర)మంబు వాలు దినములు చూపెట్టుకొని తమకు జీవనోపాయానకు
ఒక క్షేత్రియం వ్యవహారికం బాయవలెను అని శ్రీతపురబగారు రాజా
కేసరసింగగారు తనకు జాగీరునడిచే కొంటుగారి మాదుల తల్లువచ్చి
౨౪ నప్పుడు యీకాలువపక్కను వచ్చియీంగారి మానకు ఆగ్నేయభాగమం
మందు వుండే మంగినేనిపల్లె చుట్టూ వుండే అడివి కాదారంభం బీదువుండ
గా ఆశ్రీణం బహాయి వుండే బహామి స్థలం బస్తీ శాలివాహనశకవర్షంబు
లు అసనేటి ఖరనామ సం॥ వైశాఖ శు ౧౫ పుణ్యకాలమందు సహిర
ణ్యోదకదానధారాపూర్వకంగాను యీస్థలంలో కుంటకట్టుకొని భా
వులూ త్రవ్వించుకొని జీవనం చేసుకొమ్మని ఖండికె   తనిఖారుచ్చ
చేసియిచ్చిన వివరంబులు —

౧౨౬౦ ఖరనామ సం॥ పండిలను

౧౫౬౦ నందననామ సం॥ సంవత్సరం పండిలను

౨౦౬౦ జయనామ సంవత్సరం .. పండిలను

౨౫౬౦ విజయనామ సంవత్సరం . పండిలను

మన్మథనామ సం॥ తాంగాయతి పండిలను ౩౦౬౦ ము
పైవరహాలు పండిలను యెల్లప్పటికినడిచేటట్టుగా కరణం కోవూరు
అయ్యవారప్ప సాక్షిదానపత్రం వ్రాయించియిచ్చినయొకరు

మొహరుదస్తులతో వ్రాసి యిచ్చిరిగనుక ఆమంగినేనిపల్లె గ్రామాన కుఉత్తర భాగమందు అగ్రహారం కట్టుకొని అనుభవిస్తూవుండిరి. యీ అగ్రహారంలో గొల్లవాండ్లు శానామంది వున్నందున గొల్లపల్లె అనే పేరుగలిగెను.

మయాణా వారి ప్రభుత్వంలో అబ్దుల్‌నబీ ఖాను ని కమామీషు ఆదిచేసుక ఆఖరు అలీంఖాను ని ప్రభుత్వం విభవ సం॥ వరకు యేకసాం జారీగా నడిచినది

తరువాత బహాదూరు కమామీషు వికారి లా॥ ప్లవంగ నామ సం॥ వరకు జారీగా నడిచినది

టిప్పు సుల్తాను శుభకృతు సం॥ లాగాయతి సౌమ్యనామ సం॥ వరకు జారీగా నడిచినది.

మొగలాయీ ప్రభుత్వం సాధారణ సం॥ లాగాయతి సిద్ధార్థినామ సం॥ వరకు నడిచినది

తరువాత రౌద్రి నామ సం॥ లాగాయతి కుంపిణీ ప్రభుత్వంలో క్రోధన సం॥ వరకు ముక్తా ప్రకారం నడిచి యీవల అక్షయ సం॥ లాగాయతి తరం చేసి తరం అయిన రూకలలో అర్ధం సరకారును అర్ధం అగ్రహారీకులకు నిష్కర్ష చేసి ప్రమోదూత నామ సం॥ శాలివాహన శకవర్షంబులు ౧౭౩౨ వరకు నడుస్తూవున్నది.

పూర్వం వీరికి వున్న దానపత్రం మరహాటి యీగెలశెప్పు మారాయణి అమాంతరంలో పోయెను.

29 పూర్వమందు మౌజే గ్రామం మయాజా అబ్దుల్ నబీ ఖాను నివంశీకుడయిన వామ్నుమియ్యా కమామీసు నాయీం గ్రామంబాజా కారీలుతునడిచేది. సరకారువారు జప్తీచేసి వారికి జీతాలు యిస్తూ వుండిరి

మౌజే గ్రామానుకు మజరాల వివరము

౧ మంగినేనిపల్లె మౌజే గ్రామానకు ఆగ్నేయానసామీప్యమందు మంగినేని వెంకటప్పైన వాలిసిన ప్రకారం పూరు కట్టెగనుక మంగినేని పల్లె అనే పేరు . .

తరువాత మొగలాయి కమామీసు పరియధావిసంవత్సరంలూ కాటుకం బాతపాడు ఆయెను తిరిగి రాక్షససంవత్సరంలూ కొత్తగా బసి, ఆయెగనుక కొత్తపల్లె అనే పేరుగలిగెను.

౧ ఝుంసరాంభాయిపేటు మయాజా వారి ప్రముఖత్వం ఆలీంఖానుని కమామీసున ఝుంసరాంభాయి అనే తురక శిధవటం తాలూకు వ్యావహారం చేస్తూ వుండి తన పేర మౌజా గ్రామానుకు వుత్తరం పేటకట్టించెగనుక ఝుంసరాంభాయిపేటు అనే పేరుగలిగెను.

యితనికె హాలుదారుడనిన్ని పేరుగలదు.

యీ గ్రామానుకు తూర్పుసామీప్యమందు వెర్రిచిన్నయ అనే గొల్లవాడు యిల్లుకట్టుకవునిలిడు గనుక వెర్రిచిన్నయపల్లె అనే పేరు కలిగెను

యీ పల్లె యీపేటులూకి అడుసుకువ.

30 యీప్రకారం వ్రాయించినది. కరణం రామన్న.

~~31~~

31 యీప్రభువుల విటి గ్రామానికి దక్షిణం మూడుపరువుల దూరమున వీరవల్లి ౧ కోన సముద్రం వగైరా గ్రామముల కైఫీయతు.

మేరోర్దక్షిణ దిగ్భాగే అభినవ జంబూద్వీపమున దక్షిణవారాసిపాంథాపన్నమున కర్ణాట దేశమందలి శ్రీశైల మహాక్షేత్రమునకు దక్షిణపు ద్వారమైన సిద్ధవట మహాక్షేత్రమునకు మూడవ ఆమడ ఉత్తరభాగమందు లంకమల పరివేష్టితంబైన పర్వతములో చిన్న నామము కలిగిన దేవరకొండ యీ దేవరకొండకు తూర్పు రెండు పరువుల దూరమున బాకిరేవు అనే పర్వతంలో నుంచి నీళ్లు ఝురిపై దగ్గ దేవరకొండకు పైనుంచి నీళ్లు దారపడుతూవున్నది. ఆనీళ్లు పడిన స్థానమును దిగువ దేవర గుండం అనే నామము. యీ గుండానికి ఉత్తరభాగం పాండినట్లుగానే జాంబవంతుని వల్ల ప్రతిష్టితంబైన మల్లలంకేశ్వరుని గుడి కలవు. అక్కడ శాసనాలు లేవు గాని కొన్ని శాసనాలు అని వ్రాసినారు. యీ గుండములో దేవరకొండ నీళ్లు జరిసర్వదా ప్రవహించేది కలవు. యీ దేవాలయానకు నైరుతి అరపరువు దూరమున బగ్గమాను పాయలోనుంచి ఝురపై దగ్గ అందుకు బగ్గమానుమేయు అనే నామ

ము కలిగి ప్రవహిస్తూ వస్తూ వున్నది ఆ విభీషణ గండాన్నుంచి ప్రవహిస్తూ
తూర్పుగా వచ్చి ద్వాపర గండాన్నుంచి ప్రవహిస్తూ వచ్చేవాటిలో కలిసి
అక్కడనుంచి ప్రవహించి కాలువ పరువు దూరమున మద్దికొండు అనే స్త
లమునందు నీళ్ళు భూమిలో యింకి పోతున్నది వరుషాకాలంలో వంక
32 వుత్తరంగా పరువు సాగి కొన్ని అడివి మంకలున్న అందులో కలిసి
అక్కడినుంచి తూర్పువుత్తరంగా సాగి మళ్ళావుత్తరం తూర్పుగా సాగి
మత్సలంకయీగుండాలు నుంచి నాల్గు పరువులు వాయువ్యం వీరపల్లె
పాత చెరువులో వచ్చి అక్కడి కొత్త చెరువు నిండి ఆ చెరువు అలుగులో
నుంచి యీ వీరపల్లెకు తూర్పుగా పరువులు నుంచి వచ్చే వుప్పువా
గన్న వీరపల్లె గ్రామం వద్ద కలిసి తూర్పు సామాన్యంగా కొనసముద్రం
చెరువులో కలుస్తున్నది పైన వ్రాసిన గుండనుంచి వచ్చే వంకలో లంకమ
ల్లేశ్వర గుడికి 3 పరువులు వచ్చి అక్కడ బిలయ్రవంక అనే సామములో
వీరపల్లెకు దక్షిణంగా మల్లప్ప పేటకు దక్షిణంగా ప్రవహించి కొనసము
ద్రం చెర్వులో కలుస్తున్నది యీ వంకలలో వరుషాకాలంలో ప్రవహించే
దిగాని వేసంకాలంలో ప్రవహించేది లేదు వీరపల్లె కొత్త చెరువు కిందమ
డుగులో మాత్రం స్వల్పంగా నీళ్ళు నిలుస్తూ వున్నది.

యీ పైన వ్రాసిన మత్సలంకేశ్వరుని గుడికి పడమర లంకమ
లలో నేరెండు పరువుల దూరమున రాజుల చెర్వు అక్కడ వెలసి
వున్నది అక్కడ గ్రామం వుండేది అని యేరాజుల దినాలదాని తెలి
యలేదు అక్కడ గ్రామం వుండుగాను పైన వ్రాసిన దేవర గండా వీళ్ళు

వచ్చే బాకి రేవుల పర్వతం వద్ద ఆ గ్రామం బాకల వారిద్దరు బల్లులు వృద్ధి
వారు. అక్కడ బాకి బాన ఆ వైరాలలో వేసి చెప్పుచున్నది. యీ తైన
వెలసిన వెల్లమ రాజుల వెల్లి అనే పేరు. యీ వెల్లి చెర్వు వుండేస్థలం
చూపున్నారు. వాలూను పోతూరి సమ్మక్క కనుబా పోతూరు పొలిమేర ఆ
33 పోతూరి పోయినప్పుడు దానికై షిండ్యూలు తెలియవలెను గాని యీ గ్రామ
ప్రజలకు తెలిసేది లేదు

యీ మల్లలంకేశ్వర దేవాలయం ఒక అక్కడ దొరికిన్న
గుడి యీ మల్లెపుయొక్క డివీర పల్లె నవచ్చే మార్గంలో లక్కమల
చిన్న నామములు కలిగిన కొనలు బొల్లి వివరము

- దక్షిణం అది గాను యీ శాసనం వరకు పడమరను వుండేది.
- దేవరకొండ నీళ్లు వచ్చే ఝరి.
- యీ ఆగ్నేయం కొలపడి దేరాయి
- యీ తూర్పు పశువులరేవు
- యీ వుత్తరం దక్షిణం వారోష్టం టు అవు చుట్టూ గ్రామం లోపు దేవి వుంటూ వున్నది.
- యీ వుత్తరం బాక రేవు పెంటు పూర్వం బాకల వారిద్దరి దిక్కోస్తూ తమ
- యీ పడమట యుద్ధ జాలకొండ
- దావు పరగం డొంక వైరుతి విజ చే షు నికొండ వద్ద యీ విశేషుని గుండము. యీ పడమర బుగ్గ వాని యేరు పాయి

కరడ నీళ్ళ వృత్త్తాంత్తశం విఘ్నేశ్వరుని సందానుల వస్తున్నది

౧ విఘ్నేశ్వరుని సందానుల యీవృత్తరం మునివేదలశల

౧ యీవృత్తరం కోతులశల

౧ యీవృత్తరం మామిడిమానిశల

౧ యీవృత్తరం బవటిలూకశల

34 ౧ యీతూర్పుపంగావాని ఆవులుబడిన పేట

౧ యికేరడ తెట్లువున్నది యిందుకురాజులతెట్లు అని నామముకో
టురాళ్ళ అనిన్ని నామము రాళ్ళలూరి తెట్లువేసినారు.

౧ యీవృత్తరంగా పెందరపాయ అనివృబయుపార్శ్వమున పర్వతము
న్నకొండలకు పొయ్యేమార్గం పోతే రౌగులకుంటకు పోతున్నదిగాని బాటా
మార్గము కాదు కట్టెలుగట్టితెచ్చేవాండ్లు పొయ్యేమార్గము

౧ యీతూర్పు

౧ యీపంగావాడి ఆవులబడిన పేటకు దక్షిణం యులవలవారిశల

౧ యీతూర్పు పొలసానిశల

౧ యీతూర్పు కొత్రాళ్ళలూరిక

౧ యీతూర్పు లవు టింబోడు

౧ యీతూర్పు కోమట్లదిన్నె

దక్షిణం నుంచి యీశాన్యం వరకు వుండే కోనలు తూర్పున
వుండేది

౧ యీతూర్పు ఆగుపాయ లవణ్ణలు గొంది పావివేర

౧ యీవుత్తరం కోటురాళ్ళతోట

౧ యీపరములు బండిగానిశల

౧ యీవుత్తరం పేద అవ్వలతోక

౧ యీవుత్తరం తురకల జరి

౧ యీవుత్తరంపైన వాలసినరాజులతెట్టుగోడ

౧ యీతూర్పు (బ) హెచ్చుళ్ళకోన

35 ౧ యీవుత్తరం తమ్మళ్ళనరవా

౧ యీవుత్తరం చింతకనమ వీరపల్లెకు పొయ్యే మార్గం కొండపైన వున్నది

యీతెట్టునుంచి చక్కగా పెద్దమార్గం వీరపల్లెకు పోతున్నది యీ చింతకనమకు దక్షిణం గురుట్లభావులు 3 వున్నవి. యిది గాక చింతకనమ మార్గంలో భావులు రెండు యిందుకు తూర్పుభావి౧ యీగురుట్లభావికి తూర్పుభావి ౧ యిందుకు వుత్తరం వుల్లెపలభావి ౧

యీగురుట్లభావికి తూర్పు అరపరువు దూరమున గురుట్లు అనే గామం వుండెను. కొన్ని దినాలుకు పాడుపడెను గనుక అందు మజనులు గురుట్లపాడు అంటున్నారు అక్కడ జనకాంజనేయులు చిన్నపైన వున్నది

యీగురుట్లభావికి తూర్పు అరపరువుదూరమున పూర్వమందు కోమట్లపేట వుండగా కొన్ని దినాలుకు పాడుపడెను.

గనుక జనులు అందుకు కోమట్లదిన్నె అని వాడుచుంటున్నారు.

యిందుకు పూర్వం ఒక పరువు దూరమున లంకలూరు అనే గ్రామము వుండెను యిందుకు యీశాన్యం కోన సముద్రం చెరువులో జనమేజయుని వల్ల ప్రతిష్ఠితం అయిన దిగువ లంకమల్లేశ్వరుడు యీపైన వ్రాసిన లంకలూరు గ్రామము కొన్ని దినములు గ్రా
36 మం పాడుపడి అందుకు జనులు అపరిజ్ఞానంవల్లను రంగంపల్లి పాడు అని వాడుకుంటున్నారు అక్కడ ఒక పాడుబావి వద్ద ఒక వాళకన్నడ శాసనం వున్నది వాటిలో వుండే శాసనము సారాంశము.

శకవరుషంబులు ౧౧ వర అగునేటి అక్షయ సంవత్సర జ్యేష్ఠ శు ౧ ఆదివారాన స్వస్తి విజయనామాదిక మహావాళకాప్రశస్త సహితం శ్రీమన్మహామండలేశ్వర గండ పెండార మురారి నారాయణ బ్రహ్మరాక్షస జన దేవమహారాజులు పానుంగల్లు పల్లినాడు పురం గనాడు వేయువకవి ములికినాడు భూరజదిముఖ్యమైన సమస్త దేశములున్న పృథ్వీరాజ్యము చేసి ఎలు భూమండ శాసన ధానశ్రీ మన్మహా త్రు: ధాని సమస్త రస్ని మోగాదిపతి సంపన్న పెరుమాళ్ల దేవుండు జన్నయ దేవమహారాజు పంపాన ఆదిరాజు నగరు పుణ్యముగాను శ్రీ లంకదేవ లంకమల్లేశ్వర దేవరల అంగరంగ భోగ నైవేద్య - కాక్షిన హ ప్రత్యానరు - సదరు లంక దేవర - పురము ప్రత్యానమున్న పడయదు పొద్దు... - సా. మాన్యము పూర్వ మర్యాద మంగళం మహా శ్రీ శ్రీ శ్రీ

యిదిగాక పైన వ్రాసిన దిగువ మల్లేశ్వరుని దేవాలయానకు యీ
శాసనం వీరపల్లెవనం పులిరెండు గాల మాలపాటిమేర సందున వుండే శా
37 సనసారాంశము

స్వస్తిశ్రీ శ్రీమన్మహామండలేశ్వర మురరిగండ పెండా
రనాయక నారాయణ బ్రహ్మరాక్షస జన్నయదేవమహారాజులు
సుఖసంకథా వినోదంబుల రాజ్యము చేయ స్వస్తిశ్రీ శకవరు
A D 1270
షంబులు ౧౧౯౨ నేయ ప్రమోదూత సం॥ జ్యేష్ఠ బ సోమ
వారం నాడు దే ది

పుణ్యగా

తేయనందు లంకటూరు గాల మము లంకమతేశ్వరునికి నైవే
ద్య సంధ్యా దీపానకు ధారాపూర్వకముగాను ధారవోసి యిస్తిమి యిందు
కుయెవ్వరు చేటులదలంచినాను గంగకర్తను గోబాల వ్యాలును జంపిన
పాపాన బోవువారు

కొన్ని దినములు కొండలోవుండే మల్లు లంకేశ్వరునికిన్ని
దిగువ మల్లేశ్వరునికిన్ని దేవాలయం వద్ద పూజార్లు యిండ్లున్నవుండేది.
యీవీరపల్లె అనే గ్రామం నామము కలగడానకు కారణము
కల్యాణం పురి పట్టణాన్నుంచి వీరయ జంగయ అనే యిద్దరు అన్నదమ్ము
లు జంగాయిస్తులానకు వచ్చి దిగువ లంకమల్లేశ్వరుని సుడిఖిలమై
38 వుండగాను రాజులను మనివి చేసి ఆ దేవాలయము జీర్ణోద్ధారం

చేయించి యీదేవాలయంనకు యీశాన్య జగం అనేవాడు తనపేరు
లో జగంపల్లె అనిగ్రామం కట్టించెను

వీరయ అనేవాడు ఆజగంపల్లెను పరమటుసామాన్యంగా
తనపేరులో వీరపల్లె అనే గ్రామము కట్టించెను. యీగ్రామములు దే
వునికి నడుస్తూవుండెను. కొన్ని దినములు లంకటూరు అనే గ్రామంపా
డుబడెను గనుకయీ వీరపల్లె బస్తీ అవుతూవచ్చెను

మల్లె అనంతరాజుగారి ప్రభుత్వంలోనున్న దేవునికి గ్రామం
నడుస్తూవుండే మల్లెవారి దొరతనం పోయి దేశం తురకలది అయినప్పు
డు. పూర్వం యీ గ్రామం బద్దవోలు తాలూకులో వుండగా తురకలు
బద్దవోలు తాలూకాలో వుండే ౧౨ గ్రామాలు. శిద్ధవటంకోటు నాయ
కులకు యిచ్చినారు తర్వాత మయానావారి ప్రభుత్వంలో కొన్ని దినాలు
నడిచి తర్వాత సరకారు జప్తీ అయినది తదారభ్యం నుంచి జీప్రభుత్వం
శాలివాహన శకం ౧౭౩౨ ప్రమోదూత సంవత్సరము సరకారులోనే
నడుస్తూవున్నది

పూర్వం పైనకొండలో మత్సలంకేశ్వరునికిన్ని దిగువ
లంకమల్లేశ్వరునికిన్ని బద్దవోలు శిద్ధవటం రెండు తాలూకాలలో
వరుసా చలంనడుస్తూవుండేది మొగలాయి దినములలో కొంత
39 నడతలేదు కొంత నడుస్తూవుండెను.

నుంచి జీప్రభుత్వంపైనవుండే లంకమల్లేశ్వర నెలగకెంత
రాయిరెండురూకలు దిగువలంకమల్లేశ్వరునికియిరువైయెనిమిది

కంఠీరాయి రూకలు తసదీకు చేసియిచ్చినారు

యీవీరపల్లెలో వుండే వుజరాగ్రామానుకు ఆగ్నే
యంలో శాలివాహనశకం ౧౬౩౭ అనునేటి ఖరసవ్యమందు పాల్గూ
ను౨లు నారపరెడ్డి శిబూరెడ్డి మల్లేశ్వరుని పేర గుడికి పరమటీలు
మల్లప్పపేటు కట్టించెను

యీగ్రామానుకు చెరువులు ౨ కిపోత చెరువు శకసు ౧ కొత్తచె
రువు దురసు ౧

యీగ్రామానుకు లంకమలలో తియమై వుండే కొనలవివర
ము నైరుతీరేకలకుంటు పాడుపొలిమేరకొప్ప ఆదిగా సాలదక్షిణ
మ్మగు సందిపొలిమేరవాద్దు తమటుంబాడు యీమధ్య వుండేకొ
నెలు ౧ పొలిమేరకొప్పు ౧ ముంతకొన ౧ బూతకనమ ౧ తుంబళన
రవగ ౧ గురువ్లుభావి ౧ తమటుంబాడు

40 యీదును పశ్చిమం మంచలంక చుట్టూ వుండే పేరులుపైనవ్రాసి
వున్నట్టిమచ్చలంక యీవీరపల్లె పొలిమేరలోనే చేరినది

యీలంకమలలో వుండే విశేషవృక్షజాతులు

౧ యిండ్లుకట్టేవి

౧ వేపి ౧ చందనం ౧ బిల్లవి ౧ నకిరేనేవి ౧ యినుమద్ది ౧ వెదురు.
౨ తపసివి ౧ నారేటివి ౧ యలమవి ౧ తుగివి ౧ తెక్కు - చాలుగుప
తికివచ్చేవి. - -

, ఫలవృక్షాలు

, జీరవి, పాలవి, నేరేడి, మోవి, మామిడి, చింతవి, బారవి, యీతవి, వెలగ, రేగు, మారేడు, మేడివి, చికిరివి, పలవిందవి, వగాటివి, ఖ్రిసిరక, కరవేపాకు, అత్తి

, వైద్య అవ్రుషధాలు

, చిత్రమూలం, .. చుటు, నేలమల్లె, వరగవ్ర కారగోసు, కారముసగ, నల్లవ్రిట్టె, వ్రైతారెంటె, జీడి, బిల్లవి, కరకవి, తండ్రవిసాన్నెలవేపముగ్గ, దేవదారు, నల్లరుగు, గుంటగలగర, మారు, దాల్చ, విశబుద్ధి, యాంశ్వవిల, పెన్నేరుగడ్డ, అనుముడు, ఆచెపనికివచ్చేదిగాలి వింత.. చేలు.

బిల్లర

, .. చికిరేణి, తంగేడు, బందారు, దేవదారు, జాలవి, గుడంగివి, సగ్గలపవి, పొవికివి, దిరసనపవి, మద్దివి, పచ్చారవి, వేపవి

41 , యెగవి, చిందకివి, సొవరవి, మాండపవి, తడవి, ముష్టివి, జిట్టవేగివి, కొండమావివి, రావి, అశ్వ ద్ధం, జువ్వి, తపసివి, బట్టకడపవి, మర్రివి, ప్రులుసుమామిడి, ముదుగుడు, తుమ్మవి, చండ్రవి, నగరగంధవాసనంతే.. , యుఫయివిగాక బిల్లరవృక్షజాతులు వేలు

· మృగజాతులు

, వాస్రఘ్ర, చిరత, వెలుంగుడ్లు, పందులు, దుప్పులు, రేచులు

౧ గండంగాలు ౧ కోతులు ౧ జింకలు ౧ ఉడుములు ౧ ఏదులు ౧ తోడేళ్లు ౧ నక్కలు ౧ కణుతులు ౧ కొండగొర్రెలు ౧ పందుదుప్పి ౧ కారెనగండు.

ఇవిగాక సామాన్య మృగజాతులు కలవు.

పక్షిజాతులు

శుకపిక శారికా కోకిల మయూర బక గరుత్మంత గృధ్ర వాయస మొదలయిన సామాన్య పక్షిజాతులు కలవు.

ఈగ్రామంలో వుండే దేవస్థానం

౧ దిగువలంక మల్లేశ్వరుడు.

౧ కొండపైన మల్లలంక మల్లేశ్వరుడు.

౨ ఈ పర్వతంలో యానాదులు వుండి జనులు దాచేదిన్ని మనిషిని జీవముతో చంపేదిన్ని వారివుపద్రవములు కలవు.

ఇందులో దిగువమల్లేశ్వరునికి నిత్యనైవేద్యదీపారాధన కలవు.

కొండపైన వుండే మల్లలంక మల్లేశ్వరునికి సోమవారం సో
4% మవారం శివరాత్రి యిదిగాక మధ్య వచ్చిన వారు పూజ చేయించేదికలదు

ఈప్రకారం వ్రాయించిన వాడు గ్రామకరణం సుబ్బన్న

మౌజే కోన సముద్రము

యీగ్రామానకు తూర్పు సామీప్యంగా నక్కలగుంట
గొల్లపల్లె యీరెండుపల్లెలు వుండగా విజయనగర సింహాసనాధీశ్వరుడైన
శ్రీ వీర సదాశివ దేవ మహారాయలు పృథివీ సామ్రాజ్యము చేయుచుండ
గా శ్రీమన్మహామండలేశ్వర కోనమరాజుగారి నాయంకరానకు
యీరెండుపల్లెలు యిచ్చినంతట వారు యిక్కడ గ్రామానికి దక్షిణం
గొప్పచెరువు తవ్వించి గ్రామము కట్టించి తన పేరు కోనసముద్రం
అనే గ్రామనామమున్ను చెరువుకు అదే నామము కలిగెను. అప్పుడు
యీగ్రామము బద్దవోలు తాలూకాలో చెల్లుతూవుండెను. యీచెరు
వుకు తూర్పు అలుగు వంకకు దక్షిణం జరానూటు యనబడే మెండ్లనా
డు నారపరెడ్డి యల్లారెడ్డి తన పేరు యల్లుగారిపల్లె అని కట్టించెను.

4? పల్లెకు ఆగ్నేయం చెరం జోగిరెడ్డి అనేవాడు తన పేరు . . .
వారిపల్లె అని కట్టించెను దీనికి పశ్చిమం బద్దవోలు
తాలూకా బొమ్మలాటపల్లె అనే గ్రామంలో నఘుం ౙ . లోవ . .
జోగిరెడ్డి . . . లో చేరుతున్నది.

అంతమ జరాలు రెండు కసుబాలోనూ డామలుండు.
బొమ్మలాటుపల్లెకు వుత్తరం తుంటి శికస్తు దీనికి పశ్చిమం . . . క

స్తుతంటు ఖమ్మబాలలో గోపాలస్వామి దేవాలయం యెనభై యేండ్లనాడు మ చిరాజు నరసన్న కట్టించినది. వాలిశి కస్త్రయిలో పైచి చెరువులోట ట్టున వీరపల్లె పాలెంలో వుండే దిగువలోకమల్లేశ్వరుని దేవాలయము

ముప్పంజే కొంగలవీడు

యీగ్రామానికి తూర్పు సామీప్యంగాను. యేటికి పశ్చి
మంగా యీగ్రామం పాత చీనం అనివాడుతారు. కాని శాసనాలు దాఖ
లాలలో అగుపడతేదు యిందుకు తూర్పుకాలు పరువున గొడ్డుమూరు
అనేగ్రామం పాతచీనం అక్కడ పాడపడిన గోపాలస్వామి దేవాలయము
న్నతింగం పాణి పర్వతాలువున్నవి. ఆ గోపాలస్వామి గుడి దగ్గర శిథిల
44 ముయిన శిలాశాసనము. అందులో విద్యాన్నవారి జనులు సర్వమా
న్యములుగా మయిస్తిమి. అనివున్నది కాని శకసంవత్సరాలు రాజుపేరు తెలి
యతేదు. గ్రామస్తులు పూర్వం విజయనగర సింహాసనాధీశ్వరుండై
నవీర శ్రీకృష్ణదేవరాయలు పృథివీ సామ్రాజ్యము చేయుచుండగాను.
రాయలవారి వద్దవుండి . గొడ్డపోలడు యీగ్రామం బలవాళ్ళులు
దారాగ్రహితం చేసినారని చెప్పుతున్నారు. యీగ్రామానికి వుత్తరంగా
చెరువు దుస్తరం యీగ్రామానికి తూర్పు కొండ కింద నూరు సంవత్సరాలు
నాడు. కరణం . . నూరయ రచలం వుత్పత్తివాలిపల్లె అనేగ్రామం
కట్టించినాడు. ఆపల్లెకు దక్షిణం దురస్తుతంటుజకేటి

యీపల్లెకు తూర్పు హనుమంతుని కనమ కనమలో హనుమంత రాయని దేవాలయం వుదయగిరికి పొయ్యే మార్గము యీపల్లె సులుతానిదారతనం లోను మవ్వంజే నాం గలవీడులోను మజరా ఆయెను.

గ్రామానికి పశ్చిమం దురస్తు చెరువు ఒకటి.

యీ గొడ్డునూరికి దక్షిణాన సామాప్యముగాను పుట్టయపల్లె గ్రామము ఒకటి యీ గ్రామానికి వుత్తరం దురస్తు చెరువు. ఒకటి కట్టి వఖతి టియీ గ్రామం మళ్లీ రు వెంగళనాధరాజువారి దారతనంలో కట్టించినది.

45 గొడ్డునూరికి వుత్తరభాగమందు. కాలుపరుస. యిమ్మళాపురం గ్రామం పాడు అయి పోగాను యీతను దారతనంలో గ్రామకరణం దాను తన్నేవాడు మీరుసాయబు కొమారుడు. కామార్ఖానుని పేరిటుపేట కట్టించెను యిందుకు వుత్తరం బద్దవోలు తాలూకా చన్నంపల్లె చింతలచెరువుగు యీ గ్రామానకు దురస్తు చెరువు ఒకటి

యిందుకు వాయువ్యమూలకే సంపల్లె అనే గ్రామమువుట్ల కొమార అనంతరాజుగారి ప్రభుత్వం లోను గ్రామం కట్టించినది. యిందుకు ఆసరాం బద్దవోలు తాలూకా చన్నంపల్లె పొలిమేరలో దురస్తు ఆనకట్టు ఒకటి.

యీ కొంగలవీడు గ్రామానకు దక్షిణముల సామీప్యముగాను. కాలుపరువు దూరమున వెంకటుశెట్టిపల్లె అనే గ్రామము పూర్వముందు అదిలయ దేవమహారాయలు జన్నయ దేవమహారాయల శాసనం

శిథిలమై వున్నది గనుక శకసం॥ గ్రామం పేరు తెలియలేదు. మరికొన్ని
దినములు మళ్లు అనంతరాజుగారి ప్రభుత్వం లోను సాతెవాడు వెంకట
సెట్టి అనే అతడు యికటదయిం ద్లు కట్టుకొని వుండేవాడు గనుక ఆ గ్రామా
46 నికి వెంకటుసెట్టిపల్లె అని నామము కలిగెను. యీ గ్రామం యీ సాతెవాండ్ల
నుకట్టు సత్రగానదుసూ వుండేది. యితవి వంశీకులు అనుభవిస్తూ వుండి
రాజుల గ్రామం విడిచిపోయి వుండిరి. గనుక రెడ్లు గ్రామం చేరి వాళు రెడ్డి
కం చేస్తున్నారు.

47. యీపండెందు గ్రామములు పూర్వమందు బద్వవోలు తా
లూకాలో చెల్లుతూ వుండెను. అప్పుడు మళ్లీ అనంతరాజు తిరువెంగ
ళనాథరాజుగారి ప్రభుత్వం అంత్య మందు దేశం మ్లేచ్ఛాక్రాంతమయి
మీరుజుములా అనే తరక యీదేశానకు వచ్చి తిరువెంగళనాథరాజు
గారివల్ల శిద్ధవటం దేవాలయానకు ఆవరణంగా కట్టబడిన ప్రాకారాన్ని
యీ తరక అందుకు కావలసిన బతేరాలు యేర్పరచి బద్వవోలు తా
లూకాలో పండెందు గ్రామములు శిద్ధవటం జిల్లా నాయకులకున్ను
ముతసద్దీ కామావీలు బాణాకారులు యీ జాగీరుగా యిచ్చిన వివ
రము.

౧ యతిరాజుపల్లె బజం శ్రీ ఫృ బాజి వెంకటుపతివి వగయి
రాలకు

౧ కాలువపల్లె బాణాకారి సంగతరాస బుడిబాజి వెంకటప
ముడు.

౧ తిరువెంగళాపురం దరివెపల్లె వెంకటపతి సంజీవరావు కొమ్మ
రాజు నరశింగరావు సబినీసు నరసింగరాయణివారికి జాగీరు.

౧ ప్రభువుల వీడు కామాక్షీలు యినకోలు తిమ్మానాయనుణికి
జాగీరు

48 (యీపండెండు గ్రామములు)

కోనసముద్రము గోడుగనూరు వుట్టియపల్లె కొంగలవీడు యిమ్మ
తాపురం కేసంపల్లె వీరపల్లె వెంకటుశెట్టిపల్లె వగయిరాయెనిమిది గ్రామా
లు కోటివాయకులకు యిమ్మానాయకుడు. చేతులుప్పా చినయిమ్మా
నాయకుడు కోటుగిరి వెంకటాద్రి నాయకుడు. ఆరెతిమ్మన్న ముసితి
వెంకటరామనాయకుడు. వీరలకు జాగీరు నడిచినది.

౧ జుమలా గ్రామాదులు.

యీప్రకారం వారువారు యీగ్రామాదులు అనుభవించు
కొని పరకారువారి వాయకుం ప్రకారం జిల్లాలో వరొజరుగావుండిరి. తరు
వాత అరాటి టిపు చేదారు తట్టునుంచి రాజా వ్త్తేసింగు కేసరిసింగు
వారు శిద్దవటుం కోటుకు జిల్లా దారుడై వచ్చి వారి అధికారంలో పైనవ్రా
సిన ప్రకారం పండెండు గ్రామాదులు వారి వారికి జాగీరు నడుస్తూవుండెను.
అప్పుడు యీపండెండు గ్రామాలు శిధవటుం కోటు పనివాండ్లకు జాగీ
రుగా నడుస్తూవుండేది. గనుక కోటుగ్రామాలు అనిన్ని కొన్ని గ్రామా
దులు కోటునాయకపు రాండ్లకు వాపాంవాండ్లకు నడుస్తూవుండె గను
క వాపాంపాయకట్టు అనిన్ని రెండు నామధేయాలు కలవు. తురకదొ

రతనముగను కేయూపండెందుగాలిమాదులు తెకలను మహాశాంశాయు కట్లు అని వ్రాసినారు

తరువాత కడపనవాబు అబ్దుల్‌నబీఖాను మయానావారి ప్రభుత్వంలో యీ జాగీరున్నైన వ్రాసిన ప్రకారం నడుస్తూ వుండెను.

9 యితని సంతతి అబ్దుల్ మహమ్మద ఖానుని ప్రభుత్వంలో జాగీరుల జప్తిచేసి వారి వారికి జీతం యిస్తూ వచ్చెను. తదారభ్య యీగ్రామంలో సరకారుదా ఖలా అయి మయానా మహీంఖానుని ప్రభుత్వం వరకు సరకారులో విళంబి సంవత్సరం వరకు నడుస్తూ వుండెను.

తర్వాత వికారి సంవత్సరంలోగా యితనవాబు బహదూరు టిప్పుసుల్తాను. సౌమ్య సంవత్సరం వరకు పదకొండు ౧౧ యేండ్లు ప్రభుత్వం చేసిరి.

తర్వాత మొగలాయి సాధారణలోగా యతిశిద్ధార్థి సంవత్సరం వరకు ౧౦ యేండ్లు ప్రభుత్వం చేసినారు.

తర్వాత కుంపిణీ ప్రభుత్వం రవుద్రి సంవత్సరంలోగా యీశాలివాహన శకవర్షంబులు ౧౭౨౩ ప్రమోదూత నామ సంవత్సరం వరకు ౧౧ యేండ్లు జారీగా నడుస్తూ వున్నది.

యీ మహాశాయ కట్లు పండెం దుర్గాలి మాదులలో పండేప యిళ్లు వివరము.

వడ్లుపండేది.	ఋషికి
^ సన్నవరి	^ వులవలు
^ యర్రవరి	^ ఆముదాలు
^ వంకెలు	^ బామలు
^ వేల్పుడాయ	^ కందులు
50 ^ బన్నంగులు	(50) ^ పెసలు
^ గరికె పిశాంబరాలు	^ మినుములు
^ శాలకొండసూదులు	^ అలచందలు
^ ఆగమారెటుస్సాలవం	^ అనుములు
^ జొన్న	^ నూవులు
^ రాగి	^ పత్తి
^ కొఱ్ఱలు	^ నీలి
^ అరికెలు	
^ సజ్జలు	

బాగాయతు ఆకి

పొగాకు ^ మిరియపుకాయలు ^ బిల్లరపూరకాయలు.

యీపన్నెండుగతిమాదులలోని అమ్మే వస్త్రాల వివరము

^ చీరలు మూడుమొదలుకొని.. ముప్పావు పది యరిత్తరము.

△ శల్లాలు జేనాసవరా మొదలుకొని రెండువరహాలమట్టున

^ పాగాలుమాడమొదలుకొనివరాపరియంతరము.

^ పోరువలుపావుమొదలుకొని మాడపరియంతరము

^ ధోవతులుమాడమొదలుకొనివరాపరియంతరము

యీప్రకారం వెలియించినకరణాలువివరము.

కోనసముద్రం కరణం గోరునూరు చలమలమూర్తి మాచిరాజు
వెంకటా చలము

కొంగలవీడు . గొడుగునూరు ప్రట్టియపల్లె యుమ్మిడాపురం
కోశిరపల్లెకు కరణాలు అయ్యవారప్ప చలం మూర్తి చిన్నగోపాళుగారు.
వీరపల్లె . రూపరాజు సుబ్బయ్య

51 కైఫియతు మౌజె వంటిమిట్ట పరగణె హావేలి సిధవటం
ఇలాకా మజకూరు రెడ్డికరణాలు

ఆప్పుడ అయ్యవారు రెడ్డి వొవిసమిరెడ్డి మడకలశేషంరెడ్డి
బాలమా చినప్పరెడ్డి చెన్నంకొండారెడ్డి గొల్లశిద్దారెడ్డి కరణాంరాగన్న పెరయ
పెరుమాళ్లయ్య కోదండయగారు.

దక్షిణవారాసి సామిాప్ప మందు కర్ణాటుకదేశమునవుండే

టి శ్రీశైలమహాక్షేత్రమును దక్షిణావుపద్వారమైన శిధవటక్షేత్రము
యొకటి పంచక్రోశమధ్యమమందు పినాకినినదికి దక్షిణభాగమందు ప
రువున్నరదూరములన పర్వతవేష్టితమైన మహాదరణ్యప్రదేశమందు
పూర్వము మృకండమహాముని ఆశ్రమం చేసుకవుండేవాడుగనుక
యీస్థలం మృకండాశ్రమమని చెప్పుకోబడ్డది. యిందును దృష్టాంతరం
యిక్కడికి పశ్చిమభాగమందు అరపరువుదూరమున ఒకటిపర్వత
ముకద్దు. ఆ పర్వతం మీదను మృకండులు నివాసంచేసుకొని వుండేవారు.
ఆ కొండకు పూర్వభాగమందు. విభూతిగుండములు వున్నవి. అవి ఆ మ
హాపురుషులనాటి హోమగుండములు అని స్థలజ్ఞులు చెప్పుతుంటూ
వుంటూవున్నారు. ఆ పర్వతము మృకండు పర్వతమని చెప్పుకొనేవా
52 రున్ను కృతమందు సామాన్యజనులవల్ల మోకొండ అని వాడుకోబడివు
న్నది. యీపర్వతమునకు పూర్వభాగమందు. సమీపముననే ఒకటి నీరుబు
గ్గ కలదు. అదివుత్తరవాహినిగా గంగపేరూరు భూమిలోనుంచి ప్రవహించి
యిక్కడికి వుత్తరభాగమందు పరువున్నరదూరమున పెన్నపేరూరిభూ
మిలోనుగల పుల్లయతోపుదగ్గర పినాకినీనదీసంగమం అవుతున్నది. యీ
బుగ్గనుంచి సర్వదా రెండు కపిలెల నీరు ప్రవహిస్తూవున్నది. యీనీరుయీ
వంటిమిట్ట గ్రామం కిందమజరా సర్వవద్దిపల్లె తాలూకుమాంగాణి పొ
లానకు కసుబా కింది ఆనులూరటులకున్ను వుపయోగం అవుతున్నది.
యిదిగాక వరుషాకాలంలో బుగ్గమలోనీరు విస్తరించి ప్రవహించేదినము
లలో బుగ్గవాగనీరు కొంత గంగపేరూరు పొలంలో చిన్నచెరువులో

పడుచున్నది. మిగిలిన నీరు యేటు పడుచూ వున్నది. యింకా యిట్టి
గా మహానుభావులైరు ఆభాగమున జపములు పట్టె భూమి యలెగెనయి యీ ప్రా
రికి పరువున్న దూరమున్న కాడికొన అనే స్థలము నుంచి బెకె కొండ
కడ వచ్చి పైన చెప్పిన యీ కొండ పర్వతానకు పూర్వభాగమునందు
వున్న బుగ్గ వద్దను వియ్యని అవుతున్న బుగ్గవాగనపడి ప్రవహిస్తూ
వున్నది. యీ కొండ గడ్డనుంచి వర్షాకాలమందు మాత్రమే. కాని మిగి
లిన దినములలో ప్రవహించడం లేదు. యీలాగంటి రమణీయ స్థల
మందు పూర్వమున జాంబవంతుడు యీ స్థానకు వచ్చినప్పుడు
యీ కొండకు పూర్వభాగమందు వుండే సన్న కొండదరిన తూర్పువైపున
స్థలమైన బెకె శిలా మంటపం చేసి అందును శ్రీ లక్ష్మణ సమేతమైన
శ్రీ కోదండరామ స్వామి శిలా విగ్రహాలు ప్రతిష్ఠ చేసినాడు. తదారభ్యం
స్వామికి మహాపురుషుల వల్ల పూజలు జరుగుతూ వుండేది కలి ప్రవేశం
అయిన తరువాత యీలాగంటి మహా ఋష్యాశ్రమములు పరాన్యయము
వల్ల సామాన్య జనపదములు కాగలవని తెలిసినవారై మహాపురుషులైన
వారు స్థానాంతరమందుల ఆశ్రమములు వదిలివేసి పోయిరి. తదనంతర
కాలమందు కొన్నినాళ్లు జరిగిన పిమ్మట యీ స్థలమందు జాతులు బోయ
లు అనే కిరాతకులు వుంటుడుగా మిట్టిదుగా వుభయులు. నివాసం చే
సుకొని మృగ పక్షి జాతులు వేటలాడుకొని వాటిని భక్షణ చేసుకుంటూ
మరికొన్ని నానా వృక్ష ఫలములు మొదలైనవి సామాన్య స్థానాలు అయిన
[illegible] చుకొంటూ యీ ప్రకారముగా సామా

న్నవృత్తి వల్ల జీవనం చేస్తూ వుండిరి అప్పుడు సీతాలక్ష్మణ సమేతుల
యిన శ్రీ కోదండరామస్వామివారు వున్న స్థలానకు దక్షిణభాగమందు
సామీప్యములో రామతీర్థమనే నీరుగుండం కలదు. అందుకు పైనవుండు
డు మిట్టడు. అనేవాండ్లు ఒకటి శిల ఆచ్ఛాదనగా వుంచవలసినప్పుడు
54 అందుల నిర్మలమయిన వుదకం స్నానం చేసేవారు మరికొన్ని దినములకు
జాతులో రాచవారు సంబేటువారు అనేయింటి పేరుగలిగిన నలకంపము
రాజు అనే ఆయన్నే సైన్యములో కూడుకొని వేటనిమిత్తమై యీస్థలాన
కు వచ్చి యీసామీప్యమందలి అరణ్యంలో అనేకమృగవధ చేసి అంత
టు దాహం అయినందున వుదకం నిమిత్తమై యికటడ శ్రీరాములువున్న స్థ
లానకు వచ్చి అక్కడ వున్నవంటడు. మిట్టడు అనే వుభయులును చూచి
యీసామీప్యమందు స్నానమునకు యోగ్యమయిన వుదకం వుంటే అగుపరచ
మని అడగగా వాండ్లు రామగుండం అనే తీర్థంపైన ఆచ్ఛాదన... శిలతీసి
ఆ వుదకం అగుపరచగా ఆ వుదకస్నానం చేసి వాండ్లు వుభయులకు దగ్గ
రపిలిపించి కోరినబహుమానములు చేయుస్తూ వున్నాము. అని చెప్ప
గా వాండ్లు రాజుగారిలో మనవి చేసుకుంది యేమంటే యేలినవారు
దయచేసి మామనవి చెల్లించేటట్లు అయితే మరి ఒకటి బహుమానమును
అపేక్షలేదు. కాబట్టి తమ వుభయుల పేరు సార్థకమై నిలిచి వుండేటట్టు
యీస్థలమందు గుడి నిర్మాణం చేయవలసినది. యీసామీప్యం
ఒకటపటిక స్థలమందు పూర్వమందు జాంబవంతుడు ప్రతిష్ఠితులైన
55 సీతాలక్ష్మణ సంయుక్తములు అయిన శ్రీ కోదండరామస్వామియువి(గ)

హాములు కలవు. ఆ విగ్రహములను ఆలయము కట్టించి ప్రతిష్ఠచే
యించియు యథావిధిగా పూజలున్ను సమస్త ఉత్సవములున్ను జరిగే
లాగున చేయించవలసినది అని మనవి చేయగా రాజు వచ్చి ఆ వి
గ్రహాలు వున్నపట్టువద్దనే ప్రొక్షణాభిషేకం చేయించగా స్వల్పమైన మంట
పమున్ను అందులో దివ్యసుందరమైన విగ్రహము ఉన్ను చూచి బహు
సంతోషమున వుండి ఆ స్థలమందు ఆ అరణ్యము నరికించి గామ
నిర్మాణం చేయించియూ గామానకు వంటిమిట్ట అనే పేరు నియామకం
చేసి శ్రీ కోదండరామస్వామి వారికి గర్భగృహంముఖ ద్వారమందు
స్వల్పమంటపం మట్టిను చక్కగా యేర్పరచి కట్టించి వైఖానసుల
ను దేవుడికి అర్చకులుగా నిర్ణయించి వారికి కొంత భూస్వాస్థ్యం యే
ర్పరచియిచ్చినారు. అప్పుడు దేవునికి డెబ్బైరెండు వినియోగములు
యథావిధిగా నడిపించినారు. యిదిగాక దేవాలయానకు దక్షిణం
వైపున ఒకటిగొప్ప చెరువు తవ్వించినారు. అంతట చెరువునిండా వు
దకం వచ్చి దేవాలయ సామీప్యమందు చెరువుకట్టను ఒకటి గండి తెగ
వేసి నీరు వెళ్ళిగా విస్తరించి పోతూ వుండగా ఆ రాజు అనేకమంది పని
5 వాండ్లను తెచ్చుక ఆ గండి యెన్నిమాట్లు పూడుచేయించినా నిలవక తె
గిపోతూ వచ్చినది. అంతట యేమితన్ని మిత్తమై రాజు బహుచింతా
క్రాంతుడై వుండగా స్వప్నావస్థయందు గంగాభవాని సాక్షాత్కరించి
ఆ రాజు కొమార్తె మల్లమ్మ అనే చిన్నదాన్ని తన కుప్రీతిగా ఆ గండి
తెగిన స్థలమందు బలియిస్తే కట్టనిలుస్తూ వున్నదని చెప్పినందున అదే

ప్రకారం ఆ చిన్నది పదకొండు సంవత్సరముల వయస్సు కలిగి రజస్వల
కాకుండా వున్న చిన్నదాన్ని తెచ్చి ఆగండి తెగిన స్థలమందు నిలిపి
పైన కట్టుమ జబూతుగా వేయించగా కట్టు నిలిచినది. తదారభ్యం యీ
టూ పొంగు బాలు పెట్టేది కలదు. ఆ చెరువు కింద కొంత వరిమడి వచ్చే
వ్పడినది. యీ ప్రకారం గ్రామం రూపు అయిన పిమ్మట. అనలకంప మరాజు
తున్న కొన్ని దినములు ప్రభుత్వం చేసిరి. తరువాత విజయనగ సింహా
సనాధీశ్వరుండైన విజయదేవరాయల ప్రభుత్వంలో కొన్ని దినము
లు జరిగిన తరువాత అతని కొమారుడైన ముమ్మడి ప్రౌఢదేవరాయలు చ
డిలో నోతం వారు శిద్ధవటం పాలంతములో కొన్ని గ్రామములు యేలుతూ
వున్నవారు. జాతులోరాంచ వారు గౌతువారు అనియింటి పేరు గలిగిన రా
జులు కొన్ని దినములు ప్రభుత్వం చేసినారని పెద్దల యొక్క ముఖ
వచనం వల్ల వినికిడిగాని శిలాశాసనముల వల్లనే మి దస్తావేజు వల్లనే
మిదాఖలా అగపడ లేదు కొన్ని దినాలు జరిగిన తర్వాత విజయనగరం సదా
శివరాయల దినాలలో శిద్ధవటం శీమ వుదయగిరి రాజ్యానకు లోనై
చెల్లుతూ వుండేది. శ్రీమన్మహామండలేశ్వర ఆత్రేయ గోత్రపవిత్ర సో
మవంశాధీశులైన ఆరవేటి రామరాజు. పౌత్రులైన శ్రీ శింగరాజు గారి
పుత్రులైన రామరాజయ్య గుత్తియవ్వ తిరుమలరాజయ్య మహా
57 రాజుల వారు సదాశివరాయలకు దక్షిణ భుజాదండులైన ప్రధానీకు
లు చేయుచుండగాను. వారి నాయంకరానకు చెల్లే వుదయగిరి రాజ్యా
నకు లోనైన ప్రశిద్ధవటము శీమలోని జాంబవంత ప్రతిష్ఠితంబైన వంటి

మిట్టురఘునాయకులకు అంగరంగవైభవాలకున్ను మాసోత్సవపంచ
పర్వాలున్ను పొత్తపినాటి సీమలోని పులఘట్టూరు గ్రామం ౧యిందు
ఈ కింద చెల్లెరెడ్డిబుతలపల్లె ౧యిందున్ను ధారబోసియిచ్చిరి.
అదేసమయమందు కంబిరాజు యత్రరాజయ్య అనేరాజువంటి
మెట్టులోని జొరిగెపల్లె గ్రామమున్ను ధారబోసియిచ్చిరి. యిది
గాక వంటిమిట్ట స్థానకును చెర్వుకింద చెల్లివచ్చేమడికుంటలు
వంకి అర్చకవృత్తికి ౭౦ కుంటలు దైవోత్సవాలు — ౩౦ కుంటలున్నగా
నిర్ణయించిన శాలివాహనశకవరుషంబులు A.D. 1554, ౧౪౭౬ ఆనంద
నామసం॥ వైశాఖ శు ౧౨ లు సదర వో రఘునాయకుల దేవస్థానంలో
తూర్పుమహాద్వారంలో తట్టున వుండే నిలువశిలాశాసనం దాఖలా

తరువాత యీ సదాశివరాయలవారి యేలుబడి
లో యీ శాసనానుకృత్తరంగా వుండే శాసనం రుజువు. శాలివాహ
నశకం ౧౪౮౦ కాలయుక్తి సం॥ ఆషాఢ శు ౧౨ లు శ్రీమద్రాజాధి
రాజరాజపరమేశ్వర శ్రీ వీరప్రతాప శ్రీ వీరసదాశివదేవమహారా
యలు విద్యానగరమందు. రత్నసింహాసనారూఢులై పృథ్వీసామ్రా
జ్యము చేయుచుండగాను. శ్రీమన్మహామండలేశ్వర పాండవకులధు
ర్య కల్యాణరాజ్యస్థాపనాచార్య మోసబిరుదర గండగండర గుళభైరుండ
మన్నెవిభాళాది మహాబిరుదాంక అభినవసాహసాంక సత్యభాషా
ప్రతాపరాయ రాచాకుక్షినారాయణులైన ఆత్రేయగోత్రపవిత్రు
లైన సోమవంశాధీశులైన అరవీటి రామరాజు. పౌత్రులైన శ్రీ రంగరా

జుగారి పుత్రులైన రామరాజు గుత్తి యర్ర తిరుమలరాజయ్య దేవ
మహారాజులగారు సదాశివదేవ మహారాయలుకు దక్షిణభుజా
దండధరులై గుత్తి సీమ యేలుతూవుండిరి. వారికి అల్లుడైన కాశ్యప
గోత్ర సూర్యవంశాధీశుడైన మాల్రాజు పౌత్రుడైన ఓబళరాజు పు
58 త్రుడైన నాగరాజయ్య మహారాజులవారు ఉదయగిరి రాజ్యానకు
లోనైన నాయంకరానకు చెల్లే శిద్ధవటం సీమలోని శ్రీమద్దేవదే
వోత్తమ దేవతా సార్వభౌమ సకలలోక శరణ్య శరణాగత వజ్ర
పంజరుండైన దేవదేవోన్నభుజంగుడైన జాంబవంతుప్రతిష్ఠితులైన
శ్రీ వంటిమిట్ట రఘునాయకులకు నిత్యకట్లడి అమృతపళ్లకు అంగ
రంగవైభవాలకు గోపుర ప్రాకారాలుకు తేరు తిరుణాళ్ల మహోత్సవా
లకున్ను సదాశివదేవ మహారాయల ఆనతిని వంటిమిట్ట గ్రామము
న్నుయీ గ్రామానకు చెల్లేపల్లెలున్ను చతుస్సీమలలోనైన పొలమున్ను
ప్రథమ ద్వాదశి పుణ్యకాలమందు సహిరణ్యోదక దానధారాపూర్వ
కంగాను ధారవోసియిస్తిమి. అని వ్రాసి వున్నది.

యీ ప్రకారం వంటిమిట్ట గ్రామం పల్లెలు సహాగాను
దేవునికి దత్తమైన పిమ్మట దేవాలయాలుకు చుట్టూ శిలాప్రాకారం
సాలు మంటపాలు కట్టించినారు. యిదిగాక తూర్పు మహాద్వారంయందు
న్ను వుత్తర దక్షిణాలు రెండున్ను వున్నతమైన గోపురములు కట్టించినారు.

యీ సదాశివదేవరాయలయేలుబడి అయిన తర్వా
శ్రీరంగరాయ మహారాయలు పెనుగొండ దుర్గమందు రత్నసింహా

సనారూఢుండై పృథ్వీరాజ్యము చేయుచుండగాను వారియేలుబడిత్వ
వీరవెంకటపతి మహాదేవరాయ చంద్రగిరి దుర్గమందుండి రాజ్య
ము పాలిస్తూ వుండగాను కొండ్రాజు తిరుపతిరాజుగారు ప్రభయులు
శిద్ధవటం సీమ ప్రభుత్వం చేస్తూ వుండిరి. అంతట విట్టిపోలు సంస్థా
నీకుడైన మట్ల యల్లమరాజు వచ్చి శిద్ధవటము కోటు సాధించి యేలు
తూవుండగాను రఘునాయకులకు యథానుక్రమంగా జరిగించెను. అ
తనికొమారుడైన మట్ల అనంతరాజుగారి ప్రభుత్వంలో యథాప్రకా
రంగా జరిగించినారు ఆదినములలో అనంతరాజుగారు తిరుపతి
19 క్షేత్రమందు వుండగాను ఒంటిమిట్టలో వడ్లకమ్మరివాండ్లకున్ను
బలిజవాండ్లకున్ను స్వామియొక్క తేరుపైన వడ్లకమ్మరవాండ్లు యెక్కర
రాదని బలిజవాండ్లు ఆక్షేపణ చేసినందున వడ్లకమ్మరరాజుగారి వద్దకు
పోయి తిరుపతిలో విచారించి వడ్లకమ్మరులు పచ్చడాలు కప్పుకొనిసింగా
రించుకొని తేరుపైన కూర్చుండే మర్యాద తిరుపతిలో కలవు గనుక అదే
ప్రకారం తేరుపైన వడ్లకమ్మరులు కూర్చుండవచ్చునని నిర్ణయం చేసి
వంటిమిట్ట రఘునాయకుల గుడిలో పెటికారంపైన లోతట్టుగా
స్వామికి యీశాన్యభాగమందు పెటికారాన వుండే శిలాశాసనం
విరోధి సం॥ చైత్ర బ ౧౦ లు శ్రీమన్మహామండలేశ్వరమ
ట్ల అనంతరాజయ్యదేవ చోళమహారాజుల అయ్యవారు ఒంటిమిట్ట
రఘునాయకుల తేరునాడు. వడ్లకమ్మర్లవారు పచ్చడాలు కట్టుకొని
తేరుయెక్కరాదని బలిజవారు అడ్డగించిరని మేము తిరుపతిలో

వుండగాను వంటిమిట్టవద్దకమ్మరలవారువచ్చి మాతో విన్నపంశాయ,
గాను తిరుపతిలోవుండేవారిని జియ్యంగారిని పిలిపించి తిరుపతిమ
ర్యాదయెట్లాగని అడిగితిమి అడిగితేనువారు చెప్పినమాటలేమను
నుప్పెద్దతిరుమలరాజయ్యంగారు తిరుపతిలోనడిపించిన మర్యా
దవద్దకమ్మరలవారికి కట్టడచేసివుండే మర్యాదన తిరుపతిరాజు (పే)
తిగా తిరుపతిలోనడిచే మర్యాదవద్దకమ్మరలవారు పచ్చడా
లుకట్టుకొని గంధంపూసుకొని తమకుగలిగినఆభు వాష్పులు.
శృంగారించుకొని పనికోరములెట్లు పట్టుకొని తేరుమీదయెక్కు
కొనిరి అనివప్పునాటివారు మేము ఆమర్యాదనే కట్టడచేసినారం
ఆమర్యాదనే మీరుసమ్మతిలో నడిచేది

యీశాసనంలో శకంలేదు. సిద్ధవటంలోవుండే శాస
నందాఖలా ప్రకారం చూస్తే విరోధిసంవత్సరానకు- శాలివాహన
శకం ౧౫౧౧ అవుతున్నది. A D.1589

తదుయీయనంతరాజుకొమారుడు మట్లతిరువెంగ
ళరాజు యేలినాడు తదుఅలంగిరుబాదశావారి తట్టునుంచి మీరజు
ల్లావచ్చి ప్రభుత్వంచేస్తూ వుండగాను దేవునికి వంటిమిట్టగ్రా
మంనడిచేది జప్తీచేసి కొన్నిభూమి దేవునికినడిపించినాడు. తదు
నవాబుసాదతుల్లాఖాను యేలెను అటుతరువాతకడపనవాబు
అబ్దుల్‌నబీఖాను అతనికొమారుడు. అబ్దుల్‌హాముమియ్యాన్
దినాలలో యీహాముమియ్యానుపాలుయిచ్చి దాయికొమా

రుడు లాడమహామదు అనేవానికి వంటిమిట్టు గ్రామం మజరాలు
సహా గాను అధికారం చేస్తూ వుండగాను. అతడు యీ గ్రామానకు
వాయువ్యం సాము ప్యంగా మన్ను చిన్నరాళ్లతో కోట కట్టించెను. త
రావాత పాదుషా మియ్యాన్ కొమారుడు మజీదుఖాను యితడి కొమా
రుడు హాశీము ఖాను యేలెను. తఖ్య బాహాదరు టిప్పు సుల్తాను
యేలుబడిలో అస్కరు ఖేస అనే తుకిడీ ఆ పాలు సామ్య సంధ్యమందు
గ్రామములో బురుజు కట్టించెను లోగా లాడుమహామ్మదు కట్టించి
న కోట ఖిలమై పోయి వుండెను. తఖ్య కుంపిణీ అమలులో దేవునికిన
డిచే మాన్యాలు సరకారుదాఖలు చేసుకొని దినం 1కి కంతెరాలు రు
1 వఖరుగా చైత్ర శుద్ధ మొదలు పదిదినములు వుత్సవానకు 3 ఉ
రవా తోలు యిస్తున్నారు.

గుడికాలువుల వాండ్లకు మాత్రం మాన్యాలు వున్నవి.
అమలువారి తపసీలు లోని సిద్ధవటం కైఫియతు దాఖలా
యీ వంటిమిట్టలోనే వుండే మజరాల వివరం

1 మోజే వంటిమిట్ట
౩ మజరాలు
1 నరవకోటిపల్లె
1 చెంచుగారి పల్లె
1 కొత్తపల్లె

౧ బాలాంబాద

౨ మల్లవాటిపల్లె

^ ఆదినవారిపల్లె

^ చెరువులోపల్లె

^ కొండుగారిపల్లెచే చిరాను

అంతర్ యిందులో మజరా బంచమగారిపల్లెను భూరికసుబాదాఖలు.

యీగ్రామంలో వుండే దేవస్థానాల వివరము.

^ కోదండరామస్వామి గొప్ప దేవాలయం బస్తీ

౧ కట్టమైన చెరువు మీదను ఆంజనేయస్వామి ముఖబడిదనాలలో మాత్రం పూజ అవుతున్నది.

^ గ్రామానికి పశ్చిమం గోపాలస్వామి దేవాలయంచే చిరానుయిందుగు సమీపం వీరభద్రుడుచే చిరాను

౧ గ్రామానికి పశ్చిమం మొకొండవాగును తూర్పుమల్లేశ్వరుని దేవాలయంచే చిరాను

గ్రామానుకు తూర్పు సాగుబడి విఘ్నేశ్వరుడు సాగుబడిదినాలలో పూజ అవ్వేది.

62 వంటిమిట్టు గ్రామానుకు తూర్పు మజరా బాలాంబాదుకు తూర్పునను టాలమ్మ శక్తి దేవాలయము దాయశిలలో కూండా కట్టినది బస్తీ.

వంటి మిట్ట చెరువులో నుంచి పొయ్యే వాగుల వివరము.

౧. పరమటు కట్టున పరమటు అలుగు ౧ తూర్పు అలుగు ౧ యీ రెండు స్వల్పం దూరం వచ్చి రెండు కలిసి కొంత దూరం పోతున్నది.

దేవాలయానుకు పడమట జంబిమాని అలుగు కొంత దూరం పోయి

౧ దేవాలయానుకు దక్షిణం హనుమంతరాయని అలుగు కొంత దూరం పోయి పైన వ్రాసిన జంబిమాని అలుగులో కలిసి అక్కడి నుంచి వుత్తరంగా పోయి మాడవాని తోపు వద్ద సదరి వ్రాసిన పరమటి కట్టు రెండు అలుగులు కలిసిన కొంత అక్కడ కలిసి వంటి మిట్టకు యీశాన్యం అరకోసు మీద నుగ్గ పేరూరు చెర్వులో కి పోయి మిగిలిన నీరు పినాకినీ నదిలో పుల్లయ్య తోపు పెన్న పేరూరు పొలిమేర వద్ద నదిలో కలుస్తున్నది.

౧ చెర్వు కట్టు తూముకు దక్షిణం అలుగన నీళ్లు వెళ్లి పారి మళ్ల మీందపడి గంగ పేరూరు చెర్వులో పడి ఆవల పైన వ్రాసిన స్థలంలో పినాకినీ నదిలో కలుస్తున్నది.

2/

యీ భూమిలో పండే పంటలు

వడ్లు

౧ వంకవడ్లు	తెల్లబియ్యం	౧ పెద్దవరి వడ్లు	తెల్లబియ్యం
౧ యఱ్ఱవడ్లు	తెల్లబియ్యం	౧ నల్లవడ్లు	యఱ్ఱబియ్యం
౧ పిసానవడ్లు	తెల్లబియ్యం	౧ మణికెలాలు	యఱ్ఱబియ్యం
3		౧ ములారిజ[illegible]సన్నవడ్లు	తెల్లబియ్యం
		4	

63 ఆకుతోటలు అరటితోటలు పసుపుపొగాకు మొరదాయలు వగైరా యర్రగడ్డలు తెల్లగడ్డ అయ్యేదిలేదు.

౧ నీవి ౧ జొన్నలు ౧ రాగులు ౧ కొఱ్ఱలు ౧ సజ్జలు ౧ వులవలు ౧ ఆళ్లుగాములు ౧ జనుము ౧ ఆముదాలు ౧ పెసలు ౧ కందులు ౧ పత్తి స్వల్పం ౧ నూవులు ౧

బట్టలు తెలుపు వాటివి మూడా చవలం బాపతు కోకలు ఆడంగులు కట్టేది పావుమాడు వెలలో దోవతులు ముప్పావు వెలపాటివి యివి సాలెవాండ్లు నేశేటి బట్టలు

మాలవాండ్లు నేసేటివి. ఆడవాండ్లు కట్టే అంచుకమ్మి అపరంజి అయిదు ఆరు రూకలలో దుప్పట్లు అపరంజి అయిదు రూకలు బాపతు మొగవాండ్లు కట్టే వొల్లెలు అయిదు ఆరు రూకలపాటివి.

యీగ్రామానకు చుట్టూ వుండే పర్వతాల వివరము.

౧ పడమర రామగిరి తిప్ప
౨ యిందుకు పడమర చెరువు అలుగు వంకపడమర పెన్నేళ్లదడి
౩ యిందుకు పరమటు మృకండవాగు అవతల పర్వతము.
౪ యిందుకు వుత్తరం దోమం తిప్ప భావరాజు పల్లె పొలిమేర.
౫ యిందుకు యీశాన్యం మూలై తి స భావరాజుపల్లె పొలిమేర
౬ యిందుకు వుత్తరం తిరుమలదేవరకొండ శాలరాజుపల్లె పొలిమేర.

౧ యిందుకు తూర్పు వియ్యన్నపాలె బాలునికన్న సిధవటం మార్గం శా
కరాజుపల్లె పొలిమేర

౧ యిందుకు తూర్పు ౨ చింతకనమ నరసన్నగారి పల్లెనుంచి
సిద్ధవటము మార్గము శాకరాజుపల్లె పొలిమేర

౧ యిందుకు తూర్పు కోటె శ్లకనము

౧ యిందుకు తూర్పు సామీప్యాంవోయ కొండ్రయని కొండ పెన్నపే
రూరి పొలము.

౧ యిందుకు వుత్తరం పెన్నపేరూరు పినాకిని నది.

౧ యిందుకు తూర్పు నల్లవాగ యీతూభూతిమీద భైరవునిగుణ్ణ
వద్దెరాల యర్ర మిట్ట యిందుకు దక్షిణం కోన వృబశేశ్వరునికోన
కొండ యీ భైరాపేటు తూర్పు పర్యాంతరం పెన్నపేరూరు పొలిమేర.

రాజుగడి పల్లె నల్లపాలెం

౧ యిందుకు తూర్పు కోటపాటికనము

౧ యిందుకు దక్షిణం మూడు మలకాలు కడమా కోన

౧ యిందుకు దక్షిణం నిచబుదాల శల్ల

౧ యిందుకు దక్షిణం మేకకోన

౧ యిందుకు దక్షిణం పెలుటు గుదుర

౧ యిందుకు దక్షిణం పెద్దమేపెకోన

౧ యిందుకు దూతూరు దానిమేర

౧ యిందుకు దు౪ యర్రబసినేని కోన

464 69

^ యిందుకు దక్షిణం పెంటుకోన వంటిమిట్ట పొలిమేర.

^ యిందుకు దు॥ యర్ర(ర) గుంట కనమ కొండ

^ యిందుకు దు॥ పెల్లమాని కొవ్వ.

^ యిందుకు పడమట వంటిమిట్ట చెరువు పర్యంతరం తూముబోడు కనమ ఆరుపతి మార్గం చెరువు కట్ట మీదినుంచి తూముబోటి టికనము.

^ యిందుకు వుత్తరం కట్టుగు వుత్తరం మల్లాలమ్మ బోడు...

^ యిందుకు ధు॥ చెర్వు నీళ్ళు వుండేదానికి రు. చెల్లాపల్లెను పడమట పోతురాజు బోడు

^ యిందుకు దు॥ కొమరావుల బోడుకింద బావరెడ్డిగుంట...

^ యిందుకు దక్షిణం దబ్బుడు కొండ

^ యిందుకు వుత్తరంగ బోడు జీరుబండ కనము బూతగనము నుంచి వచ్చే మార్గము.

^ యిందుకు వుత్తరం తూర్పునాగయలమ్మ బోడు

^ యిందుకు వుత్తరం పెద్దగ బోడు

^ యిందుకు వు॥ చిన్నగ బోడు

^ యిందుకు వు॥ నేలకనమ

^ యిందుకు వుత్తరం గొల్లబత్తెన బోడు.

^ యిందుకు వుత్తరం సాంబి వెంకో.

^ యిందుకు పడమట వుత్తరం పొయ్యేది చెరువులోకుండా

ᐱ యిందుకు వుత్తరం గాడిదకనమ

ᐱ యిందుకు వుత్తరం గద్దకొవు పొలిమేర

ᐱ యిందుకు తూర్పు తురకవాని బొంద

ᐱ యిందుకు వుత్తరం కాట్రేవుని బొంద

ᐱ యిందుకు తూర్పు చెరువు అల్లుసదరపు వాలసిన పెంటకోన వద్ద చేసుకొన్న కొండ అర్ధ తూర్పున వుండేది వంటిమిట్ట పొలిమేరసరి హద్దు

* మంగమ్మపేట *

మవుజే మంగమ్మపేట గ్రామం కైఫియతు కు మధ్య వగు మాళ్ల వాలి యిం బ.నగ

ఒంటిమిట్ట

వంటిమిట్ట గ్రామం మల్లి అనంతరాజుగారు ప్రభుత్వం చేస్తూవుండగా అప్పుడు అనంతరాజుకొమార్తె మంగమ్మ అనే ఆమె తన పేరిట గ్రామం కట్టించవలెనని తండ్రికి మనివి చేసినందున ఆ మాటు మనస్సుకు వచ్చి వంటిమిట్ట భూమిలో యీ గ్రామానకు దక్షిణం భాగమున వరువన్నర దూరమున మంగమ్మపేట అనే పేట కట్టించి ఆ పేటకు తూర్పువైపున వున్న వుత్తరవాహిని అయిన వంకకు తూర్పువైపున వక్క

చలివేంద్రం ఇల్లు కట్టించి మహాదేవభొట్లు అదే బలి వాళ్ళకు జంగం కాశీ
పతి అనేవాళ్ళకు భయములను అకరడవుంచి భూంసార్వస్వంయేర్పరచియి
చ్చినారు. అటుతరువాత ఆ పేటకు బలిజ చెరువునల గొందుగంగిరెడ్డిని
అనేవాళ్ళను రెడ్డినిగా నిర్ణయించి వానిపేరిట ఆ పేటకు దక్షిణప్రదిశగా
పావు కోసు దూరమున వంటిమిట్ట చెరువులోకి వచ్చే చింతరాజుపల్లె
వంకకు దక్షిణపు గడ్డమీదను పోలిజ చేయపల్లె అనే పల్లె కట్టించి
అకరడ భావులుతూ విర్చించి పూరురూపు చేసినారు. తదారభ్యం ఆ ప
ల్లె మంగమ్మపేటలో మజరాగా చెల్లుతూవున్నది. తరువాత మరికొన్ని
దినములకు మహాదేవభట్లును ముగ్గురు కొడుకులున్ను కలిగిరి. ఆ దిన..చ
లివేంద్రులకు నిర్ణయించిన భూమి మంగమ్మపేట పొలంలో చేసువంటి
చెరువు కింద మడి నిన్నొల్లో పాస్వజంగం కాశీపతికి పంచియిచ్చి శేషించి
న భూమి వీరు మూడు భాగాలను పంచుకొని అకరడ వేరే గృహాలు
కట్టుకొని అనుభవిస్తూవుండిరి అంతట అందులో రెండవ కుటుంబా
లవారు యజమానులు అంతరించి పోయినందున ఆయిద్దరు భార్య
లలోనున్న ఒకరు ఆయమ కొమార్తెను వివాహం చేసి అల్లునికి ఇచ్చి
తన భాగం దాఖలు చేసినది. రెండో ఆమెకు సంతానమేలేదు. గనుక
యీవరకు తానే అనుభవిస్తూవున్నది. అటుతరువాత మట్లియేంగ
66 అనాధరాజుగారి ప్రభుత్వములో అరుణాచలంభట్లు అనేబ్రాహ్మ
ణుకి వంటిమిట్టగ్రామంలో తమ భాసాకమతంలో చేనుమడి ఒకరకు
టుంబానకు జీవనంగా ఇచ్చి మంగమ్మపేట అగ్రహారంలో ఇల్లు క

ల్లుకవృందమని శలవిచ్చినారు గనుక ఆ బత్రవాక్యమున్ను ఆయ(గ)
ఘోరంలోయిల్లు కట్టుకొని అనుభవిస్తూ వున్నాడు. ఆ మజరాయిూం
మంగమ్మపేట గాలమమలయిస్తకబోలులాగాయితి యేకసా శుభ
కృతు సంవత్సరం మట్టును రాజువారికే నడిచినది. అంతట తిప్పసుల్తా
నుతట్టునుంచియిమాంచేకు అనే అమలుదారుడు శిధవటం శీమను
వచ్చి గాలమంసరకారుకు జప్తీ చేసుకున్నాడు. తిప్పసుల్తానుతప్పు మొగ
లాయితట్టువోపిజు అనేవాడువచ్చి శీమయేలేటప్పుడు విరోధికృతు
పరిధావిప్రమాదీచ ఆనంద యీనాల్లుసంవత్సరములు. మళ్లీ వెంక
టరామరాజువారికి జారీగానడిచినది. తర్వాత రాక్షసనామసం॥లో
ఆర్వల అమీనుసాహేబువచ్చి శిద్ధవటం శీమ సుబేదారుగిరి చేసేట
ప్పుడు మొగలాయి కింద వెంకటరామరాజు కమూతీసులో జప్తీచేసి
నారు తదారభ్యం శిద్దార్థి సంవత్సరం మట్టును మొగలాయి కిందజరిగె
ను రౌద్రిసంవత్సరాంగాయితీ శాలివాహనశకవరుషంబులు ౧౭౩౨
అగునేటి ప్రమోదూత సంవత్సర ఆశ్వీజశు ౪ లసరికి యింగిరేజు
బహాదూరువారి ప్రభుత్వములో దాఖలావున్నది.

దీనికి చతుర దిక్కుల హద్దులు.

తూర్పున నైరేళ్లకోన పైన వచ్చే చిన్నబాట యిందుకు
దక్షిణం భోయలు ద్దుకోన ఆ దక్షిణాయిందు సర్వబోడు చలివెంద
దలపర్యంతరం యిందుకు పడమట నిలువురాయి ఆపడమటి బలదో
వలు దగ్గర గుంత చెలువ హద్దు యిందుకు వుత్తరం గండ్లబోడు యీశా)

త్తరం ఖండ్రప్ప బోడు యిందుకు ఉత్తరం గబ్బుడుకొండ మేటుపల్లు
బంటి మిట్ల పొలిమేరలో కొమరావుల బోందు తూర్పునుంచి కొమ్మన
రావి చేని దగ్గరనుంచి బంటి మిట్ల చెరువు బంవులనుంచి వంక ఉత్తరం
మూలమాని పొరలవందర అతడనుంచి జాండ్రబోడు అనే పేటు పడమటి
పెల్లచెట్లనుంచి ఉత్తరంనే రేళ్లు.

శిద్ధవటము

కైఫియతు మౌజె గంగపేరూరు యిలాకె శిద్ధవటం మజకూరు కరణం అయ్యవారప్ప వ్రాయించినది.

దక్షిణ వారాశి సామీప్యమందు కర్ణాటక దేశమందలి శ్రీశైల మహాక్షేత్రమును దక్షిణ ద్వారమైన శిద్ధవటం క్షేత్రంయెంతట పంచక్రోశము నను లోనుగాను శిద్ధవటానుకు ఆగ్నేయ భాగమందు రెండు పర్వాల దూరమున పూర్వమున అగస్త్య ఆశ్రమమందు కవియుగంలో కొన్ని దినములు జరిగిన తరావాత విక్రమ బాళవు వారాజులు గారు రాజ్యభారం చేసేటప్పుడు పైన చెప్పిన స్థళమందు గ్రామం నిర్మాణం చేయించినారు. ఆ గ్రామం దినే దినే అభివృద్ధి అయి మరికొన్ని దినములుకు అతడ అనేక కుటుంబాల వాండ్లు చిటికెనివాండ్లు అన గాకెంపులు పచ్చలు మొదలయిన నవరత్నములున్న అనేక విధవ

ర్యములు కలిగి చూడ దానుకు మిక్కిలి ముచ్చటు అయి వుండే ప్రాస
లున్న బాకులు కత్తెర్లు డబ్బీలు చందూకులు దంతపు శాబాళం అ
యినడబ్బీలు శుక్తిసంపుటములు. యీలాగంటి వస్తువులు కొన్ని
వాండ్లు స్వహస్తాల చేసేవిన్ని కొన్ని వర్తకుల మూలముగా మారు చేయిస్తు
కొనితెచ్చినిన్ని స్వదేశపరదేశములయందు కూడా విక్రయించుకుంటూ
అందువల్ల తన జీవనోపాయం కనివుండేవారు. యీ ప్రకారం పట్నం
కొన్ని దినములు బస్తీ అయివుండెను. ఆ పట్టణవాసులు మహాద్భాగ్యవంతు
లయి వుండగా కులసమాఖ్య విరుద్ధం వల్లనైన మాత్సర్యం నుంచి గ్రామం
అశేషము నుల్లయిరుకక్షులై అన్యోన్యకలహం పుట్టినందు చేత అనేక
మంది శస్త్రనిహతులై పోయిరి. అంతట దైవసంకల్పం చాత హతశేషు
లైన గ్రామమందు నిలిచిన ప్రజలు వ్యాధి పీడలనుంచి సౌఖ్యం తప్పివ
చ్చినందున గ్రామం దరోబస్తు చేచిరాము చేసి యితర స్థలాలయందు
చేరిరి. మునుపు యీ గ్రామస్థులు అన్యోన్య విరోధం పుట్టినప్పుడు గ్రా
68 మానుకు వుత్తరం కించిద్వాయువ్యం జజానియుసందు కు యీశాన్యభా
గమందు) దూరమున మహాచలం అనే పెద్దచీనామంకవిగిన . . .
యకొండకు యీశాన్యభాగమందు సామాన్యముగ యుద్ధములు చేసి
నిహతులయిరి. గనుక అప్పుడు చనిపోయిన వారి భార్యలు కొందరు
యుద్ధభూమియందు అనుగమనం చేసినారు యిప్పుడు ఆ స్థలమందు
నగుండాలు వున్నవి. ఆ స్థలమును గుండాలుబైలు అని జనులు వాడుకుంటూ
వున్నారు. ఆ బిట్రకనేని వాండ్లు వుండే గ్రామం పేరు పూర్వమందు యేమిగా

వాడుకొనేవారో ఆ పేరు యిప్పుడు ప్రజలు యవరు చెప్పుకోవడం లేదు
యిప్పుడు వూరికి యీ స్థలమందు పూర్వం చిటికెనేని వాండ్లపట్నం అ
ని చెప్పుకుంటూ వున్నారు. గ్రామకంఠం అయిన స్థలం యిప్పుడు రెండూ
మూడు నిలువుల పొడువున పాటి మన్ను బూడిద కలిసి వున్నది. ఆ మన్ను
చవి చూస్తే బూడిదవలె చప్పగా వున్నది గాని మన్నులాగున వుప్పగా
వుండ లేదు. యిదిగాక యేనూరు సంవత్సరముల క్రిందటి బందో
బస్తీ అయిన పనివలె మిక్కిలి జిగితరమ్మైన యిటికెలు వున్నవి. ప్రాంరా
బత్తె అంగుళం అంగుళ్ణ్ణ మందం కలిగిన కుండ పెంకులు వున్నవి.
యిదిగాక యినప బిట్టెం చాలా వున్నది. పాటి మీద అక్కడక్కడ
మాము పూడిపోయిన బావులు ఆనవాళ్లు అగుపడుతూ వున్నవి. వూ
రికి యీశాన్యమందు దేవాలయం మట్టువలె విస్తరించి యిటుకరాళ్లు మన్ను
దిబ్బ వున్నది. అక్కడ విగ్రహం లేదు. లింగం లేదు. పూర్వమందు శివాల
యమో విష్ణాలయమో నిర్ణయించడానకు ఆకారం చిక్కలేదు. యీ
చిటికెనేని వాండ్లపట్నం పాడు అయ్యేలోగా యీపట్నానకు వుత్తరం
అరపరువ్వ దూరమున పినాకిని తీరమున పేరూరు అనే గ్రామం నెగడి
వుండెను. యీ చిటికెనేనివాండ్ల పట్టణం పాడు అయిన తరువాత మరి
కొన్ని దినములు గడిచిన పిమ్మట ప్రతాపరుద్రమహారాజులవా
రి యేలుబడికి పూర్వం జైనరాజుల రాజ్యభారం చేస్తూ వున్నప్పుడు.
పైన చెప్పిన పినాకిని నదీ తీరమందు వున్న పేరూరు గ్రామంలో వుండే
టికింగులు అనే కాపవాడు యీ గ్రామానకు దక్షిణ భాగమందు పాప్ప

1 కోసు దూరమున గ్రామనిర్మాణం చేసినాడు. అప్పుడుస్త శంప్రభుత్వం
చేసేవారు జైనరాజులు తూర్పువైపున శివకేశవ దేవాలయములు
రెండు నిర్మాణం చేసి ప్రతిష్ఠ చేసినారు గ్రామానుకు ఆగ్నేయంవైపున
పావుకోసు దూరమున గ్రామం కట్టినన్నగంగ అనేవాడు చెరువు త్రా
వ్వించినాడు. ఏరు దరిన శివకేశవ దే~~వాలయములు~~ వస్థానములు
వద్ద బుక్కరాయవాళ్ళ కన్నడ లిపి చాతవేసిన శిలాశాసనం నిల్వురాయి
వున్నదిగాని రాయి కేవలం శిథిలం అయిపోయినది. గ్రామం ఈ ప్రకా
రం రూపు అయిన తరువాత పినాకిని తీరమందు వున్న ఏరు పెన్నే
రూరు అనిన్ని ఈ ఏరు నదికి దూరంగా వున్నది గనుకె నున్న గంగ
అనేవాడు కట్టినది గనుక మనుమూర్ల ఇది గంగపేరూరు అని ప్రజలు చె
ప్పుకుంటూ వుండేవారు. చెరువు పేరు గంగ చెరువు అని చెప్పుకుంటూ
వున్నారు. ఈ ప్రకారం గ్రామం దినే దినే అభివృద్ధి అయి దేవాలయ
ములు యథావిధి కట్టళ్ల ప్రకారం పూజాపునస్కారములు
జరుగుతూ వుండేవి. తర్వాతను గంగరు దేవమహారాజులు
గారు రాజ్యభారం చేసేటప్పుడు ఈ గ్రామము మున్నయేలుకొని దేవా
లయములు యథావిధి మహోత్సవములు జరిగిస్తూ వుండిరి. తర్వా
తను ప్రతాపరుద్ర దేవమహారాజులు గారు కొన్ని దినములు యేలిన
పిమ్మట విద్యానగర సింహాసనా~~రూఢు~~ ధీశ్వరుండైన ఆరకాటి వీర
శ్రీ బుక్కరాయ మహారాయలు గారు ఆయన కొమారుడు హరిహ
రదేవరాయ మహారాయలు ఆయన కొమారుడు విజయదేవమ

ప్రౌఢదేవమహారాయలు గారు ఆయనకొమారుడు విజయదేవమహారా
యలు ఆయన తమ్ముడు రామచంద్రదేవమహారాయలు తరువాత విజ
యదేవమహారాయలు కొమారుడు ముమ్మడిప్రౌఢదేవరాయమ
హారాయలు ఆయనకొమారుడు మల్లిఖార్జున దేవమహారాయలు త
రువాత సాళువ నరసింగదేవ మహారాయలు తరువాత కృష్ణదేవమహారా
యలు రాజ్యభారం చేసేటప్పుడు వుదయగిరికిలోనైన శిద్ధవటం సీ
మలోగా పైన చెప్పిన రాజులు వేలుబడికింద చెల్లుతూవుండెను.

70 తరువాత వీర శ్రీ సదాశివదేవమహారాయలు రాజ్యపరిపా
లన చేసేటప్పుడు ఆత్రేయ గోత్ర సోమవంశోద్భవులయిన రామరాజుగారి
పౌత్రులయిన శ్రీరంగరాజయ్యగారి పుత్రులయిన రామరాజు గుత్తి తిరు
మలరాజయ్యగారు సదాశివదేవమహారాయలుగారు దక్షిణభుజా
శక్తులై యుండి రాజత్వం చేస్తూవుండినప్పుడు వారి అల్లుడు కా
శ్యపస గోత్ర సూర్యవంశోద్భవులయిన మాద్రాజుగారి పౌత్రులైన
అబ్బలరాజుగారి పుత్రులైన నాగరాజయ్యదేవమహారాజయ్యవా
రు తననాయంతరాముడు చెల్లే వుదయగిరికిలోనైన శిద్ధవటం సీమలోని
దేవదేవోత్తమ దేవతాసార్వభౌమ పతితలోకశరణ్య శరణాగతవజ్ర
పంజరుండైన దేవవేశ్యాభుజంగుండైన శ్రీ వంటిమిట్ట రఘునాయకుల
ము నిత్యనైవేద్యం అమృతపళ్లకు అంగరంగవైభవాలకు గోపురప్రాకారాలు
తేరు తిరునాళ్ల మహోత్సవాలకు సదాశివదేవమహారాయల ఆనతి
ని గంగపేరూరు గ్రామం మంయింగాగ్రామాన్ను చెల్లే చతుస్సీమలోనైన

పాలముసన్న ప్రథమద్వాదశిపుణ్యకాలమందు సహిరణ్యోదకదానధా
రాపూర్వకంగాను ధారబోసియిచ్చినారు. యిందుకు రుజువు యీప్ర
కారం వ్రాసిన శిలాశాసనం గంగపేరూరు గ్రామానకు తూర్పువైపున నిల్వ
పాతిననిలువురాయి బయలవున్నది. యీ గ్రామం తదారభ్యం వంటిమి
ట్ట శ్రీకోదండరామస్వామికి సదాశివరాయల తదనంతరమందు పెను
గొండదుర్గమందు వుండి రాజ్యభారం చేసేటి శ్రీరంగరాయలవారి యే
లుబడిలోనున్న తర్వాత చంద్రగిరిలో వుండి రాజ్యపరిపాలన చేసే
టి వీరవెంకటపతిరాయదేవ మహారాయడున్ను స్వామికి నడిపించినారు.
తర్వాత చిట్టివేలు సంస్థానీకులయిన మట్లరాజులయేలుబడిలో
నున్ను జాతిగా సాగిచ్చినడిచినది. తర్వాత ఆలంగీరు బాదశావత
ట్టునుంచి తురకె మీరుజుమలా అనేవాడు సిద్ధవటం సీమకు ప్రభుత్వా
నకు వచ్చి గ్రామం సరకారులో కలుపుకున్నాడు. అది పర్యంతరం గంగ
71 పేరూరులో వుండే శివకేశవదేవస్థానములు రెండింటికి భూస్వాస్థ్య
ములు నడుస్తూవుండేవి. తదారభ్యం దేవస్థానాలకు మాన్యాలు నడ
వడంలేదు. మీరుజుమలావారి తరువాత ఆరకాటి నవాబు సాదతు
ల్లాఖాం వారి తట్టు నరాజాకేసరసింగు రాజా బాఘత్తెసింగువారు సిద్ధవ
టం సీమ ప్రభుత్వం చేసినారు. తరువాత కడప నవాబులు మయాంజా
అబ్దుల్ నభీఖాం తరువాత అబ్దుల్ హమా మియ్యాన్ జాగీరు తరువాత
మోబిమియ్యాన్ యేలుబడిన యీశ్వర సంవత్సరం పర్యంతం మమ్మా
మియ్యాన్ భార్య మొదలుకొని శాలివాహనశకం ౧౭౧౯ విరాధి.

సంవత్సరం పర్యంతం వారు మళ్లీ మియ్యాన్ భార్య కరీం సాహెబ్ కి జాగీరున
డుస్తూ వుండెను. ఆయమగారు మానుకు దక్షిణాన్న వైపున పావుకోసు దూరమున
కరీం బీబీ సాహెబా పేట అని కట్టించినది. మసీదున్ను కట్టించినది. భా
వితవ్వించినది. బావిడి కట్టించినది పేటకు తూర్పు చెరువు గంగ చెరువు
అయిన కొమ్మునవారి వేవి కట్టించినది యిప్పుడు ఆయమ కట్టించిన పేట
బావిడి వావేవి ఖిలమై పోయినవి. మసీదు భావి దురస్తుగా వున్నవి. ఆమసీ
దులో వుండే ఫకీరుకు యిస్తత చీలు బాగాయతు సరకారునుంచి నేటి
వరకు నెలబడి కట్టింటికి వరవరో బాప్పునిన నడుస్తూ వున్నది. వికారినా
మ సంవత్సరం లాగాయతు శుభకృతు సంవత్సరం సరికి మూడు సంవత్సరా
లు బహాదూరు దౌలతులో మీరు సాహేబు బుచే దారిలో మళ్లైని
పట్నం జాగీర వ్యవహారం చేసినాడు. అటు తరువాత సాధారణ సంవత్స
రం సరికి టిప్పు సుల్తాను దౌలతు చేసినాడు. తరువాత మొగలాయి వి
రోధికృతు సంవత్సరం మాఘ అమలు మొదలుకొని పరిధావి సంవ
త్సరం మొదలుకొని ఆనంద నామ సంవత్సరం వరకు హాసదల్లీఖాను దుశి
ధవటంలో హూడా యేలినాడు. రాక్షస నళ సంవత్సరాలు రెండు అరబ అ
లామ సాహేబు యేలుబడి చేసినాడు. పింగళ కాళయుక్తి రెండు సంవ
త్సరాలు తిరుగా హాసదల్లీఖాను యేలినాడు. సిద్ధార్థి నామ సంవత్స
రం రాజా చందూలాలు యేలినాడు. రౌద్రి నామ సంవత్సరం కుంపినీ
72 యింగిలీజు బహాదూరు దౌలతు అయి ప్రమోద నామ సం॥రం వరకు
రాజ్యం యేలుతూ వున్నారు.

యీగ్రామంకిందమజరాలు

౧ గ్రామానుకుదక్షిణం కొత్తపల్లె మట్లరాజులనాడు కట్టించినాడు.

౨ మయానాకడపనవాబు అబ్దుల్‌నబీఖాంసాహేబులవారి శీమ అయిన తరువాతనుంచి బరాంసాహేబు అనేవాడు యీగ్రామం పారుపత్యం చేస్తూవుండి గ్రామానుకు తూర్పున అరపరువుదూరమునయిబరాంపల్లె అనేపల్లె కట్టించినాడు.

౩ తరువాతను మరినాలుగు సంవత్సరాలుకు భాకరాకాన్సుగారిని లకర్త్రీకర్తలుకదేశముఖగారితాలూకు సమాస్తారాఘవముకుందు అనే ఆయన గ్రామానుకు దక్షిణభాగమందుండే గ్రామస్థులను అడిగి కొంతభూమి శోత్రియం నిర్ణయించి తీసుకొని భావి తవ్వించి అతడు ముకుందపురం అనేపల్లె కట్టించినాడు.

ఆపల్లె యిరవై సంవత్సరాల పర్యంతం వారికి శోత్రియంగా జరిగినది. తరువాత సరకారుకు జప్తి అయినది

౧ యిట్లు

౨ సిద్ధార్థిసంవత్సరం చందూలాల్ యేలుబడిలో షంషుద్దీన అనే తురక సరకారు భూమికసబా గంగపేరూరు ఆయకట్టులోగా బీడువుండగా మక్తాకట్టె గుత్తగా కవులుకు తీసుకొని ఆభూమి వ్యవసాయార్థం రెండుయిండ్లకాపుసంసార్లను. ఒకటి తంబళవారియిల్లు రెండు మాలయిండ్లు వేరే పల్లెసమీపమందు మాలవాడ కొత్తమూడు యిండ్లు షంషాబాదు అనే పల్లె కట్టుకొనివున్నాడు.

73. యల్లమరాజు కొమారుడు మల్లు అనంతరాజువారి ప్రభుత్వంలో
గంగపేరూరు గ్రామానుకు నైరుతి భాగమందు చెరువు త్రవ్వించవలెను
అని పెద్దలను పిల్పించి చెరువుకు ఆవరణం అనువైనది దానికి మక్తా నిర్ణ
యించియివ్వగా వాండ్లు నాలుగు అయిదు తెగలవాండ్లు కూడి విస్తరించి
మంది చేర్చుకొని కొద్దిదినములలోనే చెరువు సాంతం చేసినారని అనంత
రాజు చెరువు చూడవచ్చినప్పుడు శింగనబోయుడు అనే గొల్లవాడు పె
ద్దలను రాజు నిర్ణయించిన మక్తా చాలా హెచ్చు అయివున్నది వాండ్ల
కు అంతగా యివ్వ అక్కర లేదు. అనిష్ఫల విఘ్నం తంచేసి బోధించగా ఆ
మాటలను రాజు అంగీకరించినట్లు అతడే వాండ్లను తెలిసి చెరువుకట్ట
మీద వెయ్యపోతూవున్న వేయివేయిన్నా యేనూరు మంటి తట్టతెచ్చి
శింగనబోయుడు అనే గొల్లమీద వేసినారు వాడు అందులో వాతమై
పోయినాడు. రాజు మనస్సు విరిగి స్నానం చేసి పోయినాడు గొల్ల
వాడిమీద పాడుభూగా మన్ను వేసిన తావు యిప్పటికి శింగనబోయని
దిన్న అని చెప్పుకుంటూవున్నారు. అంతట పెద్దవాండ్లు రాజు మీద అ
లిగితే చిత్తగిస్తూవుండగా ముజుమూరుకులకర్ణి జాతిలోనుండు వేదీ
గులు లక్ష్మప్ప అనే ఆయన ఆ పెద్దవాండ్లను సంతటి భోజనం చేసి పొమ్మ
ని వాండ్ల జనం అందరికి ఒకరోజు బత్తఖర్చుకు పూరాగా యివ్వగా
వాండ్లు భోజనం చేసి బాలవృద్ధి సొమ్ములు ఖాం ప్రంచుకోరాదని ప్రా
తిరుదక్షిణాంపై పునదగ్గెరనే ఒకరో చెరువు త్రవ్వినారు. దానిపేరు చిన్న

చెరువు అని చెప్పుతూ వున్నారు. మజయూరుపైకి ముకుందపురం అనే మజరా గ్రామపశ్చిమం ఆపత్తైమ ముకుందపురం కట్టుకట్టినప్పుడు. మవ్రజేమ జయూరు కరణం బాలయ అనే ఆయన ఒకటి చెరువు త్రవ్వించినాడు. అదియిప్పుడు కేవలం శిలమైపోయినది ఆ చెరువు పేరు బాలయ చెరువు అని చెప్పుకుంటూ వున్నారు.

74 యీ గ్రామమందు వుండే దేవాలయములు

—౨ ఊరికి పూర్వభాగమందు శివకేశవ దేవాలయములు రెండవ జూడు.

౧ యీ గ్రామానకు పశ్చిమ భాగమందు మవ్రజే పెన్నపేరూరు. పొలిమేర వున్న మహాశాచలం అనే పేరు చెందినామంకాలిగిన పోతుకొండపైన దేవాలయం తేని పోతుకొండరాయడు అనే యీశ్వర లింగమును వృక్షవిగ్రహములు గంగపేరూరులో వున్నవి. యీ దేవునికి వుత్సవాలను పూజాదికి భరణార్థంగా యీ గ్రామంలో మాన్యం నడుస్తూ వున్నది.

యీ గ్రామం భూమియందు పండే ధాన్యాదులు

వడ్లు

౧ సంబావులు ౧ పిశాణాలు ౧ సూదులు ౧ వంకెలు ౧ యర్రవడ్లు ౧ ములారి జల్లి ౧ వెలవడాలు ౧ మణికతాలు ౧ గరచపచ్చలు ౧ గోరిభాగాలు.

౧౦

౧ జొన్నలు ౧ రాగులు ౧ సజ్జలు ౧ కొఱ్ఱలు ౧ అరికెలు ౧ చామలు ౧ వుల్వలు ౧ పెసలు ౧ కందులు ౧ సామ్వలు ౧ ఆముదాలు

౧ గోధుమలు ౧ శనగలు ౧ అనుములు ౧ అలచందలు ౧ నీవివేరు
౧ ఆనపకాయలు ౧ గెనుసు ౧ వుల్లి ౧ యర్రగడ్డలు ౧ పసుపు ౧ గోగు
లు ౧ జనుము ౧ మిరియపుకాయలు ౧ కుసుంబా ౧ చెరుకుతో
టు ౧ అరిటికాటు ౧ కందపెండలం మొదలయిన విశేషములు కూర
గాయలు పవో అవుతున్నవి

75 యీ గ్రామం భూమిలో గా కొండలు లేవు.

గ్రామానకు అష్టదిక్కులయందు వుండే స్థలాలు.

౧ తూర్పు అరపర్వు దూరమున పెన్నపేరూరు పొలిమేరలో దిక్కో
నన్నసింహుల కొండ వున్నది.

౧ ఆగ్నేయం అరపర్వు మీద మచ్చుజేరాజగుడిపల్లె పొలిమేరలో
తిప్పయిలాకే శిద్ధవటం

౧ దక్షిణం పర్వు దూరమున వంటిమిట్ట గ్రామం యిలాకే శిధవటం

౧ నైరుతి నిఅరపర్వు దూరమున వంటిమిట్ట పొలిమేరలో వుండేదో
మలతిప్ప అనే కొండ వున్నది.

౧ పశ్చిమం అరపర్వు దూరమున శాకరాజుపల్లె యిలాకే శిద్ధవటం

౧ వాయువ్యం తుపాకిగుండు దూరమున పెన్నపేరూరు పొలిమేరలో
వుండే పోతుకొండ్రాయుని కొండ వున్నది

౧ వుత్తరం పావుకోసు దూరమున మచ్చుజే పెన్నపేరూరు యిలాకే శి
ధవటం
౧ ~~ధవటం~~, ౧ యీశాన్యం అరపర్వు దూరమున పెన్నపేరూరు వాలూ
తు భైరవుని తిప్ప అనే కొండ అవతల పినాకిని నది

* పెన్నపేరూరు *

కైఫీయతుమ ॥ పెన్నపేరూరు యిలాకె శిధవటుం మజరూరు
ములకర్ణి కొండయ నరసయ్య వుభయయులు వ్రాయించినది

శిద్ధవటుం క్షేత్రం యొకటి పంచక్రోశ మధ్యమందు శిద్ధ
వటేశ్వరస్థానుకు ఆగ్నేయ భాగమందు రెండు ఘడ్యల దూరము పూర్వ
మున అగస్త్యాశ్రమమయిన స్థలమందు వకసన్న కొండ కలదు సన్న కొండ
మునీరు బుగ్గ కలదు ఋషిప్రతిష్ఠ అయినది. నృశింహస్వామి కలదు
స్వయంవ్యక్తం ఆ బుగ్గనీరు వుత్తరంగా ప్రవహించి పినాకినినదిలో కలు
స్తున్నది నృసింహస్థానకు వాయువ్యం పావుకోసు దూరమున పినాకిని
నదీతీరమునను చోళమహారాజు నాడు కామాక్షిపురమని 36 యిండ్లు
బ్రాహ్మణ అగ్రహారం చేసినారు ఆ యగ్రహారము తూర్పున నది బద్దున
సన్న తిప్ప మీద యి వుత్తరువాహిని జయనరాజులు యేలుబడిన సద
రహా మొత్తమయిన దక్షిణాభిముఖముగా భైరవదేవాలయము వకటి
న్ని పశ్చిమాభిముఖముగా మరి వకదేవాలయమున్ను రెండు కట్టించినారు.
ఆ దేవాలయములలో అవి యిప్పుడు రిక్తముగా వున్నవి ఆ విగ్రహాలు
అనేక కాలము రూపుగానే వుండెను మరి కొన్ని యేండ్లు జరిగిన పిమ్మట వక
సమయమందు యవనేశ్వర్లు వుండె అగ్రహారసామీప్యమందున దేశ

తీరమున అనుష్ఠానము చేసుకుంటూ వుండగా అగ్రహారమందుల
గృహస్తులయినవారున్ను వారికి భిక్షలు మన్నించక మాధ్యాన్నకాలమందు
అగ్రహారమందు సర్వత్ర దేవతార్చనలు చేసినంతలు ఆయతీశ్వర్లు సూ
ర్యాస్తమయంని తీక్షించివుండి అంతట మనస్సుయందు చాలా విక్షేప
మును పొంది శపించి తేచిపోయిరి శాపదగ్ధంవల్ల మరికొన్ని దినములకు
అగ్రహారమంద విప్రజలకు జయం తప్పినందువల్ల అగ్రహారం దినేదినే
ఖిలమౌతూ వచ్చి మరికొన్ని దినములకు హతశేషులయినవారు వి
దేశగతులయినందున అగ్రహారంనెత్తపాడు అయినది ఈ ప్రకారంకొ
న్నినాళ్లు జరిగినతరువాత యీస్థానము ఉత్తరదేశమునుంచి జాతి
లోకాపు పేరయ అనేవాడు వచ్చి అగ్రహారనెత్తంమీద గ్రామంరూపు
చేసినాడు ఆ గ్రామంరూపు అయినతరువాత వానిపేరు సార్థకంగానున్ను
77 పినాకినినదీతీరమందువున్నది. గనుక మన్ను యీ గ్రామానకు సర్వత్ర పెన్న
పేరూరు అని వాడుకొనేవారు పూర్వపు అగ్రహారనెత్తమందు భూమి
బహుదినములనాటి పాడు వలెకనపడుతుంది. గ్రామనెత్తంమీద బత
హాళైగన్నడ శిలాశాసనము కేవలము శిథిలమయివున్నది. అందులో శో
ధించగా ॥ పరిమ॰ కామాక్షిపుర. శిద్ధవటుశీమ
॥ యీప్రకారం కనపడుతూ వున్నది కాని యేరాజు యొకరు పేరున్ను
యీశాసనము క్రియాపదములున్ను తెలియ పడలేదు. పెన్నపేరూరు
గ్రామంరూపు అయిన పిమ్మటు జయనరాజులు యేలుబడితదనంతర
మందు బీరుగంటి ప్రతాపరుద్రుడు. మొదలయినరాజులనాడే మితరు

వారి విద్యానగర సింహాసనాధీశ్వరులయిన వీర(శ్రీ) బుక్కరాయమహా
రాయలు మొదలయిన రాజులు యేలుబడిలో (శ్రీ) కృష్ణరాయలు వారి యే
లుబడి పర్యంతమున్ను శిద్ధవటం శీమలోకి చెల్లుతూవుండేది.

తరువాత వీరసదాశివదేవమహారాయలు రాజ్యభారం
చేసేటప్పుడు. యీగ్రామం వారిసంబంధులైనరాజులకు పు వస్తే..
గియిచ్చినట్లున్ను ఆరాజు (శ్రీ) బంటిమిట్ట కోదండరామస్వామికియి
చ్చినట్లున్ను వేసినది శిలాశాసనము. యీవూరు పైకిమజరా తెప్పట
వారిపల్లె గ్రామం పశ్చిమభాగమందు చింతవనములో యదువగంగమ్మ
అనే దేవత యొక్క దారుమంటపం యెదుటవున్నది ఆశాసనముల అక్ష
రములు కేవలమున్ను భిలమయిపోయినవి అయినకొంచం అస్పష్టంగా
కనపడుతూవున్నది. ॥ .... విజయనగరమందు రత్న
సింహాసనారూఢుండై పృథివీరాజ్యం చేయుచుండగాను........
... బంటిమిట్ట రఘునాయకులకు .... ఆపస్తంబసూత్ర
యజుశ్శాఖాధ్యాయులయిన సోమవంశోద్భవులయిన, ...
మహోత్సవాలకు ...... చిన్నపేరూరు దానధారపురస్స
రంగాను ధారబోసియిస్తిమి. అనియీ ప్రకారం వ్రాశివున్నది. శాస
నాక్షరములు కేవలమున్ను శిథిలమైపోయినందువల్ల శాలివాహనశ
కం. సంవత్సరమున్ను ధారబోసియిచ్చిన రాజు పేరున్ను తెలియలేదు.
తదారభ్యమున్ను మట్లరాజులయేలుబడిలో సరకారు దాఖలా అయ్యే
పర్యంతమున్ను గ్రామం కోదండరామస్వామికి జరిగినది మట్లరా

జులు యేలుబడిలో సరకారు దాఖలా అయి శిధవటం శీమకింద చెల్లు
78 తూవుండేది. తర్వాత తురకాణ్యం ప్రబుత్వం అయిన తరువాత మీరుజా
లా తర్వాత ఆరకాటు నవాబు సాదుల్లా ఖా వారి తట్టునుంచి రాజా దేస
రసింగరాజా ఫత్తే సింగువారి నాడు నల్లమయాణా కడప నవాబు అబ్దుల్ నబి
ఖాం లోగాయతు అబ్దుల్ అమ్మిమియ్యా జాగీరులో నున్న తర్వాత అబ్దుల్
మజీదు ఖా తర్వాత పెహాబాహుమియ్యా తరువాత హాతిము ఖా యేలుబడిలో
తారణ సంవత్సరం వరకు శిద్ధవటం లోకి చెల్లుతూవుండేది. తారణ సంవ
త్సరం నవాబు అలీ షాలి ఖా వారి సర్కారు వీరు జాదవారికి జాగీరు ఇచ్చినారు.
దుర్ముఖనామ సంవత్సరం వరకు జాగీరు నడిపి అంతటు తకీరు చేసి సరకారు
దాఖలు చేసుకున్నారు. వికారి సంవత్సరం వరకు అవే ఖా యేలుబడిలో
జరిగినది. అంతటు బాహాదరు వచ్చి శీమ ఆక్రమించుకున్న తరువాత
సాధారణ సంవత్సరం వరకు బాహాదరు టిప్పుసుల్తాను యేలుబడి కింద
శిధవటం లోకి చెల్లేది తర్వాత శిద్ధార్థి సంవత్సరం వరకు మళ్లి మొగలాయి
వారి కింద హాపేజు బనగాని పల్లె అసదల్లీఖాం తరువాత అరప్పు అమీ
నుసాహెబు తర్వున పింగళ కాళయుక్తి సంవత్సరములు బనగానిపల్లె
అసదల్లీఖాం శిద్ధార్థి సంవత్సరం రాజా చందూలాలా బాహాదరు వారి త
రఫున శిధవటం లోకి చెల్లుతూవుండేది. రౌద్రి సంవత్సరం లోగాయతు
శాలివాహన శకం 1723 ప్రమోదూత సంవత్సర ఆశ్వీజ శుద్ధ 2
శుక్రవారం సరికి కంపిణీయి. గిరీజు బాహాదరు వారి యేలుబడిని శి
ధవటం తాలూకు కింద చెల్లుతూవుండి యిలాగాలమం కింద చెల్లె మజు

రాలు

౧ నరసన్నపల్లె ౧ దొతురాంపల్లె ౧ వెంకటయపల్లె ౧ తప్పెటువాని పల్లె ౧ అనేది తురకవారి కసుబా దాఖలు ౧ వెంకటనారాయణయ్య కోటలు అనేది ఒక బ్రాహ్మణయిల్లు నాల్గు శూద్రయిండ్లు వేసినది. యిది కసుబా దాఖల.

౧ గ్రామానకు అష్టదిక్కులవున్న కొండలు గ్రామాదులు తూర్పు భాగం భైరవుని అప్పుడానికి ఆవల కోతులకొండ సగం యీవూరిది. సగం నురుమలూరిది. కోతులకొండకు ఆవల అరపరువున నురమలూరు ౨ కి

౨ ఆగ్నేయం పావుకోసు దూరాన కోననృసింహస్వామి కొండ యిందున ఆగ్నేయం రాజుగడిపల్లె కోటపాటికి పోయ్యేకనమకు ఆవల అరపరువున కోటపాటి గ్రామము.

79 దక్షిణము పాతికె పరువు నేలను గంగపేరూరు గ్రామము

నైరుతిని పోతుకారాత్రియని కొండ దిన్నె కలసిన ఆవల శాకరాజుపల్లెయీవూరి పొలిమేర సరిహద్దున రెండు పొలిమేరలకు అంటివున్న మేనుగలబోదు పశ్చిమాన అరపరువు దూరాన గొల్లపల్లెయీవూరి పొలిమేరకు చెరిసగం కలిసివున్న వెడిగలకొండ పరువున గొల్లపల్లె.

వాయువ్యభాగాన పినాకిని నది. ఆవల కసుబా శిధవటం యీవూరికి పరువున్నర.

ఉత్తరపార్శ్వం భూరిదరిన పినాకినినది ఆవలచెందువాయియా
పొలములో కలసిన వీరమారమ్మ పూర్వపశ్చిమం కొండ.

ఈశాన్యభాగమందున దగ్గరనే పినాకినినది ఆవలచెందు
వాయి అనే గ్రామం అరపరువున వున్నది

తూర్పుసామీప్యమునే పినాకిని నదీ తీరమునే సన్నతిప్ప
మీద విగ్రహములు లేని దేవాలయములు రెండు

గ్రామంలో బచ్చాలమ్మ అనే గ్రామదేవత పాడు అయిన దేవళం
ఆగ్నేయానకో నన్న సింహాసాలమ(శ్రీ)యా విగ్రహం కాదు. ఆల
యం కద్దు. ఇందును యీ పూరుమాన్యం నడుస్తూవుంది ప్రాజకద్దు

గ్రామంపైకి మజరా తప్పెటవారిపల్లె పశ్చిమం చింతవనంలో యే
రువంగ గ్రామదేవంతె కద్దు మాన్యం నడుస్తూవుంది

ఈగ్రామానపండే ధాన్యాదులు

౧ జొన్నలు ౧ సజ్జలు ౧ కొఱ్ఱలు ౧ ఆరికెలు ౧ శనగలు ౧ పుల
వలు ౧ కందులు ౧ పెసలు ౧ ఆముదాలు ౧ నువ్వులు ౧ అలచందలు
౧ అనుములు ౧ ఆనుగులు మిరపకాయలు

సిద్ధవటం తాలూకు

^ కైఫియతు మఫ్హజే మూర్తలూరు యిలాకే సిద్ధవటుము

^ మౌజే సమళ్లగొంది యిలాకే కొత్తూరు పాయకట్టు తాలూకే సిధవటుము. సోత్రియ అగ్రహారము.

* మూర్తలూరు *

81 కైఫియతు మఫ్హజే మూర్తలూరు యిలాకే సిధవటుము. మౌజే మజకూరు కులకర్ణి ఆరువేల వారు అయ్యనివన్నగరుదారెడ్డివారు వ్రాయించినది.

శ్రీశైలమునకు దక్షిణపు పద్వారమైన సిద్ధవటమునకు పూర్వభాగమందునను. మూడు కోసుల దూరమున పినాకినినదీతీరమందు దక్షిణభాగమందు మూర్తిగిరి అనే పర్వతము కలదు. యీపర్వతముపైన ఒకె మూర్తీశ్వరలింగము ప్రతిష్ఠించివున్నది. అందుకు తూర్పు

పైపున శక్తిరూపమైన ఒక శిలా విగ్రహం ప్రతిష్ఠించి వున్నది. అవిపూర్వ
ము అందుయీ స్థళము జనపదము కాకుండా మహారణ్యమయి బహుశా
శ్రమములుగా వున్నప్పుడు బ్రహ్మమానసపుత్రుడైన నారద ప్రతిష్ఠి
తమైనవి. అని స్థలజ్ఞులు చెప్పుతుంటూ వున్నారు ఆ దేవస్థానములవద్దను
శాసనములు వ్రాసి వున్న శిలలు యేమిన్నీ రుజువు కనబడలేదు. తరు
వాతను పొత్తపినాటి సీమ యేలుతూ వున్న మల్లరాజువారు కూర్మగిరి
దర్శనార్థమై వచ్చి శిలాఖోదాణము చేసి అందుపైన వున్న యీశ్వర
82 లింగమున్ను అమ్మవారి విగ్రహమున్ను చూచి యిది మహాస్థలమని తె
లిసి పూర్వమున లింగమున్ను విగ్రహమున్ను ప్రతిష్ఠా కాలమందు
అమరించిన సన్నశిలా మండపములు విడిపించి విజృంభణముగా ఆలయ
ములు కట్టించినారు. ఆ దేవస్థానములు నుపూజ పునస్కారములు ము
దలైన సమస్తవుత్సవములు జరిగే నిమిత్తమై కూర్మగిరి అనే పర్వతముకు
పూర్వభాగమందు గ్రామము నిర్మాణము చేయించినారు. ఆ గ్రామా
నకు కూర్మిలూరు అని నియామకము చేసినారు ఆ గ్రామానకు చుట్టు
పట్టున అరణ్యమునరికించి పొలం యేర్పాటు చేయించినప్పుడు రెడ్డి
కరణాలు ములు మొదలైన ఆయగాండ్లను యేరుపాటి చేసి వారికి
స్వాస్థ్యములు నిర్ణయించి శేషించిన భూమికి నగరికి అప్పనే యిచ్చే
టందుకు నిర్ణయించి అందుకొంత భూమి దేవునివుత్సవములు జరగ
గలందులకే నిర్ణయించి యిచ్చినారు. ఆ పర్వతముకు దక్షిణభాగమందు
సామీప్యమునన్నే నాగవరపు యల్లమ్మ అనే దేవత దేవాలయం గల

మస్తులు కట్టించినారు. గ్రామానకు తూర్పువైపున ఒక కొండవున్నది అందు మీందను గ్రామస్థులు పోచేలమ్మ అనే దేవతను ప్రతిష్ఠ చేయించినారు. అందుచేతను ఆతిప్పపేరు పోచేలమ్మతిప్ప అని జనాలు వాడుకుంటూ వున్నారు. మరికొన్ని దినములు గడచిన పిమ్మట గ్రామమునకు జయం తప్పి ముకటుండ అగపడి వృజాడు అయినందునను గ్రామనేత్రముపాడు చేసి పోచేలమ్మతిప్ప

గ్రంధ పాఠవము (83 మొదలుకొని 88 వ పేజీవరకు

3-7-45

89 శ్రీమాన పినాకినినదీ తీరమునను పాడు అయిన దేవాలయము వద్దను జయశాసనం నెల్లూరి నల్లసిద్ధరాజు దేవచోళమహారాజులుగారు వాలయించిన శిలాశాసనం శకం ౧౧౮౧ నెయ ప్రమాది సంవత్సరమందు మాఘ శు ౧ లు దివసమున తారీఖున వ్రాసివున్నది.

తరువాతను గజపతి రాజుగారు రాజ్యభారం చేసేటప్పుడు వారి వద్దను సేనాపతి గంగయదేవమహారాజులు యీ శీమ ప్రభుత్వము చేస్తూ వుండిరి. యిందుకు రుజువు శిథిలమైన తాలూకాలోదు వున్నారు. . . . మనుజేమయిలదురూరు గ్రామములో శాసనములు

దిశతం ౧౧౮౧ అగునేటి సిద్ధార్థి సంవత్సరము పుష్య శు ౧౧లు తారీఖున వ్రా
సివున్నది. యిదిగాక గంగరాజు వారి శాసనమే ఒకటి శిధవటమునకు
రెండు పరుగుల దూరమున వాయువ్యమువైపున వున్న బొల్లేటి గ్రామం
వెలపటినున్ను సిద్ధేశ్వర దేవాలయములో శాసనము వున్నది.

తరువాత ఒరంగల్లు ప్రతాపరుద్రుని వారు రాజ్యభారం
చేసినప్పుడు యేలుకున్నారు. తరువాత మూ విద్యానగర సింహాసనాధి
శ్వరుడైన ఆరవేటి వీర శ్రీ బుక్కరాయ మహారాయలవారి యేలు
బడి మొదలుకొని వీర శ్రీ సదాశివదేవ మహారాయలు వారు యేలిన
పర్యంతమున్ను తరువాతను మట్లరాజులు ప్రభుత్వము యెల్ల
మరాజుగారు. శిధవటము శీమ కట్టుమే పర్యంతమున్ను వుదయ
గిరి రాజ్యములకు లోనైన శిధవటము శీమలోకి చెల్లుతూవుండేది.
10 సదాశివదేవ మహారాయలు వారి తరువాతను శ్రీరంగరాయలువారు
ఆరు సంవత్సరములు రాజ్యభారం చేసినప్పుడు వారి కింద శిధవటము
శీమలోకి చెల్లినది. తరువాతను వీర వెంకటపతిరాయదేవ మహారా
యలవారు రాజ్యభారం చేసేటప్పుడు శిధవటము శీమ ప్రభుత్వ
ము చేస్తూవున్న కం ద్రాజు తిరుపతిరాజు గారి వుభయులను జ
యించి మట్లయెల్లమరాజు గారు శిధవటము తాలూకా యేలినప్పుడు
వారి యేలుబడిలోనే గ్రామం [illegible] జరములవలన గ్రామము
పాడు అయిపోయినది

తరువాతను ఆర్కాటు నవాబు సాదుల్లా ఖానువారు శిధవటము తాలూకా ప్రభుత్వము చేస్తూ వుండినప్పుడు శాలివాహన శకవరుషంబు ములు ౧౬౩౨ మన్మథ సంవత్సరము సన ౧౧౧౯ ఫసలీలో వుదయగిరికింద చెల్లించురుని శిధవటు ముశీమ అమలుదారి చేస్తూ వున్న టిపువంట్ సైదు ముస్తఫా అనే తురకజాతిలో శ్రీవైష్ణవులు చక్రవర్తుల కృష్ణమాచా ర్యులు అనే ఆయనకు నేమళ్లగొంది అనే గ్రామము ఇనాము శ్రోత్రి యముగా నిర్ణయించి ఆ గ్రామము ముకు గానువారు సర్కారుకు సాలుబ సాలు ఆ గ్రామ మామూలు మనుష్యు చిట్టి వేసిన ముస్తాజర్లైన మట్లవారికి యిచ్చే కావలి రుసుములు శివాయి సర్కారుకు యూటా అపరంజి చక్రా లు అనగా అపరంజి పదేశిరూకలకు మారేవి ౬౦ అర్వై చక్రాలు చె
91 ల్లించి గ్రామం బస్తీ ఆబాదు చేసుకొని అనుభవించుకొమ్మని ఆప్రకా రము దస్కతు మొహరులో రూడా సైదు ముస్తఫావారు సన్నదు వ్రా యించి యిప్పించినారు. యీ యగ్రహారీకులకు బాహానది ఒడ్డున బల్లవాళాపల్లె అనే అగ్రహారమందు. ఒకవృత్తి వున్నందున నేమళ్ల గొంది చక్రవర్తుల కృష్ణమాచార్యులవారి మనవడు శ్రీనివాసా చార్యులు అనే ఆయన బల్లవాళాపల్లెలో ఒక యిల్లు కట్టుకొని వుండ గా ఆయన వద్ద సదరహా సనదు వుంచుకు నివుండగా ౧౭౨౬ శాలి వాహనశకం రక్తాక్షి సంవత్సర ఆశ్వీజ శు ౧౦ నాడు బాహానది ప్రవాహా ము వల్ల విస్తరించి నీరు వచ్చి ఒడ్డుపైన వుక్షి చికి బల్లవాళాపల్లె గ్రామం లోకి రాగా ప్రజలు కొందరు ప్రాణాములు రక్షించుకొన కొండ యెక్కి


నారుగాలిమంతమాను కొట్లాలులో సర్వస్వా-పారములు మేరు
నప్రవాహాములలో కొట్టుకపోయినవి. అప్పుడు పదరవాడు పసదున్న
పోయినది. అని అగ్రహారీకులు చెప్పినారు.

సన్నదుల మోజెబు యిస్తకజాలు తాగాయతి మయా
నాకడపనవాబులు అబ్దులనబీ ఖాను వారి యేలుబడిలో తాగా
యతి A.D. 1779. శాలివాహనశకము. ౧౭౦౧ వికారి సంవత్సరము
పర్యంతము నవాబు అలింఖాను వారి యేలుబడి ఆఖరు అయ్యేన్న
పర్యంతమున్ను జరిగినది.

తరువాతను శార్వరి సంవత్సరము మొదలుకొని సాధా
92 రణ సంవత్సరము వరకు బహాదూరు టిప్పుసుల్తాను యేలుబడిలో
ను అగ్రహారీకులచేతను నెమళ్లదిన్నె గ్రామ శ్రోత్రియముగాను యా
టానున్న పంటలో మోడిని గళ ౩/౧౨ తీసుకొనేవారు. తరువాతను విరో
ధికృతు సంవత్సరము మొదలుకొని సిద్ధార్థి సంవత్సరము వరకు మొ
గలాయి గోలకొండ నిజామల్లీ ఖానుడు వారి యేలుబడిలో అగ్ర
హారీకులచేతను యాం .... ను పంటలో మోడిని గళ ౩/౧౨ అగ్ర
హార శ్రోత్రియముగాను తీసుకుంటూ వుండిరి తరువాతను దేశ
ముకంపెనీయింగ్లీషు బహాదూరు వారికి స్వాధీనము అయిన త
రువాతను రౌద్రి సంవత్సరము లాగాయతు శా॥ శకం A.D. 1865
౧౭౮౭ క్రోధన సంవత్సరము పర్యంతమున్ను పదమూడు కం. రేరా
యిమాకలు మామిళ్లరవాలెలు . ౬౧॥ ప్రకారం వసూలు చేసుకొని

అగ్రహారము యధాప్రకారముగానే నడిపించినారు.

అంతటు తాయువారు మొకరరు చేసిన తరువాతను అ
ద్వేయ సంవత్సరములగాయతు ఆదేప్రకారం శా॥ శకం ౧౭౨౩
ప్రమోదూత సంవత్సరం వరకున్ను అగ్రహారము సేత్ర(అ)యము
నడిపిస్తూ వున్నారు.



౧ కైఫియత్తు పాయకట్టు
కసుబే మౌజే కొత్తూరు తాలూకె శిధవటం
— ౨ మౌజే మజకూరుపైకి మజకూరం పాశెము.లు పోర్లిప
లైపల్లెగుంటు సవాసు
3

* కొత్తూరు. *

కైఫియతుపాయకట్టు కసుబే కొత్తూరు గ్రామకరణం ఆరువేల వారు పెదఅప్పయ్య బిన అప్పయ్యవుభయులు వ్రాయించినది.

శ్రీశైలమహాక్షేత్రమునకు దక్షిణపుద్వారమైన శిధవటేశ్వరుని మహాస్థానమునకు పూర్వభాగమందు పదికోసుల దూరమున పినాకినినదికి దక్షిణభాగమున పర్వతవేష్టితమైనయు రణ్యములు వుండగా పూర్వమునను యీ భూమియందు మహారుషుల సంచారము మాత్రమే కాని మానవసంచారం లేకుండా వుండెను

వైవస్వతమనువు యొక్క యిర్వైయెనిమిదోవ

వాయుగమందు కలియుగములో కొన్ని దినములు జరిగిన తరువా
తను యీ సాంప్రాప్తమయిన అరణ్యము సామాన్య జనపదములు
అయిన వెనుకను. యిక్కడికి పశ్చిమరాజ్యము నుంచి జాతిలో పాక
నాటి కాపు లంకయల్లారెడ్డి అనేవాడు అక్కడ ధ్యానం అయినందు
వల్లను నిభావు చేయు తోక కుటుంబసహితముగా తెచ్చి వచ్చి పైన
చెప్పిన అరణ్యమధ్యమందుకు వచ్చి చూడగా యీ స్థలమున
దీతీరము. న్ని సాంప్రాప్తమందు పర్వతములు వున్నందున తృణకాష్ఠ
సమృద్ధి అయి వున్నందున ఆస్థలం సౌఖ్యకరమై యుండునని తోచి అ
రణ్యమధ్యమందు ఒక కొట్టం వేసుకుని కుటుంబ ములో నివా
96 సం చేసుకుని వుండి తన ఆసరాను. మరిన్ని కొందరు పశ్చిమదేశస్థులను న్ని
యీదేశస్థులనున్ని తాను వున్న స్థలమందుకు రప్పించి అంతా
నున్ను అక్కడ కొట్టాలు వేసుకొని వుండి కొంత అరణ్యము పోడుసరికి
పొలం చేసిరి. అప్పుడు యీసీమ నెల్లూరిసీమలోకి అడక్కమై వుండేది.
గనుకను నెల్లూరి సింహాసనస్థులయిన చోళమహారాజులవారికా
ర్యదక్షులైన వారికి యెరుక అయ్యే కొరకు వారివద్దికి పోయి భేటీ అయి
అరణ్యమధ్యమయిన స్థలమందు కొన్ని కొట్టాలు వేసుకొని పది
యిండ్లు సంసార్లము పశ్చిమరాజ్యము నుంచి వచ్చి నిలిచి వున్నారము. కొ
లుపారిస్తే అది ఒక పల్లె చేసి అందు కింద పోడు కొంత పొలం యేరు
పాటు చేస్తున్నారమని మనివి శాయగా ఆప్రకారముగానే రెండుమూ
డు సంవత్సరములు దనుకా ఆపల్లె కింద యేరుపాటు చేసిన పొలాన్ని

దివాణము కానుక అడగమని కౌలు పాలించినారు. అటుపిమ్మట
పాడు నరికి పొలం చేసిరి. ఆపల్లె పేరు కొత్తూరు అని ప్రజలు వాడుకు
నేవారు. కౌలు ప్రకారము జరిగిన తరువాతను ఆపల్లె కింద అదివరకు
ఏర్పాటులు అయిన పొలాలను తగినట్లుగా నగరికి కానికె నిర్ణ
97 యించుకొనిరి యీ ప్రకారం నడుచుకుంటూ వుండగా వుత్తరదేశ
ములనుంచి జాతిలో ఆరువేలవారు లింగరాజు అనే ఆయన వుత్తరదేశ
మునుంచి వచ్చినె ల్లూరి రాజుల్ని ఆశ్రయించుకొని వుండగా యీ శీమ
ప్రభుత్వం చేసేవారు సదరహా లింగరాజును వెంటపెట్టుకొని వచ్చి కొ
త్తూరు గ్రామమందు కరణీకధర్మం అయిన తెచ్చి వారసూ దివాణపు
కరిణీకవాతవులో గ్రామస్తులైన వారిలో కూడా వుండమని ఆయన
కు గృహాలు కట్టియిచ్చి మాన్యములు యిచ్చి నిలిపెను తరువాతను గ్రా
మానకు దేవాలయంలేకుండా వుంటే అప్రశస్తముగా వుంటున్నది. ఆ
నిగ్రామానికి దక్షిణంవైపున కోదండరామస్వామి దేవాలయము ఒ
కటిన్ని ఆగ్నేయభాగమందు బాలబ్రహ్మేశ్వరుడనే యీశ్వరుని దే
వాలయము ఒకటిన్ని యిటుకలతో కట్టించి గ్రామానను మాన్యము
లు యిచ్చియు ధావిధిగా పూజపునస్కారములు జరిగిస్తూ వుండిరి
దురన్యాయం వల్ల వుత్సవ విగ్రహములు వుభయదేవాలయములలో
కన్ని పోయించి వుత్సవములు సాగిస్తూ వుండిరి. యిప్పుడు కోదండరా
మస్వామి వుత్సవములు ఏమైపోయినవో యిప్పుడు లేవు. బాలబ్ర
98 హ్మేశ్వరుని దేవాలయంలో వుండే వుత్సవములు సోమశిలయీశ్వరు.

నిదేవాలయంలో అర్చకులవశానవున్నవి.

యీదేవాలయములురెండింటికిన్నియిరుపైకుంటలు మడి అంతే చేనున్నూ ఆదినిధారాగ్రహితము గాయిచ్చివుండిరి.కరణం లింగంరాజు గారిమానకువుత్తరంపైపున కుంటకట్టించినాడు యిప్పుడు న్నూదురస్తుగావున్నది.దానిపేరులింగరాజు కుంటఅని జనులువాడు కుంటూవునారు. ఆకుంటవద్దవరిపైరు.కొద్దిగాపండుతున్నది.యిటు తరువాతమరికొన్నిదినములు గారిమస్తుడు వెంగళాయ అనేవాడు గారిమానికియీశాన్యభాగమందు.అడవినరికిపల్లెకట్టినాడు. అక్కడపదిమందిసంసార్లుచేరి.వుండిరిగనుకఅదివెంగళాయపల్లె అని చెప్పుకోబడి వారిగారిమముకిందమజరాలయినడుస్తూవున్నది. ఆపల్లెలోమంగన అనేవాడు.పల్లెకుయీశాన్యభాగమందు.కుంటత వ్వించినాడు.అదిమంగనకుంట అనిచెప్పుకుంటునార్లు.యిప్పుడుపి కస్తుఅయిపోయినది.యిదిగాకవెంగళాయపల్లెకురాకట్టుభావులు
99 కుంటలుమరేమిలేవు. పల్లెకువుత్తరంపైపునపినాకినినదికిదక్షిణభా గమందు ఒక బంతతోపుగారిమస్తులు వేయించినారు.ఆతోపులోదే రులు అనే శిలావిగ్రహములు వుంచిపూజలుచేసేవారుగనుకఅదిదే రులతోపు అని చెప్పుకుంటూవున్నారు. కొత్తూరిగారిమానికి ఆగ్నేయ భాగమందుబిట్రవేలువాలూకుపైకిమూటాలమఱ్ఱిఅనేగారిమానికి యెముగ వనుంచిబతకొండవాగనీరుప్రవహించికొత్తూరిపాడి వరిమడికివస్తున్నది. వేసవిదినములలోప్రవాహంనిలిచియక్కడెక్క

డమదుగులలో మాత్రం నీరునిలిచివుంటువి. మజరా వెంగళాయపల్లె కు ఉత్తరభాగమందు కొండదరినుంచి కళ్లవాగు అనేది వచ్చి వర్షాకాలములయందు. ఆనీరు కూటాల మర్రివాగున కలుస్తున్నది. కొత్తూరికి దక్షిణంవైపు వునఘడియ దూరమున యీ ప్రాంతిభూమిలోనే వ్రాత కొండ అనే కొండదరిన బుగ్గతికోన అని ఒకకోనవున్నది. ఆకోనలో నుంచి ఒకవాగు వర్షాకాలములయందు. నీరు ప్రవహించి కూటాల మర్రివాగులో కలుస్తున్నది. కూటాలమర్రివాగున వచ్చే నీరు

100 పినాకినినదిలో కలుస్తున్నది. యీవంకను కొత్తూరి ఆగ్నేయ భాగమందు. అరపరుగుదూరమున మట్టను అడ్డముగా ఉత్తరదక్షిణం ఆనకట్టవేసి వంకను పాయ్యే నీరు కొత్తూరి మాగాణికి కాలువను పొలాలను మళ్లిస్తున్నారు. గనుక ఆనీరు మళ్లీ ఆ వంకను తూర్పున వున్న మాగాణికి పోతున్నది. ఆపొలంనుంచి పశ్చిమంవైపున వున్న మాగాణి పొలానను వంక వైపున బారుదోనెలు వేసి ఆదోనెలు మీద నీరు తెచ్చి పశ్చిమంవైపు మాగాణికి కట్టి పైరు పండిస్తున్నారు. ఆదోనెలకాలువ మరమ్మతులను సర్కారులోనుంచి మజరాయిబ్బికాముగారి చేయిస్తున్నారు. యీలాగుంటె వంకలనీరు ఆసరానుంచి పదిట పర్యాయములు ఎక్కగా అవుతూ వచ్చి గ్రామంయందు ప్రజలనున్నూర్లి సమీపమందుల అరణ్యమున ప్రజాసమృద్ధి అయివున్నందున కాపులు విస్తారముగా అరణ్యం ఛేదించి గ్రామాన పొలం ఆవరించినారు. గ్రామం రూపు అయినది. మొదలు కొంది దవులు విస్తరించినది. నెల్లూరి సింహాసనస్థులైన చోళదేవమహారాజులవారి యేలుబడిన నెల్లూరుసీమలోనికి చెల్లు

తూ వుండెను. చోళమహారాజులతరువాత ఓరంగల్లు ప్రతాప
రుద్రదేవమహారాజులుగారి యేలుబడినయెల్లాగ్రామానికి
101 దక్షిణభాగమందు పరుగు దూరమున పెద్దయ్య అనే కాపు పల్లెకట్టు
కున్నాడు. అది పెద్దయపల్లె అని చెప్పుకుంటూ వున్నారు. వాళ్లకొత్తూ
రికి మజరా అయి వున్నది

ప్రతాపరుద్రదేవమహారాజులవారి యేలుబడిమొ
దలుకొని యీ గ్రామము వుదయగిరి రాజ్యానికి లోనైన శిధవటం
లోకి చెల్లుతూ వుండెనని నీ కొత్తూరు పట్టు పూర్వం. పోగూరు, వాక
మడనె మళ్లగొంది యీ అయిదు గ్రామములకున్ను దక్షిణమై వున
పూర్వభాగమందున్ను పశ్చిమానను పర్వతములు వేష్టితమై వున్నవి
గనుకను వుత్తరభాగమందు పినాకిని పూర్వవాహినిగా ప్రవహించు
టవల్లను పైన వ్రాసిన అయిదు గ్రామములున్ను ఒక గెడ్డను వున్నట్టుండు
టవల్లను యీ అయిదు గ్రామములున్ను ఒకపాయకట్టు అని వాడు
కోబడ్డది. ఆ అయిదు గ్రామములలోను కొత్తూరు గ్రామమందు
విస్తారించి సస్యములు అయ్యే భూమి కలదు. వరిమడి ఆకుతోట
లు పసుపుతోటలు అల్లము అరటితోటలు మరిన్ని యూరగాయ
లు. టెంకాయతోటలు పైరులు బాగా అవుతవి. గను గనున్ను గ్రామ
మానికి దవులు సదరహి అయిదు గ్రామములలోను యీ గ్రామమాన్ని
యజాఫా అయి వున్నందున కొత్తూరు గ్రామం ముఖ్యముగా సదరహి
గ్రామములు కొత్తూరిపాయకట్టు అని వాడుకోబడినది. అనిస్తల

జ్ఞాలు చెప్పుకుంటూ వున్నారు.

తరువాతను విద్యానగర సింహాసనాధీశ్వరులైన వీరశ్రీబుక్క రాయమహారాయలు మొదలైన రాజులు హరిహరరాయలు ప్రౌఢరాయలు విజయదేవరాయలు ముమ్మడి ప్రౌఢ . . . . రాయలు తరువాతను నరసింహరాయలు కృష్ణరాయలు అచ్యుతరాయలు యేలినారు. వీరసదాశివదేవ మహారాయలు సూర్యవంశపు రాజులయిన నాగరాజుగారికి వుమ్మడిగెయిచ్చివుండగా వారు యేలిరి. నాగరాజు అనే ఆయన సదాశివరాయలుగారు వుదయగిరిరాజ్యానకు లోబడైన సిద్ధవటం సీమజాగీరు యిచ్చినందున తాలూకు మజకూరు పైకి మవుజె ఒంటిమిట్ట మున్నగు గంగపేరూరు గ్రామములలో శిలాశాసనములు రుజువులు వున్నవి. ఆ గ్రామములు శ్రీ ఒంటిమిట్ట రఘునాథస్వామికి వుత్సవములు ౘగాను సదాశివరాయల ఆజ్ఞనియిచ్చినట్టుగాను శాలివాహనశకం ౧౪౮౧ శిద్ధార్థిసంవత్సర ఆషాఢశు ౧౨ తారీఖున వ్రాసి వున్నది.

103 విద్యానగర సింహాసనాధీశ్వరులయిన రాజులయేలుబడిలోను కలువాయి రంగారెడ్డి అనే కాపు నెల్లూరిసీమలో కలువాయి నుంచి వచ్చి కొత్తూరిలో కొన్ని దినములు కాపురం వుండెను. అప్పుడు ఆ రంగారెడ్డి కొత్తూరి గ్రామానికి తూర్పువైపునను మామిడివనం వేయించినారు. యిప్పుడున్నూ వున్నది. అది కలువాయి రంగారెడ్డి తోపు అని చెప్పుకోబడ్డది. వెంకటుల వెంకటరెడ్డి అనే కొత్తూరి కాపురంగా

రెడ్డిలోపునకు తూర్పువైపున ఒకమామిడి తోపు వేయించినాడు
దానిని వెంకటులవారితోపు అనివాడుకుంటూవున్నారు కొత్తూరికా
పురస్తుడైన పాతనాటి కాపు పోకలయల్లారెడ్డి అనేవాడు రంగారెడ్డిలో
పునకు తూర్పున మామిడివనం వేయించినాడు. అది పోకలవారితో
పు అని చెప్పుకుంటూవున్నారు. దీనికి పశ్చిమం కొత్తూరి కాపురస్తు
డు అబ్బువారు ముసలి అనేవాడు మామిడి చెట్లు చింత చెట్లు వనం
వేయించినాడు అదియిప్పుడు మూల అబ్బుముసలితోపు అని చెప్పు
కుంటూవున్నారు. కొత్తూరిగ్రామానికి ఆగ్నేయభాగమందు మూడు
పరుగుల దూరమున పర్వతమున మామిడికోన అనేది ఒకకోన కలదు. ఆ
104 కోనలో ఒకగుండం కలదు. ఆ గుండములోనికి పైనకొండ మీదనుంచి నీరు
వచ్చిపడుతున్నది. ఆ నీరుగుండానికి పశ్చిమం వైపునుంచి ప్రవహించికొంచ
దూరం వచ్చిపైన పాతశనకూటాలమ్మవాగులో వర్షాకాలమందు వచ్చి
కలుస్తున్నది. వేసవికాలములో మధ్యను గుండములోనుంచి కొంతదూ
రము వచ్చి అక్కడ యింకిపోతున్నది

ఆగుండానకు ఉత్తరంవైపున ఒక పడ వున్నది ఆ పడలో కం
లువాయి బాతలసిద్దప్ప అనేవాడు శిలలు కొన్ని శిద్ధులనే విగ్రహములు
చేయించి పంచలింగములు చేయించి ఆ పడలోను జయ సంవత్సర భా
ద్రపద శు ౧౧ లు దివసమందు ప్రతిష్ట చేయించి అక్కడ పర్వు అనగా ఆరా
శమేశములలో సంభ్రమం చేయించి బ్రాహ్మణులు సంతర్పణ చే
యించినాడు. యిందుకు బుజువు శిలాశాసనములు అదే పడలో వేటు

అంధుకు వ్రాసి వున్న శాసనము

౧ కలువాయి సిద్ధయ్య సర్వ సిద్ధుల సేయించినాడు. లకుమయ్య జగ్గమ్మ జయసంవత్సర భాద్రపద శు ౧౧లు కలువాయి చాకలి శిద్దే శమా మిడికోన రాయనికి . . . పంచవింగాలు పర్వ చేయించి అని యీ ప్రకారముగా వ్రాసి వున్నది.

యిదిగాక

105 ౧ స్త్రీ పురుష ప్రతిమెలు చెక్కి వున్న రాయి మీద వున్న శాసనం.

౨ సిద్ధయ్య సర్వ వీరి అల్లుడు చిన్నయ్య

౨/ రెండో రాయి స్త్రీ పురుష ప్రతిమెలు చెక్కి వున్నదానికింద వున్న శాసనం

౩ లకుమయ్య నాగ

మరి ఒక పురుష ప్రతిమ రాయి మీద శాసనము.

౪ సిద్ధబుద్ధయ్య

మరి ఒక పురుష ప్రతిమ పై శాసనము / రాయి మీద శాసనము.

౫ మంజులనాథుడు

మరి ఒక పురుష ప్రతిమె పై శాసనము.

౬ మేఘనాథుడు.

మరి ఒక పురుష ప్రతిమె గల రాయి పై వున్న శాసనము.

౭ సారంగధరుడు.

మరి ఒక ప్రతిమ గల రాయి పైన వున్న శాసనము.

గోరక్షకుడు.

యివి గాక యీ శిద్ధులవే ప్రతిమెల మధ్యను మామిడికో
నయ్య అని ఒక పురుష విగ్రహం శిలది వున్నది. ఆ సామీప్యమునందే ఒ
కల అమ్మవారి విగ్రహం శిలది వున్నది వీటిపైన వ్రాసిన ప్రకారం పేర్లు వ్రాసి
వుండలేదు

106 యీ ప్రతిమకు యెదుట వరసను వుత్తర దక్షిణముగా జానె
డేసి యెత్తర వుకలవి. అడుగున పాను వట్టములతో పంచలింగములు
ప్రతిష్ఠించి వున్నవి వాటికి యెదుట ఒక వృషభాకృతి అయిన ఒక శిల
నిలిపి వున్నది యీ పంచలింగాలు గల మామిడికోనపడలోను యిప్పు
డు కొత్తూరి గ్రామస్తులు ప్రతి సంవత్సరమున్ను చైత్ర వైశాఖమాస
ములలో యెప్పుడైనా ఒక దివసమందు. పరువు అనగా తాళమేళా
లతో సంభ్రమం చేసి లింగాలుకు అభిషేకం చేయించి బ్రాహ్మణా
సంతర్పణా చేయుచున్నారు కొత్తూరి గ్రామం కింద మజరా పెద్దయ
పల్లె కాపులైన కురుమలూరి బోడియద్దలయ అనేవాండ్లు పల్లెకు
వుత్తరభాగాన ఘడియ దూరాన ఆవులవనే రాళ్లమీద ప్రతి
మెలు చెక్కించి నిలిపినారు. దానిపేరు ఆవుల మాతె అని వాడుకుంటు
న్నారు అక్కడ మాతె వద్దను. సదరహు పెద్దయ పల్లెవాండ్లు నాల్గు అ
యిదు సంవత్సరములు. కు ఒకసారి తాళమేళములతో వీరదాణ్లే

107 పంబ జోళ్లతోనున్ను ఆవుల పరువు అనే సంభ్రమం చేస్తున్నారు.

కొత్తూరిగ్రామము. పూర్వము విద్యానగరపురాజులయేలుబడిన
ఒకతోత్సదారికి వృష్టిడిగెయిచ్చినట్లున్నూ అందుచేతనుయీ
గ్రామము తోత్తూరు అని చెప్పుకోంబడిలోవయినము కొన్నాళ్లు
తోత్తూరనివాడికెలో వచ్చి వుండెననిస్థానికజనులు చెప్పుచుంటూ
వున్నారు.

వీరసదాశివరాయలవారియేలుబడి అయిన తరువాతను
చంద్రగిరియందు వుండేటి వీర వెంకటపతి దేవమహారాయలు రా-
జ్యంయేలేటప్పుడు. వారి తట్టునుంచి కొండ్రాజు తిరుపతిరాజు గార్లు
వుభయులు శిధపటంశీమ తాలూకాగ్రామం ప్రభుత్వం చేస్తూవున్నంత
టులో చిట్టివోవిప మేస్తానీకులైన మట్లుయెల్లమరాజుగారు శిధవ
టంశీమ ఆక్రమించిన తరువాతను యెల్లమరాజుగారు ప్రభుత్వము
చేస్తూవుండగా గోపిదేసు నరసప్పనాయుడనేవాడు గొల్లవాడువు
త్తరదేశము నుంచి వచ్చి యెల్లమరాజుగారివద్ద వచ్చినొకరు అయి
108 వేమానతుచేస్తూ ముప్పైమందితో కొలువు మజరా చేస్తూవున్నాడు
ఒకనాడు యెల్లమరాజుగారు శిధవటంశీమయొకట-గ్రామములు
విచారణ చేస్తూ కొత్తూరిగ్రామానికి-వచ్చి అక్కడనివిచిగ్రామానికి
ఆగ్నేయభాగమందు కొండలు అడవులు వున్నస్థానమునకు వేటకొరకు
పైనమము తో పోగా నరసప్పనాయుడున్ను కూడాపోయినాడు. మూడు
పరుగుల దూరమున వుభయపర్వతములయొక్క మధ్యస్థలము
యందు వేటలాడుతూవుండగా అక్కడ ఒకకొండపడె హంటగాను.

న్నది వృక్షములయందు విస్తరించి తేనెపెరలు వుండేది అకడికియ
ల్లమరాజువారు పోయి కుంటులార్ని వధవం పారుచేసి ఒకవృక్షంకింద
కూర్చుండివుండగా కొందరు తేనెపెరలు వుండేది అకడికియల్లమ
రాజువారు) పదితెచ్చియిచ్చినారు అప్పుడుయీస్థలంయందు పో
డునరికొచిపల్లెకట్టించవలెనని రాజు శెలవియ్యగా గొపిదేను
నరసప్పనాయుడు దగ్గర వుండేయీపొలం కొలు దయచేస్తేపల్లె
కట్టుతున్నాను. అని విన్నపంచేసినాడు గనుకవాని యిందదయవచ్చి
109 యికడపల్లెకట్టుకపోడునరికి బేర్జుచేసిన పొలం నాల్గుసంవత్సర
ములు యీనాముగా నడిపించి తరువాత భూమిసుమారు చూచి
రాయితిమరువటగాదివాణముకు పైకము తీసుకోగలవారము
అని యీప్రకారము కొత్తూరియల్లారెడ్డి జంగంరెడ్డి నరజాం వెంక
టాద్రిపద్మనాయని యీనలుగురిచేతనున్నారియల్లమరాజుగారు కౌలు
వ్రాయించి నరసప్పనాయునికి యిప్పించినారు. గనుక అదే ప్రకార
ము ఆస్థలమందు అరణ్యం నరికి పల్లెకట్టినాడు. ఆస్థలముయందు
ఒకకుంటునున్నతేనెపెరలున్నాముసు వుండె గనుకను ఆపల్లెపే
రుపేర్లకుంటు అని వాడుకునేవారు తరువాతను నాల్గుసంవత్సరము
లున్న ఆపల్లెకింద చేసిన పొలం యీనాముగా అనుభవించినాడు
తరువాతను ముట్లు అనంతరాజుగారు ప్రభుత్వం చేసేటప్పుడు
ప్రతిసంవత్సరమునున్న ఆపల్లెనుంచి దివాణానకు గానుపదేశిఅ
పరంజిరూకలకు మారేడిపదేశి చన్నోలవం తున తీసుకుంటూవుండిరి.

ఆపైకం మం॥ కొత్తూరి రెడ్లు కరణాలు మాలి ఫత్తు చెల్లిస్తూవుండిరి.
110 నరసప్పనాయని కొమారుడు కోనేటినాయునినాడు ఆపల్లెను గానుసం॥
౧కి పదేశి చక్రాలు తేతీసుకుంటూవుండిరి కోనేటినాయుడి కొమారు
డు పెద్దినాయుని దినములలో అపరంజీవు దివాను చక్రాలు సంవత్స
రం౧కి తీసుకుంటూవుండిరి తరువాత పెద్దినాయని కొమారుడు
వంటిమిట్టనాయుడి దినములలో సం॥౧కి యిరువై మిట్టవరహాలు
తీసుకుంటూ వచ్చినారు

వంటిమిట్టనాయుడి తరువాతను యితని కొమారు
డు చన్నప్పనాయుడికి సంవత్సరం౧కి మిట్టవరహాలు పందెలమోడి
యిరువై అయిదు వరహాల ప్రకారం కొలు నడుస్తూవచ్చినది. తరువా
త చన్నప్పనాయని కొమారుడు నారపనాయనికి సంవత్సరం౧కి పందెల
మోడీ నిసలు ఖైవరహాల ప్రకారం మం॥ కొత్తూరి గాలమం॥లోనికి
చెల్లిస్తూవుండెను నారపనాయని కొమారుడు గంగినాయుడు అనే
అతనికి సంవత్సరం౧కి పందెలమోడీ నియూబైవరహాలు వంతున
నడుస్తూవచ్చినది

తరువాతను గంగినాయుడి కొమారుడు చెంచునాయు
111 డి దినములలో సంవత్సరం౧కి పందెలమోడీ నిడెబ్బైవరహాల ప్రకార
ము నజరిగినది తరువాతను చెంచువోబునాయని కొమారుడు
రంగప్పనాయుడి దినములలో సంవత్సరం౧కి మిట్టవరహాలు య
నభై ఒకటి వరహాల ప్రకారముగా కొత్తూరి గాలమములోకి రెడ్లు

కరణాములు మాలీపత్తున చెల్లిస్తూ వుండిరి. తరువాతను యితని కొ
మారుడు చెంచునాయుడి దినములలో సంవత్సరం 1కి మిట్టులు ఖాంఛె
యేడు వరహాలవంతున కొత్వాలుకి చెల్లిస్తూ వుండెను యీతని
ని కొమారుడు వెంకటపతినాయుడికిన్ని యిదే ప్రకారముగా సంవ
త్సరం 1కి మిట్టులు ఖాంఛె యేడు వరహాలవంతున కొలువ దినది
అంతటు కంపెనీయింగిలీషు బహాదూరు వారి ప్రభుత్వములో రౌద్రి
సంవత్సరం తాగాయతీ ర క్రోధన సంవత్సరం వరకున్ను మునాసబు
చూచి సాగుబడి ప్రకారం పైకం తీసుకుంటూ వుండిరి అక్షయ సంవత్స
రములో తరం వారువారీ మెకరరు చేసిన తరువాతనున్ను యిట్టు
లు ఖాంఛె యేడు ప్రకారము రవాత్తీలు. నూటుముప్పై రవాత్తీల
ప్రకారముగా మాములు బమోజీబు మువజే గారు మరెడ్లు కరణా
112 లమారీపత్తున్నా చెల్లిస్తూ వున్నారు

పెర్లమంటుగారి మానవు ఉత్తరభాగమందు అరపరుగు దూ
రమున మామిడికోనయపల్లె అనే ఒక పల్లె మున్ను రూస్తు అయివుండె
ను. వాడికే బిరాజు అందుకిందన పదిమంటుల పొలం సాగుబడి అయ్యే
ది. ఆపల్లె పూర్వోత్తరం యేమంటే పేర్లమంటు గోపిదేసు నర్సప్పనా
యని కొమారుడు అయినవాడు కోనేటినాయుడు కట్టించినాడు
అనిన్ని తదారభ్యాం మున్ను పేర్లమంటు నాయుడ్లు అనుభవిస్తూ వున్నా
రనిన్ని వాడికే పేర్లమంటు నాయుడు వెంకటపతినాయుడు. కోనప్పనా
యుడు చెప్పినారు. సదరహూ మామిడికోనయపల్లె అనేది. పేర్లమంటు

ను పాయుచున్న భాగమందు పాజీ మర్రిజే కొత్తూరు గారి మాననుమ
జరా అయి నడుస్తూవున్న పోలినపల్లె కట్టించిన పోలినాయుడి సంతతి
తివ్వాడైనముచ్చన అనేవాడు కట్టించినాడు తదారభ్యం పోలనిపల్లెనా
యుడు వాండ్లకే అనుభవం అవుతూవుండేదిన్ని ఆపల్లెను ప్పైరూకలును
ముక్తా నిర్ణయముగా పేర్లకుంటువాళ్లను పోలనిపల్లెవాండ్లు పూర్వ
113 మునయిచ్చివుండగా పర్యాయాలచేత ఆపల్లె తమదే అని పేర్లకుంట్ల
వాండ్లు అనుభవించుకుంటూవున్నారనిన్ని పాళీ పోలనిపల్లెనాయుడు
అయిన పోలునాయుడు కోనప్పనాయుడు చెప్పినారు కాని పూర్వము
నవమామికోనయపల్లె పోలనిపల్లెనాయిండ్లకు అనుభవం అయినట్టు
గాని ఖిలభుక్త సాక్షులు రుజువు లేదు పూర్వమునమంచి పూర్వము
శాలివాహనశకం ౧౭౧౪ పరీధావి సంవత్సరం వరకున్ను పైన చెప్పిన
మామిడికోనయపల్లె పేర్లకుంటునాయిండ్లకే అనుభవం అవుతూవుండె
ను అంతటు పోలనిపల్లెనాయుడైన ఆవుల జంగమునాయుడు సోమ
నాయుడు మామిడికోనయపల్లె తమకు రావలసినది అని పేర్లకుంటు
వాండ్లను తగాదా చేసికొత్తూరు గారి మమలు అప్పుడు జాగీరు అను
భవిస్తూ అధికారి అయివున్న మట్లు వారి చాకరు అయిన చుండూ
రిజంగమునాయుడనేవాడితో చెప్పుకోగా వుభయులున్ను
వివాదం తీర్చినాన్నియపక్షాలుని పరిహారం చాయమని పోబళం
పాయుకట్టు కొత్తూరి పాయకట్టు గారి మమలు మొకరెడ్లకు
114 రజామలను వుత్తరములు వాటిసివుండగా వారు అంతా వచ్చి పొద్దుప

ద్దులు చూచియుంకా పదిమంది పిన్నపెద్దలున్నది వారిమున్నగూ
డి విచారించి చెప్పవలసినది లేకపోతే పేర్లకుంటు పోలని పల్లెవుభయ
గ్రామములవారిలోయెవరికి ధైర్యంకలిగివుంటే వారు పల్లెతమది అని విడ
లూకుడుకొని పోవలసినది అని పదిమంది యేకస్తులై పేర్లకుంటు చెంచు
నాయుడితో చెప్పగా వాడు చెప్పిన మాట మేము అనుభవిస్తూనే వున్నాము
కావలెనంటే పోలని పల్లె నాయుండ్లను లూకుడుకు పొమ్మని చెప్పెను యీ
ప్రకారము తగాదాలో నేనలసంవత్సరం పర్యంతం జరిగినది నల
సంవత్సరములో అరబు అమానుసాహెబు సుబేదారిలో అశ్వర్ధ
రాయుడు ౧౯-౭౭౦౦౦ వరహాలు కి ధవటుంతాలూకాయి జాహీరు
చేసుకవున్న వహారం చేస్తూవుండగా అశ్వద్ధరాయుని అన్న శేషగిరిరా
యుడున్ను పేషారుకు మళ్ళీ భగవాన్లు ఇద్దరున్ను కొత్తూరికి
వచ్చినప్పుడు పోలని పల్లెవారు వచ్చి తమకు పేర్లకుంటువాండ్లకున్ను
115 తగాదా తీర్పు చేయించవలసినది. అని చెప్పుకోగా ఉభయులు గ్రా
మస్తులతో కూడా మామిడికోనయపల్లెవద్దికి పోయి నిచి పేర్లకుంటు
పోలని పల్లెవుభయగ్రామములవార్ని పిలిపించి ఆ పల్లెయవరిది అని
ధైర్యము వుంటే వారు లూకుడుకు పోవలసినదని చెప్పగా పేర్లకుంటువాండ్లు
లూకుడుకోవడానకు అనుకూలించినవారు కారు అంతట పోలని పల్లె జంగం
నాయునికొమారుడు జమ్మయ అనేవాడు మామిడికోనగుండంలో స్నా
నంచేసి వచ్చి ప్రత్యక్షం నెత్తిన వుంచుకొని మామిడికోనయ పల్లె పోలని
పల్లెలోకి అడ్డానువ అయ్యేటట్టుగా పొలిమేర లూకడు నాడు గనుక

తదారభ్యం షరాలనిపల్లెలో క్రమాయిదికోనయపల్లె భూమికి జరు
గుతూ వున్నది

యీపల్లెను వాయువ్యంగా సన్నకుంట కలదు. అందుకిందవ
రిపండుతున్నది బాగాయతీ భావి ఆసరాను పొగాకు తోటలు అవుతుంది.
కాడారంభం రాగులు వులవలు అళ్లు సజ్జలు నువ్వులు. పెసలు పండు
తున్నవి. నీలి పండుతుంది

116 మల్లయమల్లమరాజుగారి కొమారుడైన అనంతరాజుగారు.
ప్రభుత్వం చేస్తూవుండగా వుత్తర దేశమునుంచి బండ్లమూడినుంచి ఆ
వులపోవినాయుడు జమ్మాయి అనే ముత్తరాచవాడు వచ్చి కొలువుము
జరా చేస్తూవుండి యేలినవారి స్తలములో యెకడనైనా అడివివుండే
తే వుకు కొలు యిప్పిస్తే పోడునరికి పొలం చేసి పల్లె కట్టుతున్నానని
మనివి శాయగా చిత్తగించి పొత్తూరి పాయకట్టు కొత్తూరిదగ్గిర
మునుపు గొప్పదేవునరసు అనేవాడు పల్లె కట్టివున్నాడు దానికి వుత్త
రంగా యింకా కొంత అరణ్యం వున్నది అది పొలం చేసి పల్లె కట్టుమని
శలవిచ్చి ఆ స్తలం చూపుమని కొత్తూరి గ్రామస్తుల పేరట ఖైదు
వ్రాసినారు గనుక వారు కుంబమోజి బుమజమూరు రెడ్లు యల్లారెడ్డి జంగ
రెడ్డి కరణం వెంకటాద్రి పద్మయ్య గార్లు పోవినాయుడు జమ్మినాయుడు.
అనేవారికి స్తలం కొత్తూరికి ఆగ్నేయం రెండు నన్నర పరుసు మీద స్తలం
అగపరచగా అక్కడ పల్లె కట్టి పోడునరికి పొలం చేసినారు. ఆ పల్లె

పేరు పోలనిపల్లె అని చెప్పుకొనేవారు పోతినాయుడికి రాజామట్లు
117 అనంతరాజుగారి శలవు బమోజీబు కొత్తూరి రెడ్లకరణాలు వద్ద
యుంచియిచ్చిన కౌలుప్రకారముగా నాలుగు సంవత్సరములు ఆపల్లె
నుంచి పన్ను అడగకుండా పోతినాయుడు పోడు నరికిన పాలం యీనాము
ముగడిపినారు తరువాత నుంచి పోతినాయని కొడుకు ముత్యాలనాయు
ని చేతను. ఆపల్లెకుగాను సంవత్సరం 1కి అపరంజి పదేశిరూకలనుమా
రే చక్రాలు పది ప్రకారము కొత్తూరి రెడ్లు కరణాల జమ్మాకు చెల్లిస్తూ
వుండేటట్లు నిర్ణయం చేయించి ఆప్రకారం వసూలు చేసుకుంటూ
వచ్చినాడు. తరువాత యీతనికొమారుడు మూదినాయడి చేతనున్ను
అపరంజిదహా మోజీని పది చక్రాలే ప్రతిసంవత్సరమున్ను తీసుకుంటూ
వుండిరి యితనికొమారుడు గంగినాయని దినములలో సంవత్సరంకి
అపరంజి పదిహోను చక్రాలు తీసుకుంటూ వచ్చిరి తరువాత యీవ
నినాడే కొన్నిళ్లు జరిగిన తరువాతను పందొం మోజీని సం॥1కి
యిరువై వరహాలు తీసుకుంటూ వచ్చినారు తరువాత యితనికొ
మారుడు స్వామినాయుడి చాతనున్న సం॥1కి పందొం మోజీని యిరు
118 వై వరహాలే తీసుకుంటూ వచ్చినారు

తరువాత యితనికొమారుడు నారపనాయుని చేత పందొ
మోజీని యిరువైఅయిదు వరహాలు కొత్తూరి గ్రామంలో కిరెడ్లుకరణా
ములు ప్రతిసంవత్సరమున్ను వసూలు చేసుకుంటూ వున్నారు

ఇతని కొమారుడైన జమ్మినాయుడనేవాడు సంవత్సరానికి
పందారమోడీని గ ౫౦ వల్ల భైరవరహాలు వసూలు చేసుకుంటూ వుండిరి. త
రువాత నుంచి ఇతని కొడుకు యర్రపనాయుడనే వాడు ఫారు చేసేటప్పు
డు సంవత్సరానికి పందారను గ ౨౦ వంతున చెల్లిస్తూ వచ్చినాడు. ఇతని
కొమారుడు. చినయర్రపనాయని చేత సంవత్సరానికి పందారమడి భై
వరవరహాలు తీసుకుంటూ వుండిరి. తరువాత నుంచి ఇతని కొమారుడైన
జంగంనాయుడి దినములలో సంవత్సరానికి గ ౧౦ అయిన భైరవరహాలు
పందారమోడీని కొత్తూరి గ్రామం రెడ్లు కరణములమారిఫత్తున
చెల్లించుకుంటూ వచ్చినారు. తరువాత నుంచి ఇతని కొమారుడు అయి
నపోలినాయని కమావీసున గ్రామం చిలూరులు నొదారు అయినందు
నను మొగలాయి వారి మేలుబడి సాధారణ సంవత్సరం మొదలు
119 కొనిశిద్ధార్థి సంవత్సరం వరకు పోలనిపల్లె గ్రామానకు మునాసబు
చూచి సాగుబడి ప్రకారం రూకలు తీసుకుంటూ వచ్చినారు. దర అము
లు కుంపినీయం గ శీషు బహోదరు వారి కమావీసు శౌద్రి సంవత్సరం
తాగాయ అక్రోధన సంవత్సరం పర్యంతములున్న సాగుబడి ప్రకారమే
రూకలు వసూలు చేసుకుంటూ వచ్చినారు. అక్షయ సంవత్సరములో
తరం మొకరరు చేసిన తరువాత నుండి తదారభ్య మొందూత సంవత్స
రం సరికి సాగుబడి అయిన కొలది నం చర్ల మీద తరం ప్రకారము కొ
త్తూరు రెడ్లు కరణములు మజకూరులోకి పైకం వసూలు చేస్తూ వు
న్నారు.

యీపల్లెకు వాయువ్యాంపై ప్రున జెరసన్న గుంటవున్నది. అందుకింద కొంచం వరి పండుతున్నది. యీపల్లెకు వున్న భూమి నిరాగలు వులవలు ఆరకలు సజ్జలు పైరులు అవుతవి పచ్చెపెసలు పండుతున్నవి. మువ్వెలు పండుతవి.

యీపల్లెలు నాల్గింటిలోను న్నుగూడుకొనివున్న కొత్తూరు గ్రామములు మట్లు అనంతరాజు తరువాత తిరువెంగళ రాజుగారు యేలినారు. తరువాతను తురకాణాం యేలుబడిమీరుజుమలా తరువాత ఆర్కాటు ఉనవాబు సాదుల్లాఖాను తన
120 ట్లనుంచి రాజా కేసరసింగు రాజా ఘత్తేసింగు ఖిల్లేదారాం తాలూకే శిధవటము గార్లు యేలినారు. తరువాతను మయానా కడపనవాబులవారి యేలుబడిలోని నవాబు మోంబామియ్యాగారినాడు. సరవరు ఖానుడు శిధవటం తాలూకా ప్రభుత్వము చేస్తూవుండి విక్రమసంవత్సరములో మట్లు వెంకటరామరాజుగారి చాకరు చుండూరి చకటప్ప నాయుడనేవాడికి జాగీరు యివ్వగా విషుసంవత్సరం పర్యంతమున్ను తరువాతనవాబు మహింఖాను యేలుబడిలో చిత్రభానుసంవత్సరమున్ను యీ మూడుసంవత్సరములున్ను జాగీరునడిచినది స్వభానుసంవత్సరములో సర్కారు జప్తీ చేసినారు. ఆలగాయతు వికారిసంవత్సరం వరకు మహింఖాను యేలినాడు. అంతట బహదరు నీమకట్టుకున్న తరువాతను బహాదూరు తట్లనుంచి మట్నెనిపట్నం జాగన్నవ్యవహారం చేసినది. వికారి శార్వరి ప్లవసంవత్సరములు శుభకృతుసంవత్సర

ములో టిప్పుసుల్తాను తట్టునుంచి యిమాంచేగువ్వా వవహారంచేసినాడు.
వారితట్టునుంచి మజుమూరు గ్రామ పోరోహితుడు కంభాలూరి సుబ్బా
భట్లు అనే బ్రాహ్మడు గ్రామములో పని విచారిస్తూ వుండెను.
శోభకృతు సంవ్వ చైత్ర శు ౧నాడు వేములరామప్పనాయుడు త
ట్టునుంచి మార్జాలపాపన్న మందిలో వచ్చి కొత్తూరు గ్రామం దో
చుకొని పోతూ వుండగా సదరవారి గ్రామం విచారణచేస్తూ వున్న
121 సుబ్బాభట్లు యీషే మందిలో పోయి అడ్డగించుకొని కొందర్ని పొడి
చి దోపులో కొంత సామాన్లు విడిపించినాడు. ఆయీర్ష్య వల్లను అప్పు
డులేచిపోయి తరువాత వారి తాలూకు దొంగలను అంపించగా వాండ్లు
యీ సంవత్సర జ్యేష్ఠ బ ౩ నాడు రాత్రి సుబ్బాభట్లు యింట్లో పడుకొని
వుండగా వచ్చి మాట్లాడనే వచ్చిన వారి వత్తనే వెంపటికి పిలిచి వచ్చిన
తరువాత కత్తైను తలపగలగొట్టి తరువాత పొడిచి చంపినారు. అత
ట్టుసైదుమహమ్మదు ఖానుదనేతురకి వచ్చి కొత్తూరు బుబుళం పాయ
కట్టుకొల్ల దోపులు దోచుకొని శిల వజామాసం అఖురుపర్యంతం
దండుగలు తీస్తూ వుండెను. తయ్యక మహ్మళీఖాను ఖాసు వచ్చి సైదుమహమ్మ
దుఖానును కొట్టిన తరువాత టిప్పు తట్టునుంచి యిమాంచేగువ్వ
వవహారంచేస్తూ వుండగా ప్లవంగ సంవత్సరములో చిట్టివ్వాలు రాజులు
మట్లు చిన వెంకటరామరాజుగారి తట్టునుంచి నందెల పాపరాజు రా
ఘవరాజుగారు మందిలో వచ్చి కొత్తూరి గ్రామం తమాందోచు
కొని తపోయినారు. కీలక సంవ్వ వరకు యిమాంచేగుదారతనంచేసి

నాడు. సౌమ్య సం॥ వోబళం కొత్తూరు పాయకట్లు రెండు జతలు కిద్ది
చేసి కాంతే భానుదు అనేవాడు తురక జతే. అట్లు నుంచి వ్యవహారం
చేసినాడు. సాధారణ సంవత్సరము లగాయతు శార్వరి నామ సంవర్శాంతము
ము మట్ల వెంకటరామరాజు అట్లు నుంచి సూరే గంగులు సుసర్ల సు
బ్బరాయుడు ఉద్దరు వెమూటి వచ్చి కొత్తూరు తాలూకు మజ
122 రా వెంగళాయపల్లె దగ్గిర దిగి వుండగా కొత్తూరి గ్రామస్థులు కట్టు
కానికి యిచ్చి సలహా చేసుకొని గ్రామం దోచకుండా చేసుకున్నారు
అంతట మెంగలాయి నిజాము వారి అట్లు నుంచి ఆఫ్‌జుసాహేబు వ
చ్చి శిథవటం కట్టించుకున్న తరువాత కొత్తూరు గ్రామం మట్ల వారి చా
కరు చుండూరి సరప్పనాయుడికి జాగీరు యివ్వగా ఆనంద సంవత్సర
మాఘ మాసం పర్యంతము అతని తమ్ముడు జంగంనాయుడు వ్య
వహారం చేసి అనుభవించినాడు. అంతట అసదల్లీఖాను సుబేదారి
లగాయతు కోయిలకుంట్ల జంగంరెడ్డి వ్యవహారం చేస్తూవుండి జంగంనాయు
నికి నదిచే జాగీరు కొత్తూరు పట్టపురావి గ్రామములు రెండును
జప్తి చేసినాడు. రాక్షసనామ సంవత్సరములు అమీనుసాహేబు సుబే
దారి లగాయతు అశ్వత్థరాయుడు శిథవటం తాలూకా గౌ ౨౨౦౦౦ వరహా
లకు యిజారా చేస్తూ వ్యవహారం చేసినాడు.

పింగళ తొలుత యా 3 సంవత్సరములు అసదల్లీఖాను
సుబేదారి లగాయతు కోయిలకుంట్ల జంగంరెడ్డి వ్యవహారము లగాయతు చంద్రపు
జైపాలిరెడ్డి వావాలు దారీ చేస్తూవుండగా నెల్లూరి అట్లు కెలువా

వగైరా గ్రామములనుంచి తూర్పునాటి కాపులు వర్తకులు కొలనిమి
త్తం వచ్చి కొత్తూరి గ్రామం యెప్పరాల గ్రామంలో వుండగా వాండ్లను
123 జంగంరెడ్డి పట్టి తీసుకపోయి పొన్నపల్లెవద్దనుంచి యిబ్బంది చేసి
గ 3000 వరహాలు దండుగ తీసుకున్నాడు. తరువాత శిద్ధార్థి సంవ
త్సరము లగాయతు రాజా బంధూలాలు బహాదూరు సుబేదారీలో హిమ్మ
తులాలు బహాదరు సావడిలో వీరరాయుడున్ను వ్యవహారం చేసినా
డు. రౌద్రి సంవత్సరం కార్తీక మాసంలో మున్రోదొరగారు కడప హుజూరా
గా దేశం కుంపిణీ యిలాంగిలీషు బహాదూరువారిది అయినది అని
వెంకటాద్రి పంతులు వచ్చి శిధవటంలో ప్రవేశించినాడు. మరిపది
హేను దినాలకు తిరుమలరాయుడు అమలుదారుడు వచ్చి గ్రామం
బందోబస్తు చేసినాడు. తదారభ్యం శా॥ శకం ౧౭౩౨ ప్రమోదూ
త సంవత్సర కార్తీక శు ౧౧ లు వరకున్ను జరుగుతూవున్నది కుంపె
నీబహాదూరు వారి యేలుబడి.

యీ గ్రామానికి అష్టదిక్కులు.

యీ శాసనము యందు అరపరుగు మీద సోమశిలకనమ ఆవ
ల నెల్లూరి సీమ తాలూకా కల్లూరు దీనికి దక్షిణం దాగ్రిగుంటు కోనకొండ
నువున్నది. యీ కొండ దక్షిణంగా పోయి తూర్పు పైపునుంచి తిరిగి
ఆగ్నేయ భాగంనుంచి ఆవల చిట్టివేలి తాలూకాలో కూటాల
124 మంత్రి గ్రామము దక్షిణం రాపూరి కనము పర్యంతం సాలుపుకొండ
యీ పర్వతము నచ్చిన్న నామములు.

కొత్తూరు గ్రామానికి యీశాన్యమందు వున్న సోమశిలగండికి దక్షిణం యీదులనడ్డి దానికి దక్షిణం కరట కొండ దానికి దక్షిణం నాగులకోన దానికి దక్షిణం పందిపోదశల దానికి దక్షిణం వుపింద కనమ యీ కనమ మార్గాన నెల్లూరి తాలూకా వెంకటూర్ల మరాజుపేటకు పొయ్యే మార్గం దీనికి దక్షిణం యనుములనడ్డికోన దీనికి దక్షిణం అగిశలకోన దీనికి దక్షిణం మాలతికనమ యీ కనమ నెల్లూరిసీమలో వుయ్యాలపల్లెకు పొయ్యే మార్గం దీనికి దక్షిణం నిబ్బనలకోన దీనికి దక్షిణం ఆరుట్లకోన దీనికి దక్షిణం పాముడికోన దీనికి దక్షిణం గోనెల కోన యికరడికి దక్షిణం యిదే కొండ చిట్టివోవి తాలూకాలో కూటాల మర్రికి దక్షిణం నుంచి రాపూరి కనమ పర్యంతం వోతున్నది. కొత్తూరికి ఆగ్నేయభాగాన రెండు పరుగుల దూరమున మ్ము మజరూర్పైకి మజరా పోలనిపల్లె దగ్గర నుంచి పూర్వపశ్చిమముగా వున్న కొండను సదరహూ మజరా పోలనిపల్లె దగ్గర కొనలాటి కన్నె అనే కనమ వున్నది. ఆవల నెల్లూరి సీమకు చిట్టివోలు తాలూ
25 కాలోకి నిన్ని పొయ్యే మార్గము.

యిదే కొండ యికరడ నుంచి నిండు పశ్చిమం పట్లుపరాప్తిపాలంలో నుంచి వోగూరి పాలెంలో నుంచి వాకమడ పాలెంలో నుంచి నెమళ్లగొంది పాలెంలో నుంచి దొంగలసాని కనక పినాకినినదివాడ్డు పర్యంతం వున్నది కొత్తూరికి నిండు పశ్చిమం దొంగలసాని కనమ మొదలు కొని గ్రామానికి వుత్తరం వైపు నుంచి యీశాన్యం సోమశిల

గండిపర్యంతమున్న పినాకిని నది పూర్వభాగముగా ప్రవహిస్తున్నది.

ఈపర్వతములయందు. వుండే వృక్షములు విశేషవృక్షములు

మద్దులు. యేపెలు ఆడెచెట్లు చందనము. తుమ్మలు. బికరచెట్లు మరిన్ని సామాన్యవృక్షములు కలవు

విశేషమృగజాతులు.

చిరుతపులులు పెద్దపులులు యెలుగుగొడ్లు కొండగొర్రెలు రేచులు దుప్పులు గండ్రుంగలు అడివిపందులు యేదుపందులు కలవు.

విశేషపక్షిజాతులు

నెమళ్లు. డేగలు. గద్దలు. పులుగులు. కొంజులు నేలనెమళ్లు పూరేళ్లు. పికిలిపిట్టలు. మరిన్ని సామాన్యపక్షులు కలవు.

126 కొత్తూరుగ్రామం యొకర భూమియందు పైరులు అయ్యే ధాన్యాదులు.

కాడారంభమునసూ.

సజ్జలు. రాగులు. జొన్నలు. పచ్చవి. ఆళ్లు. ఉలవలు పచ్చపెసలు. నువ్వులు. ఆముదాలు నీవిగోగులు.

బాగాంయపతి

రాగి ఆనపతోటలు అల్లం పస్పు అరటితోటలు. మిరపతోటలు. కొర్రలు. సజ్జలు.

వరిమడిలోను.

వడ్లు నీటిమను వృపాలు

సజ్జలు కొర్రలు సవరా పండుతున్నవి.

గ్రామానికి ఉత్తరం మఱ్ఱిచెట్టు క్రిందను అంకాళమ్మ ఆదేవతకు ఇల్లు శిలకలదు. దానికి గ్రామస్తులు యేటా ఒకసారి జాతర చేస్తున్నారు.

Restored by U. Venkataramiah
11-1-45